


# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు




ప్రవాసాంధ్ర... 10లో



ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతికి చట్టబద్ధత కల్పించాలని కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షాను ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కోరారు. వీటితో పాటు వివిధ అంశాల్లో రాష్ట్రానికి సహకారం అందించాలని కోరుతూ విజ్ఞాపన పత్రం అందించారు. ఢిల్లీ పర్యటనలో భాగంగా సీఎం మంగళవారం కేంద్ర హోం మంత్రి సహా ఏడుగురు కేంద్ర మంత్రులతో వేర్వేరుగా సమావేశమయ్యారు. ఉదయం పది గంటల నుంచి సాయంత్రం వరకు కేంద్ర మంత్రులతో చంద్రబాబు వరుస భేటీలు నిర్వహించారు.

# రాజధానిగా అమరావతికి చట్టబద్ధత

- కేంద్రానికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు విజ్ఞప్తి
- 'పోలవరం' రెండో దశకు నిధులివ్వండి
- ఉద్యాన ఉత్పత్తుల రవాణాకు 50 శాతం రాయితీపై కంటైనర్లు
- ఉత్తర-దక్షిణ భారత్‌లను కలుపుతూ ఫ్రైట్ కారిడార్లు నిర్మించాలి
- ఏపీలో మఖానా డెవలప్‌మెంట్ బోర్డు ఏర్పాటు చేయండి
- పూర్వోదయ సహా కేంద్ర ప్రాయోజిత పథకాలకు నిధులివ్వాలి
- రాష్ట్ర ప్రాజెక్టులు, కేంద్ర నిధులపై సహకారం కోరిన సీఎం
- హోంమంత్రి అమిత్ షా సహా ఏడుగురు కేంద్ర మంత్రులతో వరుస భేటీలు

2



## మహా శివరాత్రికి శివాలయాల్లో ఏర్పాట్లపై ముఖ్యమంత్రి సమీక్ష

సమన్వయంతో పని చేయాలని మంత్రులు, అధికారులకు ఆదేశం

3




# విద్యా శాఖ మంత్రి లోకేష్‌కు

## కృతజ్ఞతలు తెలిపిన విద్యార్థులు, తల్లిదండ్రులు

అమరావతి (చైతన్యరథం):

ఏపీలో విద్యార్థులకు కూటమి సర్కారు మరో తీపి కబురు చెప్పింది. వారికి రూ.1,200 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేస్తూ నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు ఆర్థిక శాఖ మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో విద్యార్థులకు పరీక్షల హాల్ టికెట్లు, పరీక్షలు పూర్తయిన తర్వాత సర్టిఫికెట్లను కాలేజీలు ఆపకుండా ఇచ్చేందుకు వీలు కలిగింది. రాష్ట్రంలో గత వైసీపీ ప్రభుత్వ హయాం నుంచీ ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు కొనసాగుతున్నాయి. కూటమి ప్రభుత్వం కూడా అరకొరగానే నిధులు కేటాయిస్తుండటంతో దాదాపు 7వేల కోట్లకు పైగా బకాయిలు పేరుకుపోయాయి. వీటిలో ఇప్పుడు 1200 కోట్లను విడుదల చేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. దీంతో పోస్ట్‌మెట్రిక్ కోర్సులు చదువుతున్న విద్యార్థులకు ఊరట కలగనుంది. దక్కనుంది. ప్రభుత్వ ఉత్తర్వులపై విద్యార్థులు, తల్లితండ్రులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. బకాయిల విడుదలకు కృషి చేసిన విద్యా శాఖ మంత్రి నారా లోకేష్‌కి కృతజ్ఞతలు తెలిపారు. 'బకాయిల విడుదలతో పేద, బడుగు, బలహీనవర్గాల విద్యార్థులకు పెద్ద ఎత్తున ఉపశమనం కలుగుతుంది... వారి భవిష్యత్తుకు భరోసా ఉంటుంది. కూటమి ప్రభుత్వం చెప్పింది చెప్పినట్టు చేస్తోందనడానికి ఇదొక నిదర్శనం' అని శాప్ చైర్మన్ రవినాయుడు వ్యాఖ్యానించారు.



## ఆల్మట్టి డ్యాం.. అసలు వాస్తవాలు

3

# ఆసీనులైతేనే అటెండెన్స్!

- కేటాయించిన సీట్ల నుంచే 'ఫేస్ క్యాప్చర్'
- సభ్యుల హాజరీపై సభాపతి కీలక నిర్ణయం
- సాంకేతికను అనుసంధించిన సర్కారు
- సరికొత్త సాఫ్ట్‌వేర్‌ను రూపొందించిన అధికారులు



అమరావతి (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు బుధవారం ప్రారంభంకానున్నాయి. ఈ నేపథ్యంలో అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు కీలక నిర్ణయం తీసుకున్నారు. ఇకపై అసెంబ్లీలో ఎమ్మెల్యేల అటెండెన్స్‌కు సంబంధించి రిజిస్టర్లు ఉండవని స్పష్టం చేశారు. ఎమ్మెల్యే తనకు కేటాయించిన స్థానంలో కూర్చుంటేనే అటెండెన్స్ నమోదవుతుందన్నారు. ఫేషియల్ రికగ్నిషన్ (ముఖ గుర్తింపు) ద్వారా మాత్రమే హాజరు నమోదవుతుందని స్పష్టం చేశారు. సభలో సభ్యులు తమ సీటులో కూర్చున్న తరువాత వారి ఫేస్‌ను కెమెరాలు క్యాప్చర్ చేస్తాయన్నారు. ఈ తరహా అటెండెన్స్ కోసం అసెంబ్లీలో ప్రత్యేక కెమెరాలను ఏర్పాటు చేసినట్టు ఆయన వివరించారు. ఎమ్మెల్యే కెమెరాకు ముఖం చూపించి వెళ్లినా.. హాజరు నమోదు కాదని అసెంబ్లీ ఉన్నతాధికారులు చెబుతున్నారు. సభ్యుడు తప్పనిసరిగా తనకు కేటాయించిన సీటులో కూర్చుంటేనే అటెండెన్స్ నమోదయ్యేలా సాఫ్ట్‌వేర్ రూపొందించినట్టు తెలిపారు. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో ఈ విధానాన్ని కొనసాగిస్తున్నట్టు అసెంబ్లీ సెక్రటరీ జనరల్ సూర్యదేవర ప్రసన్నకుమార్ బులెటిన్ విడుదల చేశారు.

మరోవైపు గతంలో మాదిరిగా అసెంబ్లీలో సభ్యులు అటెండెన్స్ రిజిస్టర్‌లో సంతకాలు చేసి వెళ్తే కుదరదని అసెంబ్లీ వర్గాలు పేర్కొంటున్నాయి. గతంలో వైసీపీ సభ్యులు రిజిస్టర్‌లో సంతకాలు చేసి అనర్హత వేటు నుంచి తప్పించుకునే ప్రయత్నం చేశారు. ఈ నేపథ్యంలో స్పీకర్ ఆదేశాల మేరకు బులెటిన్ విడుదల చేస్తున్నట్టు సెక్రటరీ జనరల్ ప్రకటించారు. ఇక బుధవారం ఉదయం ఉభయ సభలనుద్దేశించి గవర్నర్ ప్రసంగించనున్నారు. ఈ నేపథ్యంలో బుధవారం అసెంబ్లీ నో సిట్టింగ్ డే అంటూ అసెంబ్లీ వర్గాలు ప్రకటించాయి. విజయ వాడలోని రాజ్‌భవన్‌లో గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్‌తో అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు సమావేశమయ్యారు. నేటినుంచి ప్రారంభం కానున్న బడ్జెట్ సమావేశాలకు హాజరు కావాలంటూ గవర్నర్‌ను సభాపతి ఆహ్వానించారు.

# బోత్ ఆర్ నాట్ సేమ్!

## జగన్ దుర్మార్గ వైఖరిపై రాష్ట్ర ప్రజల ఫైర్



దుష్టశిక్షణ.. శిష్టరక్షణకు యువనేత నారా లోకేష్ సిద్ధం చేసిన 'రెడ్ బుక్'...
శిష్టశిక్షణ.. దుష్టరక్షణకు అమలైన 'రాజారెడ్డి రాజ్యాంగం'
-బోత్ ఆర్ నాట్ సేమ్.
ఇది ప్రజల మాట.

5

చైతన్యరథం

# రాజధానిగా అమరావతికి చట్టబద్ధత

- కేంద్రానికి ముఖ్యమంత్రి చంద్రబాబు విజ్ఞప్తి
- పోలవరం రెండో దశకు నిధులివ్వండి
- ఉద్యాన ఉత్పత్తుల రవాణాకు 50శాతం రాయితీపై కంటైనర్లు
- ఉత్తర- దక్షిణ భారత్‌ను కలుపుతూ ఫ్రైట్ కారిడార్ల నిర్మాణం
- ఏపీలో మఖానా డెవలప్‌మెంట్ బోర్డు ఏర్పాటు చేయండి
- పూర్వోదయ సహా కేంద్ర ప్రాయోజిత పథకాలకు నిధులివ్వాలి
- రాష్ట్ర ప్రాజెక్టులు, కేంద్ర నిధులపై సహకారం కోరిన చంద్రబాబు
- హోంమంత్రి షా సహా ఏడుగురు మంత్రులతో సీఎం వరుస భేటీలు













ఢిల్లీ (చైతన్య రథం): ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతికి చట్టబద్ధత కల్పించాలని కేంద్ర హోంమంత్రి అమిత్ షాను ముఖ్యమంత్రి చంద్రబాబు కోరారు. వీటితోపాటు వివిధ అంశాల్లో రాష్ట్రానికి సహకారం అందించాలని కోరుతూ విజ్ఞాపన పత్రం అందించారు. ఢిల్లీ పర్యటనలో భాగంగా ముఖ్యమంత్రి మంగళవారం కేంద్ర హోంమంత్రి సహా ఏడుగురు కేంద్ర మంత్రులతో వేర్వేరుగా సమావేశమయ్యారు. ఉదయం 10గంటలనుంచి సాయంత్రం వరకు కేంద్ర మంత్రులతో సీఎం చంద్రబాబు వరుస భేటీలు నిర్వహించారు. అమిత్ షాతో సహా కేంద్రఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో సమావేశమైన సీఎం.. పూర్వోదయ పథకం ద్వారా రాయలసీమను ఉద్యాన హబ్‌గా మార్చే ప్రణాళికకు నిధులివ్వాలని కోరారు. అలాగే వివిధ కేంద్ర ప్రాయోజిత పథకాలకు కేంద్ర వాటాను విడుదల చేయాలనీ విజ్ఞప్తి చేశారు. కేంద్ర వ్యవసాయ మంత్రి శివరాజ్ సింగ్ చౌహన్‌తో సమావేశమైన సందర్భంలో.. ఏపీలో మఖానా డెవలప్‌మెంట్ బోర్డు ఏర్పాటు చేయాలని అభ్యర్థించారు. మఖానా సాగుకు ఏపీలో అనుకూలమైన పరిస్థితులు ఉన్నాయని సీఎం స్పష్టం చేశారు. కొల్లేరు ప్రాంతంలో 50వేల ఎకరాల్లో మఖానా సాగు చేసేందుకు ఆస్కారం ఉందని వెల్లడించారు. రాష్ట్రంలో వ్యవసాయం సహా అనుబంధ రంగాల అభివృద్ధికి తీసుకుంటున్న చర్యలపై కేంద్ర వ్యవసాయ మంత్రితో సీఎం చర్చించారు. పీఎం ప్రణామ్ పథకం కింద ఏపీలో సామూహిక సహజ వ్యవసాయాన్ని విస్తరించేందుకు నిధులు విడుదల చేయాలని కేంద్ర వ్యవసాయ మంత్రిని కోరారు. ఈ పథకం కింద గత ఏడాది రసాయన ఎరువుల వాడకం తగ్గించిన రాష్ట్రంగా ఏపీకి రూ.216 కోట్లమేర ప్రోత్సాహకాలను మంజూరు చేయాలని అడిగారు. ఏపీలో కొబ్బరి సాగు విస్తృతికి వీలుగా రూ.200 కోట్లమేర సాయం అందించాలనీ సీఎం కోరారు. కోకోనట్ ప్రాసెసింగ్ పార్కు ఏర్పాటు, కర్ణాటక తరహాలో ఆధునిక టెండర్ కోకోనట్ మార్కెట్ల ఏర్పాటు, కొబ్బరి రైతులకు అధునాతన పద్ధతులపై శిక్షణ, నర్సరీల విస్తరణకు సహకారం అందించాలని కేంద్ర మంత్రిని ముఖ్యమంత్రి చంద్రబాబు కోరారు. వన్ డ్రాప్ మోర్ క్రాప్ పథకం కింద పెండింగ్‌లో ఉన్న రూ.695 కోట్లను విడుదల చేయాలని విజ్ఞాపన పత్రం అందించారు. ప్రైస్ డెఫిషియన్సీ పేమెంట్ సిస్టం కింద 2025-26 సీజన్‌లో తోతాపురి మామిడి రైతులకు కేంద్ర వాటాగా ఇవ్వాల్సిన రూ.100 కోట్లను విడుదల చేయాలని సీఎం కోరారు.

## పోలవరం రెండోదశకు రూ.32 వేల కోట్లు అవసరం

పోలవరం ప్రాజెక్టు రెండోదశలో భాగంగా తదుపరి భూసేకరణ, పునరావాసానికి నిధులివ్వాలని ముఖ్యమంత్రి చంద్రబాబు కేంద్ర జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్‌కు విజ్ఞప్తి చేశారు. దీనికోసం రూ.32 వేల కోట్లు అవసరం అవుతాయని తెలిపారు. ఏపీలోని వివిధ సాగునీటి ప్రాజెక్టులకు అనుమతులు, ఆర్థిక సాయం అందించాలని కోరారు. పోలవరం ప్రాజెక్టుకు సంబంధించి స్టాప్ వర్క్ ఆర్డర్ శాశ్వతంగా ఎత్తివేసేలా నిర్ణయం తీసుకోవాలని కేంద్ర మంత్రిని కోరారు. పోలవరం కుడి, ఎడమ ప్రధాన కాల్వల సామర్థ్యం పెంపు కారణంగా పెరిగిన వ్యయాన్ని రీయింబర్సు చేయాలని విజ్ఞాపన పత్రం అందించారు. గోదావరి వరద జలాలను వర్షాభావ ప్రాంతాలకు తరలించే లక్ష్యంతో పోలవరం -నల్లమల సాగర్ లింక్ ప్రతిపాదనలకు ఆమోదం తెలియచేయాలని అభ్యర్థించారు. జాతీయ నదుల అనుసంధాన విధానంలో భాగంగా ఈ ప్రాజెక్టుకు అనుమతులు మంజూరు చేసి, సాంకేతిక-ఆర్థికసాయం ఇవ్వాలని సీఎం విజ్ఞప్తి చేశారు. ఆంధ్రప్రదేశ్- ఒడిశామధ్య వంశధార నీటి వివాదాన్ని పరిష్కరించేలా వంశధార నీటి వివాద ట్రిబ్యునల్ (వీడబ్ల్యూడీటీ) తుది నివేదిక గెజెట్‌లో ప్రచురించాలన్నారు. గోదావరి జలాల పంపకంపై ఏపీ-తెలంగాణ మధ్య వివాదం కొనసాగుతోందని నదీ జలాల పంపకం కోసం గోదావరి నీటి వివాదాల ట్రిబ్యునల్‌ను తక్షణమే ఏర్పాటు చేయాలని కోరారు. ఎగువ కృష్ణాపై ఆల్మట్టి డ్యామ్ ఎత్తు పెంపునకు కర్ణాటక ప్రభుత్వం చేపట్టిన చర్యలపై సీఎం అభ్యంతరం వ్యక్తం చేశారు. ఆల్మట్టి డ్యామ్ ఎత్తును పెంచడంవల్ల ఆంధ్రప్రదేశ్‌కు వచ్చే దిగువ ప్రవాహ జలాలపై తీవ్ర ప్రభావం ఉంటుందని కేంద్ర మంత్రి పాటిల్‌కు సీఎం చంద్రబాబు వివరించారు.

## సరకు రవాణా కారిడార్లు అవసరం

ఉత్తర- దక్షిణ భారత్‌ను అనుసంధానిస్తూ ప్రత్యేక సరకు రవాణా కారిడార్లను ఏర్పాటు చేయాలని రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్‌ను ముఖ్యమంత్రి కోరారు. ఉత్తర- దక్షిణ భారత్ కలిపేలా ఇటార్సీ- విజయవాడ మధ్య ప్రత్యేక సరకు రవాణా కారిడార్ ఏర్పాటుకు సహకారం అందించాలని.. పోర్టులను అనుసంధానిస్తూ విజయవాడ మీదుగా ఖరగ్‌పూర్-చెన్నై మధ్య ఈస్ట్ కోస్ట్ ఫ్రైట్ కారిడార్ ఏర్పాటు చేయాలని సీఎం ప్రతిపాదించారు. రాష్ట్రంలోని వివిధ రైల్వే ప్రాజెక్టులు పూర్తి చేయటంతోపాటు కొత్త రైలు మార్గాలు, సర్వీసులను నడపాలని విజ్ఞాపన పత్రం ఇచ్చారు. దక్షిణ కోస్తా రైల్వే జోన్ కార్యకలాపాలు ఏప్రిల్ 1నుంచి ప్రారంభమయ్యేలా గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేయాలని కోరారు. ఇప్పటికే విశాఖలో తాత్కాలిక కార్యాలయాలు ఏర్పాటు అయ్యాయని.. జీఎం సహా ఇతర అధికారులు విధుల్లో ఉన్నారని తెలియచేశారు. అలాగే రాయలసీమలోని తాడిపత్రి నుంచి ముంబైలోని జేఎన్ పీటీ పోర్టుకు అరటి ఎగుమతులకు వీలుగా 50శాతం రాయితీపై ఖాళీ రీఫర్ కంటైనర్లు కేటాయించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు విజ్ఞప్తి చేశారు. గుజరాత్ రాష్ట్రంలోని మోర్బీలోనూ ఇదే తరహా రాయితీపై రీఫర్ కంటైనర్లను కేటాయిస్తున్నారని, అదే రాయితీని ఏపీకీ పొడిగించాలని కోరారు. విజయవాడ, విశాఖ, తిరుపతి, అమరావతిలలో గ్రీన్ ఫీల్డ్ మెగా కోచింగ్ టెర్మినళ్లు ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి అభ్యర్థించారు. రాయలసీమ సహా గిరిజన ప్రాంతాలను కనెక్టు చేసేలా వివిధ కొత్త రైల్వేమార్గాల ప్రతిపాదనల్ని ఆమోదించాలని విజ్ఞప్తి చేశారు. విశాఖ- విజయవాడల మధ్య హైస్పీడ్, విజయవాడ-కర్నూలు మధ్య సెమీ హైస్పీడ్, తిరుపతి- చిత్తూరు మధ్య హైస్పీడ్ లింక్ కారిడార్ మంజూరు చేయాలని సీఎం కోరారు. హైదరాబాద్- శ్రీశైలం- మార్కాపురం కొత్త రైల్వేలైన్ ద్వారా శ్రీశైల పుణ్యక్షేత్రానికి కనెక్టివిటీని పెంచాలని.. తిరుపతిమీదుగా విజయవాడ- బెంగుళూరు మధ్య వందేభారత్ సర్వీసును నడపాలని రైల్వే మంత్రికి ఇచ్చిన లేఖలో సీఎం పేర్కొన్నారు. వివిధ ఎక్స్‌ప్రెస్ రైళ్లకు కుప్పంలో స్టాపింగ్ ఇవ్వటంతోపాటు రైలు బోగీ నిర్వహణ టెర్మినల్ ఏర్పాటు చేయాలని రైల్వే మంత్రికి విజ్ఞప్తి చేశారు. కేంద్రం ఇటీవల కేంద్ర బడ్జెట్టులో ప్రతిపాదించిన వివిధ హైస్పీడ్ రైళ్ల కారిడార్లల్లో ఏపీని కనెక్ట్ చేసేలా ప్రతిపాదించినందుకు ధన్యవాదాలు తెలిపారు. అలాగే చెన్నై-బెంగళూరు హైస్పీడ్ రైల్ కారిడార్లో తిరుపతిని కనెక్ట్ చేసేలా చూడాలని అశ్వినీ వైష్ణవ్‌ను సీఎం చంద్రబాబు విజష్తి చేశారు.

## జీరో ల్యాండ్ ఫిల్ స్టేట్‌కు సహకరించండి

స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో భాగంగా వేస్ట్ మేనేజ్‌మెంట్, జీరో ల్యాండ్ ఫిల్ స్టేట్‌గా ఏపీని తీర్చిదిద్దేందుకు కృషిచేస్తున్నామని కేంద్ర పట్టణాభివృద్ధి మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్‌కు సీఎం చంద్రబాబు వివరించారు. స్వచ్ఛ భారత్ మిషన్ (అర్బన్) 2.0 కింద రూ.276కోట్ల ఖర్చుతో జీరో ల్యాండ్ ఫిల్ స్టేట్‌కు కార్యాచరణ రూపొందించామన్నారు. కేంద్ర వాటా కింద రూ.105 కోట్లు మంజూరు చేయాలని కేంద్ర మంత్రిని కోరారు. అనంతరం కేంద్ర ఉక్కు శాఖా మంత్రి హెచ్‌డీ కుమారస్వామితో ముఖ్యమంత్రి చంద్రబాబు భేటీ అయ్యారు. వైజాగ్ స్టీల్ ప్లాంట్‌కు ప్రత్యేక ఆర్థిక ప్యాకేజీ ప్రకటించి ప్లాంట్ లాభాలబాట పట్టడంలో అందించిన సహకారానికి కేంద్రానికి ధన్యవాదాలు తెలిపారు. కేంద్రం అందించిన ఆర్థిక సాయం, రాష్ట్ర ప్రభుత్వ మద్దతు, స్టీల్ ప్లాంట్ కార్మికులు- ఉద్యోగుల పట్టుదల, శ్రమతో ఈ లాభాలు సాధ్యమయ్యాయని కేంద్రమంత్రికి సీఎం వివరించారు. వైజాగ్ స్టీల్ ప్లాంట్ లాభాలు సాధించడంతోపాటు, పూర్తిస్థాయి సామర్థ్యంమేర పనిచేస్తోందని సీఎం తెలిపారు. ఆర్ఐఎన్ఎల్ విషయంలో భవిష్యత్‌లోనూ ఇంతే తోడ్పాటు, సహకారాన్ని అందించాలని సీఎం చంద్రబాబు కోరారు. సీఎం చంద్రబాబువెంట కేంద్రమంత్రులు రామ్మోహన్‌నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, రాష్ట్ర మంత్రి పయ్యావుల కేశవ్, ఎంపీలు, వివిధ శాఖల ఉన్నతాధికార్లు ఉన్నారు.



## శివరాత్రికి సమన్వయంతో పనిచేయాలి

- మహాశివరాత్రి ఏర్పాట్లపై సీఎం సమీక్ష
- మంత్రులు, అధికారులకు ఆదేశం

అమరావతి, (చైతన్యరథం): శ్రీశైలం సహా వివిధ శివాలయాల్లో భక్తుల రద్దీ, నియంత్రణ, వసతుల కల్పన, నిర్వహణపై ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా శ్రీశైలం మల్లికార్జున స్వామి దేవస్థానంలో భక్తుల రద్దీ, సౌకర్యాలపై మంత్రులు, ప్రధాన కార్యదర్శి, డీజీపీలతో పాటు ఇతర అధికారులతో ఢిల్లీ నుంచి చర్చలు జరిపారు. అధికారులు, జిల్లా యంత్రాంగం తీసుకున్న చర్యలను, సౌకర్యాలను సమీక్షించారు. శివరాత్రి నాటికి శ్రీశైలంలో భక్తుల రద్దీ మరింత పెరిగే అవకాశం ఉన్న నేపథ్యంలో పటిష్ట చర్యలు తీసుకోవాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, హోం మంత్రి వంగలపూడి అనిత ప్రత్యేక శ్రద్ధతో ఏర్పాట్లు, వసతులపై అధికారులతో కలిసి పర్యవేక్షించాలని సూచించారు. భక్తులకు ఇబ్బంది కలగకుండా, దూర ప్రాంతాల నుంచి వచ్చే వారికి త్వరితగతిన దర్శనం, వసతి లభించేలా కార్యచరణ అమలు చేయాలని ఆదేశించారు. దీక్షలు, మాలధారణలతో ఎంతో కష్టపడి ఆలయానికి చేరుకునే భక్తులకు ఇబ్బంది కలిగేలా, అగౌరపరిచేలా ఎవరూ వ్యవహరించ కూడదని సీఎం ప్రత్యేకంగా ఆదేశించారు.

రోజురోజుకూ దేవాలయాల్లో పెరుగుతున్న భక్తుల రద్దీకి అనుగుణంగా ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని సూచించారు. శివరాత్రి పర్వదినం వంటి సందర్భాల్లో అన్నివిభాగాలు పూర్తి సమన్వయంతో పనిచేసేలా ఇప్పటి నుంచే పర్యవేక్షించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్‌కు ముఖ్యమంత్రి ఆదేశాలు జారీ చేశారు.

# అరాచక ప్రవర్తనే వారి నైజం

- శాసనసభ చర్చలకు రాకపోవడం ప్రజలిచ్చిన అధికారాన్ని అవమానించినట్టే
- 151 నుంచి 11కి పడిపోవడమే వైసీపీ పాలనకు ప్రజల ఇచ్చిన తీర్పు
- 22(ఎ)ను ఆయుధంగా మార్చి రైతులను ఇబ్బంది పెట్టింది
- ప్రభుత్వ విప్ కాల్వ శ్రీనివాసులు



'అసెంబ్లీలో చర్చించడానికి బదులు అరాచక ప్రవర్తనకు అలవాటుపడ్డారు వాళ్లు... చర్చలకు దూరంగా ఉండటం అంటే ప్రజలిచ్చిన అధికారాన్ని అవమానించినట్లే...శాసన వ్యవస్థను గౌరవించడం, సభలో ప్రజా సమస్యలను ప్రస్తావించడం, రాష్ట్ర అభివృద్ధిపై జరిగే చర్చల్లో పాల్గొనడం, చట్టాల రూపకల్పనలో సలహాలు, సూచనలు ఇవ్వడం.. ఇవన్నీ ఒక శాసనసభ్యుడికి ఉన్న ప్రాథమిక బాధ్యతలు. కానీ వైసీపీ శాసనసభా పక్షం గత నాలుగు సమావేశాలకు డుమ్మా కొట్టడం ద్వారా ఆ బాధ్యతలను పూర్తిగావిస్మరించింది. 16వ శాసనసభ ఐదవ సమావేశాలు ప్రారంభంకానున్న నేపథ్యంలో,శాసన సభ సభ్యుల విధులు, బాధ్యతలు గుర్తు చేయాల్సిన పరిస్థితి రావడం దురదృష్టకరం' అన్నారు ప్రభుత్వ విప్ కాల్వ శ్రీనివాసులు. మంగళగిరిలోని టీడీపీ కేంద్రకార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన ఘాటు వ్యాఖ్యలు చేశారు.

'గవర్నర్ ప్రసంగం రోజున మొక్కుబడిగా రావడం,పేపర్లు చించేయడం,విసిరికొట్టడం,సభ నుంచి వెళ్లిపోవడం... ఇదే వైసీపీ శాసనసభ్యుల తీరు. వేలాదిమంది ఆశలతోఎన్నుకున్న ప్రజాప్రతినిధులు చేయాల్సిన పనిఇదేనా అని వైసీపీ ఎమ్మెల్యేలను, శాసనసభా పక్షనాయకుడు జగన్మోహన్‌రెడ్డిని ప్రశ్నిస్తున్నాం... 19నెలలుగా చట్టసభ సభ్యులుగా మీ ప్రాథమిక బాధ్యతను నిర్వర్తించారా? చేయకపోతే శాసనసభ సభ్యులుగా కొనసాగేందుకు మీకు నైతిక అర్హత ఉందా? అని ప్రశ్నించారు. ప్రభుత్వ విప్ కాల్వ శ్రీనివాసులు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో మంగళవారం ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.

### నియోజకవర్గ సమస్యలపై నోరు మెదపని ఎమ్మెల్యేలు

తమ నియోజకవర్గ సమస్యలనుఏనాడూ సభలో ప్రస్తావించని వారు,చట్టాల రూపకల్పనపై ఒక్కసారి కూడా నిర్మాణాత్మక చర్చ చేయని వారు శాసనసభ సభ్యులుగా వ్యవహరించడం ఎంతవరకు నైతికమో వైసీపీ నేతలు ఆలోచించాలి. శాసనసభ పట్ల గౌరవం ఉంటే,శాసనవ్యవస్థపై నమ్మకం ఉంటే కనీసం ఇప్పుడైనా సభకు వచ్చి చర్చల్లో పాల్గొనాలన్నారు.

### ప్రభుత్వాన్ని ప్రశ్నించేందుకు వేదిక సిద్ధంగా ఉంది

చంద్రబాబునాయుడు నాయకత్వంలో పని చేస్తున్న కూటమి ప్రభుత్వం ఏ అంశంపైనైనా చర్చించడానికి, ఏ ప్రశ్నకైనా సమాధానం ఇవ్వడానికి సిద్ధంగా ఉంది. సహేతుకమైన విమర్శలు, నిర్మాణాత్మక ఆరోపణలు చేస్తే సమాధానం చెప్పేందుకు ప్రభుత్వం వెనుకాడదు. కానీ సభకు రాకుండా సంతకాలు పెట్టివెళ్లిపోవడం, శాసనసభను అవమానించడం వైసీపీకి అలవాటుగా మారిందన్నారు.

### ప్రజలు ఎందుకు 151 నుంచి 11కి పరిమితం చేశారు?

ఐదేళ్ల వైసీపీ అరాచక పాలన, విధ్వంసకర విధానాలు, వ్యవస్థల భ్రష్టుపట్టింపు, రాష్ట్ర అభివృద్ధి నాశనంచేశారు.. ఇవన్నీ చూసిన ప్రజలు చంద్రబాబు నాయుడు, పవన్‌కళ్యాణ్, ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంపై నమ్మకం ఉంచి కూటమికి 164 సీట్లు ఇచ్చారు. 151 నుంచి 11కి పడిపోయిన వైసీపీ ఇప్పటికైనా తన ఘోర పరాజయానికి కారణాలపై ఆత్మ పరిశీలన చేసుకోవాలి.

### బడ్జెట్ సమావేశాలకు దూరం-ప్రజా హక్కులను కాలదన్నడమే

బడ్జెట్ సమావేశాలు అత్యంత కీలకమైనవి. శాఖల కేటాయింపులపై నచ్చకపోతే కట్ మోషన్లు పెట్టే అవకాశం ఉంటుంది. ప్రజా సమస్యలను సభలో లేవనెత్తే మహత్తరమైన అవకాశం ఉంటుంది.కానీ ఈ అవకాశాలన్నింటినీ కాలదన్నుకుంటూ, నిరంకుశ ఆలోచనలతో సభకు రాకుండా ఉండటం ప్రజలకు అసహనాన్ని కలిగిస్తోంది.

### భూవివాదాల రాజకీయం- 22 (ఎ)ను ఆయుధంగా వాడిన వైసీపీ

వైసీపీ పాలనలో భూ వివాదాలు విపరీతంగా పెరిగాయి. నచ్చితే ఫ్రీ హోల్డ్, నచ్చకపోతే 22 (ఎ)...ఇదే వైసీపీ విధానం. తాడేపల్లి, ఉండవల్లిలో స్వయానా జగన్ తన హెలిప్యాడ్ కోసం ఒక రైతుకు చెందిన 10 ఎకరాల భూమిని 22 (ఎ)లో చేర్చి ఇబ్బంది పెట్టిన విషయాన్ని ప్రజలు మర్చిపో లేదు. ఐదేళ్లలో 13.59 లక్షల ఎకరాలను ఫ్రీ హోల్డ్ చేశారు. అందులో 5.74లక్షల ఎకరాల్లో అవకతవకలు జరిగాయని, 8,462 అక్రమ రిజిస్ట్రేషన్లు జరిగాయని రెవెన్యూ శాఖే తేల్చింది.

### భయంతోనే సభకు రాకుండా వైసీపీ నాయకులు

భూములను వివాదాస్పదం చేసి, రాజ్యాంగ వ్యవస్థలను భ్రష్టుపట్టించి, అవినీతిమయమైన పాలన సాగించిన కారణంగానే జగన్మోహన్‌రెడ్డి శాసనసభలో మాట్లాడేందుకు భయపడుతున్నారు. అందుకే సభకు ముఖం చాటేస్తున్నారు. ఇది ప్రజాస్వామ్యానికి, శాసన వ్యవస్థకు తీవ్ర అవమానం.

### శాసనసభ హుందాతనం కాపాడాలి

ఇప్పటికే 19నెలలు గడిచాయి. 16వ శాసనసభ ఐదవ సమావేశాలు ప్రారంభమవుతున్నాయి. ఇప్పటికైనా వైసీపీ ఎమ్మెల్యేలు బుద్ధి మార్చుకుని శాసనసభకు వచ్చి ప్రజా సమస్యలపై మాట్లాడాలి. చట్టాల రూపకల్పనలో భాగస్వాములు కావాలి. శాసనసభ హుందాతనాన్ని పెంచే విధంగా వ్యవహరించాలి. బుధవారం జరిగే శాసనసభ సమావేశాల్లో జగన్మోహన్ రెడ్డి, ఆయన పార్టీ సభ్యులందరూ పాల్గొనాలని శ్రీనివాసులు విజ్ఞప్తి చేశారు.

# ఆల్మట్టి డ్యాం - అసలు వాస్తవాలు

- అబద్దాలకు కేరాఫ్ అడ్రస్ అయిన సాక్షి మీడియా అభూత కల్పనలతో మరో వంటకాన్ని వండి వార్చింది.
- సమాజంలో నిత్యం అశాంతిని రేకెత్తించడం... వివిధ వర్గాల్లో ఆందోళన కలిగించడమే అజెండాగా వైసీపీ కుట్రలు పన్నుతోంది.
- ముఖ్యంగా సున్నితమైన నీటి వ్యవహారంలో ఆందోళన కలిగించే వార్తలు రాయడం ద్వారా రాజకీయ లబ్ది పొందే ప్రయత్నం చేస్తోంది.
- తాజాగా ఆల్మట్టి డ్యాం ఎత్తు పెంపు విషయంలో అబద్దాలతో మరో తప్పుడు కథనాన్ని ప్రచురించి దుష్ప్రచారానికి తెర లేపింది.
- ఆల్మట్టి డ్యాం ఎత్తును 519.6 మీటర్లనుంచి 524.256 మీటర్ల మేర ఎత్తు పెంచేందుకు కర్ణాటక ప్రభుత్వం భూసేకరణ చేపడుతోందని... కూటమి ప్రభుత్వం మౌనంగా ఉంటోందని పచ్చి అబద్దాలతో కథనం రాసింది.
- 2014లో టీడీపీ అధికారంలోకి రాగానే నాటి రాష్ట్ర ప్రభుత్వం సుప్రీం కోర్టులో స్పెషల్ లీవ్ పిటిషన్ దాఖలు చేసింది. (ఎస్ఎల్‌పి నెం.076-3079/2014)
- అప్పటినుంచి రాష్ట్ర ప్రభుత్వం న్యాయ పోరాటం చేస్తూనే ఉంది.
- రాష్ట్ర విభజన అనంతరం తెలంగాణ ప్రభుత్వం కూడా స్పెషల్ లీవ్ పిటిషన్లు దాఖలు చేసింది. మహారాష్ట్ర, కర్ణాటక ప్రభుత్వాలు కూడా సుప్రీం కోర్టులో ఎస్ఎల్పీలు దాఖలు చేశాయి.
- 29-11-2023న సివిల్ అప్పీళ్లుగా మారిన ఈ కేసుల విచారణ సుప్రీంకోర్టులో పెండింగులో ఉంది.



- సుప్రీం కోర్టులో ఎస్ఎల్‌పి పెండింగ్‌లో ఉండగానే ఆల్మట్టి ఎత్తు పెంచేందుకు కర్ణాటక ప్రభుత్వ చర్యలను నిలిపేయాలని కోరుతూ కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే కేంద్రానికి లేఖలు రాసింది.
- 03-11-2024న ఒకసారి 22-09-2025న మరోమారు కేంద్ర జలశక్తి శాఖకు కూటమి ప్రభుత్వం లేఖలు రాసింది.
- ఆల్మట్టి ఎత్తుపెంపుపై అభ్యంతరాలు తెలియచేస్తూ 18-12-2025న కేంద్ర జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్‌కు సీఎం చంద్రబాబు మరోమారు లేఖ రాశారు.
- ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి హోదాలో 17-03-1996 నుంచి 21-03-1997 మధ్య సీఎం చంద్రబాబు నాటి ప్రధానికి, కేంద్ర జల వనరుల మంత్రిత్వశాఖకు, కేంద్ర జల సంఘానికి 18 లేఖలు రాశారు.
- నాడు సీఎం చంద్రబాబు నేతృత్వంలో అఖిలపక్ష సమావేశం కూడా నిర్వహించి... అప్పటి ప్రధానికి వినతి పత్రం కూడా సమర్పించారు.
- రాష్ట్ర ప్రయోజనాల కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు అప్పుడూ.. ఇప్పుడూ... ఎప్పుడూ గట్టిగా పోరాడారు. న్యాయపోరాటాలు చేశారు. ఎక్కడా రాజీ పడలేదు.
- వాస్తవాలు ఈ విధంగా ఉంటే.. సాక్షి విషపత్రిక తప్పుడు కథనాన్ని వండి వార్చింది. అభూత కల్పనలతో కుట్రలు పన్నుతోంది.
- వాస్తవానికి ఆల్మట్టి విషయంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్లే ఇప్పుడు మళ్లీ ఎత్తు పెంపు వివాదం తెరమీదకు వచ్చింది.
- 02-04-2004న కృష్ణా జల వివాదాల ట్రిబ్యునల్-2 ఏర్పాటైంది. ఆల్మట్టి విషయంలో ఈ ట్రిబ్యునల్ ఎదుట నాటి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ప్రభుత్వం సరైన వాదనలు వినిపించలేక పోయింది.
- దీంతో 30-12-2010న ఆల్మట్టి డ్యాం ఎత్తును 524.256మీటర్ల మేర ఎత్తు పెంచుకునేలా ట్రైబ్యునల్ తీర్పు ఇచ్చింది.
- నాడు వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ప్రభుత్వం నిర్లక్ష్యం.. ఏపీ పాలిట శరాఘాతమైందని అప్పట్లో పెద్దఎత్తున విమర్శలు వచ్చాయి.
- వాస్తవం ఇలా ఉంటే.. తండ్రి హయాంలో జరిగిన తప్పిదాన్ని కొడుకు దాచిపెట్టడమే కాకుండా,దాన్ని సీఎం చంద్రబాబుకు ఆపాదిస్తూ అగ్గిరాజేసేందుకు కుట్రపూరిత ప్రయత్నానికి సాహసించడం.. వైసీపీ కపట రాజకీయాలకు పరాకాష్ఠ.

చైతన్యరథం

# సామాన్య భక్తులకే తొలి ప్రాధాన్యత

- సంతృప్తికరమైన దర్శనం అందించడంలో రాజీ పడొద్దు
- అన్ని శాఖలూ సమన్వయంతో పనిచేయాలి
- ఆలయ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచండి..
- ఆయల క్రతువులలో అధికారుల జోక్యం వద్దు
- మహా శివరాత్రి ఏర్పాట్లపై మంత్రి ఆనం వీడియో సమీక్ష



అమరావతి (చైతన్య రథం): మహా శివరాత్రి పర్వదినాన్ని దృష్టిలో పెట్టుకుని శ్రీశైలంసహా రాష్ట్రవ్యాప్తంగా వివిధ శైవ క్షేత్రాల్లో భక్తుల రద్దీ, వసతులు, ఏర్పాట్లపై మంగళవారం దేవాదాయ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న శైవ క్షేత్రాలతోపాటు శ్రీశైలం మల్లికార్జున స్వామి దేవస్థానం, శ్రీకాళహస్తి, కోటప్పకొండవంటి అన్ని ప్రధాన ఆలయాల్లో భక్తుల రద్దీ, సౌకర్యాలపై మంత్రి ఆనం సమగ్రంగా సమీక్షించారు. దేవాదాయ శాఖ అధికారులు, జిల్లా యంత్రాంగం తీసుకోవాల్సిన చర్యలు, కల్పించాల్సిన సౌకర్యాలపై వీడియో కాన్ఫరెన్స్‌లో పలు సలహాలు, సూచనలు చేశారు. మహా శివరాత్రినాటికి అన్ని శైవక్షేత్రాల్లో భక్తుల రద్దీ మరింత పెరిగే అవకాశం ఉన్నందున.. పటిష్ట చర్యలు తీసుకోవాలని ఆనం ఆదేశించారు. దేవాదాయ శాఖ, పోలీస్ శాఖ, జిల్లా కలెక్టర్లు పూర్తి సమన్వయంతో ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ఏర్పాట్లు, వసతులపై నిరంతర పర్యవేక్షణ చేయాలని సూచించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా, ముఖ్యంగా దూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు త్వరితగతిన దర్శనం జరిగేలా, వసతి సదుపాయాలు సకాలంలో లభించేలా కార్యాచరణ అమలు చేయాలని మంత్రి ఆదేశించారు. దీక్షలు, మాలధారణలతో ఎంతో కష్టపడి ఆలయాలకు వచ్చే భక్తులను అగౌరవపర్చేలా, ఇబ్బందులకు గురిచేసేలా ఎవరూ వ్యవహరించకూడదని స్పష్టం చేశారు.

రోజురోజుకూ ఆలయాల్లో పెరుగుతున్న భక్తుల రద్దీకి అనుగుణంగా ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని, మహా శివరాత్రివంటి కీలక సందర్భాల్లో అన్ని విభాగాలు పూర్తి సమన్వయంతో పనిచేయాలని ఆనం పేర్కొన్నారు. కార్యక్రమాల నిర్వహణలో దేవాదాయ శాఖ బాధ్యత మరింత ఎక్కువగా ఉంటుందన్నారు. భక్తులకు గౌరవ మర్యాదల విషయంలో, సౌకర్యవంతమైన దర్శనం ఏర్పాట్ల విషయంలో రాజీపడే ప్రసక్తి లేదని మంత్రి స్పష్టం చేశారు. అలాగే ఆలయ ఆచార వ్యవహారాల్లో అధికారులు జోక్యం చేసుకోరాదని, పారిశుధ్య పనులు నిరంతరం చేపట్టి ఆలయ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, భక్తులకు అవసరమైన పాలు, బిస్కెట్లు, తాగునీరువంటి మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. అలాగే ఇప్పటికే దేవాదాయ శాఖ కమిషనర్ జారీ చేసిన ఆదేశాలను తప్పనిసరిగా అమలు చేయాలని స్పష్టం చేశారు.

వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రి ఆనం మరికొన్ని కీలక సూచనలు చేస్తూ, భక్తుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, రద్దీ నియంత్రణకు స్పష్టమైన ప్రణాళికలు అమలు చేయాలని, ప్రసాదం పంపిణీ ఎక్కడా ఆలస్యం కాకుండా సక్రమంగా జరగాలని ఆదేశించారు. పారిశుధ్య పనులు ఎప్పటికప్పుడు చేపట్టి ఆలయాల్లో పరిశుభ్ర వాతావరణం ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. మహా శివరాత్రి ఏర్పాట్లలో టెంపుల్ ఆఫీసర్లు, ఫెస్టివల్ ఆఫీసర్లు వీఐపీలతోపాటు సామాన్య భక్తులకు కూడా సమాన ప్రాధాన్యత ఇవ్వాలని, వారికి కేటాయించిన సమయంలోనే దర్శన ఏర్పాట్లు చేయాలని మంత్రి ఆనం సూచించారు. మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా, కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలని వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రి ఆనం రామనారాయణ ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో దేవాదాయ శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ హరి జవహర్‌లాల్, దేవాదాయశాఖ కమిషనర్ కె రామచంద్ర మోహన్, రీజినల్ జాయింట్ కమిషనర్లు, డిప్యూటీ కమిషనర్లు, జిల్లా, దేవాదాయ శాఖ అధికారులు, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రధాన శైవక్షేత్రలలోని కార్యనిర్వాహణాధికారులు పాల్గొన్నారు.

## రైతు నేస్తం.. 'మన మిత్ర'!



- వాట్సాప్ ప్లాట్‌ఫారంతో వేగవంతమైన, కాగితరహిత సేవలు
- సేద్యం మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు స్పష్టీకరణ

అమరావతి (చైతన్య రథం): ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రైతులకు వేగవంతమైన, పారదర్శకమైన, పేపర్‌లెస్ సేవలు అందించాలనే ఉద్దేశంతో ప్రారంభించిన "మన మిత్ర" వాట్సాప్ ఆధారిత గవర్నెన్స్ ప్లాట్‌ఫారంలో ఆంధ్రప్రదేశ్ మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్టు (ఏపీఎంఐపీ)ను ఏర్పాటు చేయడం ద్వారా రైతులకు మరింత సులభమైన సేవలు అందుబాటులోకి వచ్చాయని వ్యవసాయ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు మంగళవారం ప్రకటనలో పేర్కొన్నారు. రైతులు తమ మొబైల్ ఫోన్ ద్వారా 9552300009 నంబర్‌కు వాట్సాప్‌లో "హాయ్" అని పంపి, ఉద్యానవన శాఖ (ఏపీఎంఐపీ)ను ఎంపిక చేసుకొని సబ్సిడీ కోసం నమోదు, దరఖాస్తు స్థితి తెలుసుకోవడం, గ్రీవెన్స్ నమోదు మరియు నాన్-సబ్సిడీ చెల్లింపులువంటి కీలక సేవలను ఇంటినుంచే పొందవచ్చని పేర్కొన్నారు. హార్టికల్చర్ శాఖలో రైతులకు అందుతున్న సేవలు మరింత సులభతరంగా మారాయని, డ్రిప్ ఇరిగేషన్, స్ప్రింక్లర్ సిస్టమ్‌లు, సోలార్ పంపులువంటి ఇరిగేషన్ పరికరాలను ఆన్‌లైన్‌లో బుక్ చేసుకునే సౌకర్యంతో పాటు నగదు చెల్లింపులు కూడా సురక్షితంగా ఇంటినుంచే చేయగల అవకాశాన్ని ప్రభుత్వం కల్పించిందన్నారు. ఈ డిజిటల్ సేవలవల్ల రైతుల సమయం, ఖర్చు రెండూ ఆదా అవుతాయని, పారదర్శకత పెరుగుతుందని పేర్కొన్నారు. మన మిత్ర ప్లాట్‌ఫారం వినియోగం రైతుల్లో మరింత విస్తరించేలా విస్తృత ప్రచారం చేయాలని అధికారులను ఆదేశించారు. కూటమి ప్రభుత్వం రైతుల అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతోందని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీసుకుంటున్న దూరదృష్టి నిర్ణయాలు గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు బలాన్నిస్తూ మంచి ఫలితాలు ఇస్తున్నాయని మంత్రి అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు.

## మానసిక ఉల్లాసానికే..

- ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు ప్రత్యేక క్రీడా పోటీలు
- స్పీకర్ అయ్యన్న అధ్యక్షతన ఉన్నతస్థాయి సమీక్ష

అమరావతి (చైతన్య రథం): రాజకీయ వత్తిడిలో నిరంతరం గడిపే ప్రజాప్రతినిధులకు మానసిక ఉల్లాసాన్ని, కొత్త ఉత్సాహాన్ని ఇచ్చేందుకు ఎమ్మెల్యేలు, మండలి సభ్యులకు ప్రత్యేక క్రీడా పోటీలు,సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు వెల్లడించారు. మంగళవారం అసెంబ్లీ ప్రాంగణంలో నిర్వహించిన ఉన్నతస్థాయి సమీక్షా సమావేశంలో డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణంరాజు, క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి, అసెంబ్లీ సెక్రటరీ జనరల్ ప్రసన్న కుమార్‌లతో కలిసి క్రీడా నిర్వహణ, ఏర్పాట్లపై సుదీర్ఘంగా చర్చించారు. గత ఏడాది తరహాలోనే ఈసారీ అత్యంత వేడుకగా కార్యక్రమాలను నిర్వహించాలని స్పీకర్ అధికారులను ఆదేశించారు. బడ్జెట్ సమావేశాల సమయంలో నాలుగు రోజులపాటు ఈ పోటీలు జరగనున్నాయి. ఒక రోజు సాంస్కృతిక కార్యక్రమాలు, క్రీడాలలో గెలిచినవారికి బహుమతి ప్రదానం జరగనున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు ఆసక్తినిబట్టి పురుషులకు, మహిళలకు విడివిడిగా వివిధ క్రీడా పోటీలు ఏర్పాటు చేయనున్నారు. సమీక్షా సమావేశంలో ప్రభుత్వ విప్‌లు అనురాధ, యార్లగడ్డ వెంకటరావు, కూన రవికుమార్, శాప్ ఛైర్మన్ రవినాయుడు, ఇతర ఉన్నతాధికారులు పాల్గొని పలు సూచనలు చేశారు. త్వరలోనే క్రీడల పూర్తి షెడ్యూల్ అధికారికంగా విడుదల చేయనున్నారు.



## అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలకు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయండి

### పోలీసు శాఖ అధికారులకు స్పీకర్ అయ్యన్నపాత్రుడు ఆదేశం

అమరావతి (చైతన్యరథం): బుధవారం మొదలయ్యే ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు సజావుగా సాగేందుకు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని శాసనసభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు పోలీస్ శాఖ అధికారులను ఆదేశించారు. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో మంగళవారం ఆయన శాంతి, భద్రతల ఏర్పాట్లపై పోలీసు ఉన్నతాధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా స్పీకర్ మాట్లాడుతూ ప్రశాంత వాతావరణంలో బడ్జెట్ సమావేశాలు కొనసాగేలా పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లు చేయాలని డీజీపీ హరీష్‌కుమార్ గుప్తాను ఆదేశించారు. సభ్యులు బస చేసే ప్రాంతాలు మొదలు సమావేశాలకు వారు హాజరయ్యేంత వరకు పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. అసెంబ్లీకి వచ్చే అన్ని మార్గాల్లో ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని ఎక్కడా ఇబ్బందులు తలెత్తకుండా తగిన చర్యలు తీసుకోవాలని చెప్పారు. సచివాలయం చుట్టూ ఖాళీ ప్రాంతం ఎక్కువగా ఉన్న నేపథ్యంలో నాలుగువైపులా పటిష్టమైన పోలీస్ బందోబస్తుతో పాటు అధునాతన సమాచార, సాంకేతిక వ్యవస్థతో పటిష్టమైన నిఘా ఏర్పాట్లు చేయాలన్నారు. ఎటువంటి ఏమరపాటు లేకుండా పోలీసు అధికారులు, సిబ్బంది ఎంతో అప్రమత్తంగా బందోబస్తు విధులను నిర్వహించాలని సూచించారు. సమావేశంలో ఉప సభాపతి కె.రఘురామకృష్ణంరాజు, డీజీపీ హరీష్‌కుమార్ గుప్త, అసెంబ్లీ సెక్రటరీ జనరల్ సూర్యదేవర ప్రసన్నకుమార్, పోలీసు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



# బోత్ ఆర్ నాట్ సేమ్!

## జగన్ దుర్మార్గ వైఖరిపై రాష్ట్ర ప్రజల ఫైర్

***తప్పు చేస్తే దండన తప్పదన్న -కూటమి ప్రభుత్వ చట్టబద్ధ వైఖరికి పెడార్థాలు తీస్తోంది వైసీపీ. 'రెడ్‌బుక్ రాజ్యాంగ' పాలనంటూ దుర్మార్గపు అన్వయింపులతో కుట్ర రాజకీయాలకు తెగబడుతోంది. రాష్ట్ర ప్రజలు కనికరించి ఇచ్చిన ఐదేళ్ల పాలనావకాశాన్ని 'రాజారెడ్డి రాజ్యాంగానికి' అంకితం చేసి.. ప్రత్యక్షంగా పరోక్షంగా వందల వేల ప్రజల ఉసురు తీసిన పాపానికి ప్రాయశ్చిత్తం చేసుకోవాల్సింది పోయి.. ప్రగతికాంక్షతో పరుగులు తీస్తున్న చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వానికి పాప పంకిలం అంటించే ప్రయత్నాల్లో వైసీపీ మునిగి తేలుతోంది. ఐదేళ్ల దుర్మార్గాలపై అసహనంతో చాచి చెంపదెబ్బ కొట్టిన ప్రజలు.. వైసీపీ ఉనికిని ఎన్నికల్లోనే చెరిపేశారు. మూడు పుంజీల ఎమ్మెల్యేల సంఖ్యాబలం కూడా లేని వైసీపీ.. మళ్లీ కుట్ర రాజకీయాలతో ప్రగతి కంటకులుగా ప్రవర్తించడాన్ని తెలుగు ప్రజలు జీర్ణించుకోలేకపోతున్నారు. చంద్రబాబు వికాశ పాలన.. జగన్ వినాశ పాలన.. 'బోత్ ఆర్ నాట్ సేమ్' అంటున్నారు. దుష్టశిక్షణ.. శిష్టరక్షణకు యువనేత నారా లోకేష్ సిద్ధం చేసిన 'రెడ్ బుక్'.. -శిష్టశిక్షణ.. దుష్టరక్షణకు అమలైన 'రాజారెడ్డి రాజ్యాంగం' -బోత్ ఆర్ నాట్ సేమ్ అంటున్నారు.***

హిందూ ధర్మ పరిక్షణకు నడుంగట్టిన అఘోరా పాత్రతో అఖండ చిత్రంలో హీరో బాలకృష్ణ ఓ డైలాగ్ చెప్తారు. "మీకు సమస్య వస్తే దండం పెడతారు. మేము ఆ సమస్యకు పిండం పెడతాం. బోత్ ఆర్ నాట్ సేమ్" అని! మొన్నటి ఎన్నికలతో అహంబావి జగన్ పార్టీకి అడ్రెస్ లేకుండా చేసి శిక్ష విధించిన తెలుగు ప్రజలు.. వైసీపీ ఇంకా అదే ధోరణి ప్రదర్శిస్తే ఈసారి పిండం పెట్టడం ఖాయమంటూ ఫైర్ అవుతున్నారు.

ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక ఎన్నికల్లో ఘోర పరాజయం తర్వాత కూడా వైసీపీ తీరులో ఎలాంటి మార్పూ కనిపించడం లేదన్నది కళ్లముందున్న సత్యం. ఐదేళ్ల పాలనలో వైసీపీ అరాచకాలకు విసుగుచెందిన ప్రజలు కనీసం ప్రతిపక్ష హోదా కూడా ఇవ్వలేదు. అవమానకర అపజయాన్ని అనుభవించాల్సి వస్తున్నా.. వైసీపీ తన తీరు మార్చుకోవడం లేదనే విమర్శలు ఓటమి కాలంనుంచీ వినిపిస్తూనే ఉన్నాయి. తనకంటిన పాప పంకిలాన్ని -ధర్మబద్ధ పాలన సాగిస్తున్న కూటమికీ అంటించే కుట్ర రాజకీయాలకు వైసీపీ పాల్పడుతూనే ఉంది. ఎన్నికలకు ముందు డ్రామా రాజకీయాలకు తెరలేపిన వైసీపీ.. అధికారం కోల్పోయిన తరువాత 'శవ రాజకీయాలకు' కేరాఫ్ అడ్రస్‌గా మారిందంటూ రాష్ట్ర ప్రజలే విమర్శలు గుప్పిస్తున్నారు.

### నాడు అలా.. నేడు ఇలా

ఏపీలో 2019-2024 మధ్య వైసీపీ ప్రభుత్వ హయాంలో నేరాలకు అడ్డూ అదుపూ లేదన్నది చరిత్ర చెబుతోన్న సత్యం. అధికారాన్ని అడ్డంపెట్టుకుని ప్రభుత్వం పాల్పడిన అనైతిక, అక్రమ, నేర, ఘోర రాజకీయాలకు రాష్ట్ర ప్రజలు ఎంతోమంది ఉసురు పోగొట్టుకున్నారు. అధికారమిచ్చిన అహంతో, మదమెక్కిన బలంతో -తెలుగుదేశం పార్టీ శ్రేణులను ఊచకోత కోశారు. తన దుష్టపాలనతో జగన్ ప్రజలను ఏవిధంగా బెంబేలెత్తించాడో ప్రతి ఇల్లు.. ప్రతి పల్లె.. ప్రతి జిల్లా ఇప్పటికీ కథలుగా చెబుతూనే ఉన్నాయి. వైసీపీ ముసుగులో ప్రభుత్వ ప్రేరేపిత రాజకీయ ఉగ్రవాదులు రాష్ట్రంలో సాగించిన 'దందా' సామాన్యమైనదేమీ కాదు. వైసీపీ నాయకులే నేర ఘటనల్లో నిందితులంటూ అప్పట్లో ప్రతిపక్ష పార్టీలైన టీడీపీ, జనసేన, బీజేపీలు గొంతు చించుకున్నా.. ఆధారాలు బహిరంగపర్చినా.. -రాష్ట్ర పాలకుడి హోదాలోవున్న వైఎస్ జగన్ ఏనాడూ స్పందించిన దాఖలా లేదు. ప్రతిపక్షాలు ఆందోళన చేపట్టి.. వైసీపీ ప్రభుత్వంలో అరాచకాలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసినా అప్పటి ప్రభుత్వం నిమ్మకునీరెత్తింది. అప్పట్లో సీఎంగావున్న జగన్ బాధితులను పరామర్శించిందీ లేదు, న్యాయం చేసిందీ లేదు. నేరాల్లో వైసీపీ నేతల ప్రమేయం ఉందని ఆధారాలు బయటకువచ్చినా.. ప్రతిపక్షాలు రాజకీయం చేస్తున్నాయంటూ జగన్ ఎదురుదాడికి దిగి.. నిందితులను కాపాడే ప్రయత్నం చేశారన్నది బహిరంగ రహస్యం. జగన్ పాలనలో.. రాష్ట్రంలో చోటుచేసుకున్న తీవ్ర నేర ఘటనలపై ఏనాడూ స్పందించని జగన్.. ఇప్పుడు ప్రభుత్వం తమను బతకనివ్వడం లేదంటూ వీధికెక్కి గగ్గోలుకు దిగడం విడ్డూరాలకే విడ్డూరం. స్వప్రయోజనాల కోసం.. ప్రభుత్వ ప్రతిష్టను దిగజార్చేందుకు కుట్ర రాజకీయాలకు దిగజారిన వైఎస్ వైఖరిపై రాష్ట్ర ప్రజ మొత్తం దుమ్మెత్తిపోస్తోంది. ఎన్నికలలో వేసిన శిక్ష సరిపోలేదన్నట్టు.. సిగ్గులేని రాజకీయాలకు తెగబడుతున్న జగన్‌పై ప్రజాగ్రహం మళ్లీ రాజుకుంటోంది. రాష్ట్రంలో చిన్నా చితకా నేర సంఘటనలు తలెత్తినపుడు -విపక్ష పార్టీగా బాధిత కుటుంబాలను ఓదార్చి అండగా నిలవాల్సిన సమయంలో.. అసత్య ప్రచారాలతో ప్రజలను భయభ్రాంతులకు గురిచేసే ప్రయత్నాలకు తెగబడటం సరికాదని రాష్ట్ర ప్రజలే ఛీత్కరిస్తున్నారు. జగన్ తన రాజకీయ ప్రయోజనాల కోసం శవ రాజకీయాలకు స్వస్తి పలకకుంటే.. మరోమారు మాడు పగులకొట్టక తప్పదన్న ఆగ్రహావేశాలూ వ్యక్తమవుతున్నాయి.



### నేడు జరగేదీ అదేనా!

రాష్ట్రాభివృద్ధిమీద ఏమాత్రం చిత్తశుద్ధిలేని జగన్ అండ్ కో -నేటినుంచి ప్రారంభమవుతున్న శాసన సభా సమేశాల్లో ఎలాంటి ప్రవర్తన ప్రదర్శిస్తారోనన్న ఆసక్తి లేకపోలేదు. అధికార టీడీపీపై ద్వేషాన్ని కాస్త పక్కనపెట్టి.. రాష్ట్రాభివృద్ధికాముకులై ప్రభుత్వానికి సహకరిస్తారా? పవిత్ర అసెంబ్లీ సాక్షిగా సహజ విద్వేష రాజకీయాలకే తెరలేపుతారా? అన్నది రాష్ట్ర ప్రజలు ఆసక్తిగా గమనిస్తున్న అంశం. రాష్ట్రాభివృద్ధికి ప్రతి రాజకీయ పార్టీ కలసి రావాలని ధర్మబద్ధంగా ఆహ్వానిస్తున్న సభాపతి అయ్యన్నపాత్రుడు -వైసీపీ దుష్ట రాజకీయాలకు చెక్‌పెట్టి పరివర్తన తెచ్చేందుకు తన ప్రయత్నాలు తాను చేస్తున్నారు. వైకాపా ఎమ్మెల్యేల వరుస గైర్హాజరు నేపథ్యంలో.. ఎల్లుండి నుంచి డిజిటల్ విధానంలోనే హాజరు తీసుకునేందుకు రంగం సిద్ధం చేశారు. సభకు హాజరుకాని సభ్యులు జీతాలు తీసుకోవడం, ఎమ్మెల్యేలుగా కొనసాగడం సబబా? అని ఇప్పటికే వివిధ సందర్భాల్లో స్పీకర్ అసహనం వ్యక్తం చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆయనకున్న విచక్షణాధికారాలతో ఎమ్మెల్యేల హాజరుపై కీలక నిర్ణయం తీసుకోవడం -రాష్ట్ర రాజకీయాలలో ఆసక్తిని రేకెత్తిస్తోంది. అసెంబ్లీ సమావేశాలకు సంబంధించి ఇప్పటి వరకు వైకాపాకు చెందిన 11మంది ఎమ్మెల్యేలు గవర్నర్ ప్రసంగానికి హాజరుకావడం తప్ప.. శాసనసభ సమావేశాల్లో పాల్గొన్నది లేదు. వరుసగా 60 రోజులపాటు అసెంబ్లీ సమావేశాలకు గైర్హాజరైతే.. ఆ సభ్యులపై అనర్హత వేటు వేయొచ్చని చట్టంలో ఉన్నట్టు శాసనసభ వ్యవహారాలశాఖ అధికారులు స్పష్టం చేస్తున్నారు. గవర్నర్ ప్రసంగం సమయంలో సభకు వచ్చినంత మాత్రాన సమావేశాలకు హాజరైనట్టు పరిగణనలోకి తీసుకోరనీ తెలుస్తోంది. అలాంటి పరిణామాలను దృష్టిలో ఉంచుకొనే.. విపక్ష సభ్యులు దొంగచాటుగా సంతకాలు చేసి వెళ్లిపోకుండా డిజిటల్ హాజరు ప్రవేశ పెట్టినట్టు తెలుస్తోంది. రేపటి గవర్నర్ ప్రసంగాన్ని అసెంబ్లీ సమావేశాల్లో కౌంట్ చేయకూడదనీ నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తోంది. గవర్నర్ ప్రసంగం తర్వాత జరిగే బీఏసీ సమావేశంలో సభ ఎన్నిరోజులు నిర్వహించాలనే దానిపై నిర్ణయం తీసుకుంటారు. వైకాపాకు చెందిన ఎమ్మెల్యేలు ఇప్పటి వరకు బీఏసీ సమావేశానికి హాజరైన పాపాన పోలేదు. సభ్యులలో పరివర్తన తెచ్చేందుకు స్పీకర్ తీసుకున్న నిర్ణయాలకూ.. బుధవారం అసెంబ్లీ ఎదుట వైసీపీ పెడార్థాలు తీసే ప్రమాదం లేకపోలేదు. ప్రభుత్వానికి బురద అంటించడమే ప్రథమ లక్ష్యంగా.. అసెంబ్లీ ఎదుట యాగా చేయడానికే వైసీపీ రంగం సిద్ధం చేసుకున్నట్టు కథనాలు వస్తున్నాయి.

అయితే, అరాచక ప్రవర్తనే వైసీపీ నైజమన్న విషయం తేటతెల్లం చేయడానికి కూటమి సభ్యులు సైతం సిద్ధంగానే ఉన్నారు. శాసనసభలో చర్చలకు రాకపోవడం ప్రజలిచ్చిన అధికారాన్ని అవమానించినట్టేనన్న విషయాన్ని గుర్తు చేస్తున్నారు. గవర్నర్ ప్రసంగం రోజున మొక్కుబడిగా రావడం.. పేపర్లు చించేయడం.. విసిరికొట్టడం.. సభనుంచి నిష్క్రమించడం. వైసీపీ శాసనసభ్యులు ఇదే తీరును కొనసాగించినా ఆశ్చర్యపోవాల్సింది లేదు. గంపెడు ఆశలతో ప్రజలు ఎన్నుకున్న ప్రజాప్రతినిధులు చేయాల్సిన పని ఇదేనా? అని వైసీపీ ఎమ్మెల్యేలు, శాసనసభా పక్ష నేత జగన్‌రెడ్డిని కూటమి ప్రశ్నిస్తోంది. 19 నెలలుగా చట్టసభ సభ్యులుగా ప్రాథమిక బాధ్యతను విస్మరించిన మీకు ఎమ్మెల్యేలుగా కొనసాగే నైతిక అర్హత ఉన్నట్టా? అని ప్రశ్నిస్తోంది. తమ నియోజకవర్గ సమస్యలను ఏనాడూ సభలో ప్రస్తావించని వారు, చట్టాల రూపకల్పనపై ఒక్కసారీ నిర్మాణాత్మక చర్చ చేయనివారు ఎమ్మెల్యేలుగా వ్యవహరించడం ఎంతవరకు నైతికమో వైసీపీ నేతలే ఆలోచించుకోవాలని నిలదీస్తోంది. శాసనసభపట్ల గౌరవం ఉంటే, శాసన వ్యవస్థపై నమ్మకం ఉంటే -కనీసం ఇప్పుడైనా సభకు వచ్చి చర్చల్లో పాల్గొనాలని తెలుగుదేశం సహా కూటమి హితవు పలుకుతోంది. చంద్రబాబు నాయకత్వంలో పనిచేస్తున్న కూటమి ప్రభుత్వం ఏ అంశంపైనైనా చర్చించడానికి, ఏ ప్రశ్నకైనా సమాధానం ఇవ్వడానికి సిద్ధంగా ఉందంటూనే.. సహేతుకమైన విమర్శలు, నిర్మాణాత్మక ఆరోపణలు చేస్తే సమాధానం చెప్పేందుకు ప్రభుత్వం వెనుకాడదనీ నిబ్బరంగా చెబుతోంది. అయితే, మంచిమాటను స్వీకరించే సుహృద్భావం వైసీపీకి లేదన్నది నేడు మరోసారి రుజువు కావడం ఖాయం. అందుకే రాష్ట్ర ప్రజలు -కూటమి విజ్ఞత.. వైసీపీ విద్వేషం.. -బోత్ ఆర్ నాట్ సేమ్ అంటున్నారు. ఎందుకంటే -సభకు రాకుండా సంతకాలుపెట్టి వెళ్లిపోవడం, శాసనసభను అవమానించడం.. తొలిరోజు అనుచిత వ్యాఖ్యలతో యాగీ చేసి తరువాత ముఖం చాటేయడం వైసీపీకి అలవాటేనని ప్రజలకు తెలుసు కనుక.

వాస్తవానికి -బడ్జెట్ సమావేశాలు అత్యంత కీలకం. శాఖల కేటాయింపులపై నచ్చకపోతే కట్‌మోషన్లు పెట్టే అవకాశం ఉంది. ప్రజా సమస్యలను సభలో లేవనెత్తే మహత్తరమైన అవకాశమూ ఉంటుంది. కానీ ఈ అవకాశాలన్నింటినీ కాలదన్నుకుంటూ, నిరంకుశ ఆలోచనలతో సభకు రాకుండా ఉండటం.. వచ్చి యాగీ చేయడం వైసీపీ సహజ నైజం. ఐదేళ్ల పాలనలో భూములను వివాదాస్పదం చేసి, రాజ్యాంగ వ్యవస్థలను భ్రష్టుపట్టించి, అవినీతిమయమైన పాలన సాగించిన కారణంగానే జగన్మోహన్‌రెడ్డి శాసనసభలో మాట్లాడేందుకు భయపడుతున్నాడన్నది జగమెరిగిన సత్యం. అందుకే సభకు ముఖం చాటేయడం. అది ప్రజాస్వామ్యానికి, శాసన వ్యవస్థకు తీవ్ర అవమానమని తెలిసినా -జగన్‌రెడ్డి ఈరోజూ అదే వైఖరిని ప్రదర్శిస్తారనేది రాష్ట్ర ప్రజలు తెలీంది కాదు. అందుకే -'రెడ్‌బుక్ రాజ్యాంగబద్ధ పాలన'.. 'రాజారెడ్డి విద్వేష పాలన'.. -బోత్ ఆర్ నాట్ సేమ్ అన్నది జనం మాట!

చైతన్యరథం

# మత్స్యకారుల జీవనోపాధి కోసమే మీనోత్సవం

- విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్
- గుండ్లకమ్మ నదిలో 2.50 లక్షల చేప పిల్లల విడుదల
- కొండమంజులూరులో కమ్యూనిటీ హాలు ప్రజలకు అంకితం
- అదే గ్రామంలో గోకులం షెడ్ ప్రారంభం
- కొణిదెనలో విద్యార్థులకు 237 సైకిళ్ల పంపిణీ

అద్దంకి (చైతన్యరథం): మత్స్యకారులకు స్థిరమైన జీవనోపాధి కల్పించడం కోసమే మీనోత్సవం ద్వారా గుండ్లకమ్మలో చేప పిల్లలను వదులుతున్నామని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ వెల్లడించారు. అద్దంకి మండలం మణికేశ్వరం గ్రామ సమీపంలోని గుండ్లకమ్మ నదిలో మంగళవారం మంత్రి గొట్టిపాటి 2.50 లక్షల చేప పిల్లలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మత్స్యకారుల ఉపాధి, సంక్షేమం కోసం గతేడాది 20 లక్షల చేప పిల్లలను వదిలామన్నారు. మత్స్యకారుల అభివృద్ధి కోసమే రాయితీతో కూడిన బోట్లు, వలలను అందిస్తున్నామని తెలిపారు. వేట నిషిద్ధ సమయంలో నూ ప్రభుత్వం ఆర్థిక సహాయం చేస్తుందన్నారు. జగన్‌రెడ్డి ఆధ్వర్యంలోని గత వైసీపీ ప్రభుత్వం



గుండ్లకమ్మ ప్రాజెక్టును నిర్వీర్యం చేసిందని మండిపడ్డారు. మత్స్యకారులకు నష్టం కలిగేలా గుండ్లకమ్మ గేట్లను విరగొట్టారు..ఇసుక దోపిడీ చేశారని ధ్వజమెత్తారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత గుండ్లకమ్మ ప్రాజెక్టుకు కొత్త గేట్లు పెట్టి 2 టీఎంసీల నీటిని నిల్వ ఉంచుతున్నామని పేర్కొ న్నారు. అదేవిధంగా మత్స్యకారుల కోసం లక్షల సంఖ్యలో చేప పిల్లలను వదులుతున్నామని చెప్పారు.

### కమ్యూనిటీ హాలు ప్రజలకు అంకితం

నియోజకవర్గంలో ఉన్న ఉన్నత పాఠశాల విద్యార్థులతో పాటు కొందరు ఇంటర్, పాలిటెక్నిక్ విద్యార్థులకు ఇప్పటివరకు 7 వేల సైకిళ్లను దాతల సహాయంతో ఉచితంగా పంపిణీ చేశా మని మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. అద్దంకి నియోజ కవర్గంలో మంగళవారం ఆయన పర్యటించారు. జే.పంగలూరు మండలం కొండమంజులూరు గ్రామంలో రూ.20 లక్షలతో నిర్మించిన కమ్యూనిటీ హాలును ప్రజలకు అంకితం చేశారు. అదే గ్రామంలో నిర్మించిన గోకులం షెడ్‌ను ప్రారంభించారు. అనంతరం బల్లికురవ మండలం కొణిదెన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 237 మంది విద్యార్థులకు సైకిళ్లను అం దజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు రాజకీయాలకు అతీతంగా తల్లికి వందనం పథకం అమలు చేస్తున్నామని వెల్లడించారు. తల్లికి వందనంతో పాటు పుస్తకా లు, బ్యాగులు సరిగా అందుతు న్నాయో లేదో చూడాల్సిన బాధ్యత పాఠశాలల ప్రధానోపాధ్యాయులదే అని స్పష్టం చేశారు. అద్దంకి పరిధిలో మరో 4000 మంది ఉన్నత పాఠశాలల విద్యార్థులకూ త్వరలోనే సైకిళ్లను అందజేస్తామని తెలిపారు.

## ముస్లిం ఉద్యోగులకు రంజాన్ వెసులుబాటు

- దీక్షల రోజుల్లో ప్రార్థనలకు గంట అనుమతి
- ఫిబ్రవరి 18 నుంచి మార్చి 19 వరకు అమలు
- సీఎంకు కృతజ్ఞతలు తెలిపిన మైనారిటీ మంత్రి ఫరూక్



అమరావతి (చైతన్యరథం): రంజాన్ పవిత్ర మాసంలో వివిధ ప్రభుత్వ కార్యాలయాలు/పాఠశాలలలో పనిచేసే ముస్లిం ఉద్యోగు లందరూ సాయంత్రం పనివేళల ముగింపు కంటే ఒక గంట సమ యం ముందుగానే ప్రార్థనల నిమిత్తం బయటకు వెళ్లేందుకు అను మతులు మంజూరు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసినట్టు న్యాయ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఫరూక్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉపాధ్యాయులు, కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ సిబ్బంది, స్వర్ణ గ్రామ, స్వర్ణ వార్డు సచివాలయాలతో పాటు అన్ని ప్రభుత్వ శాఖల్లో విధులు నిర్వహించే ముస్లిం ఉద్యోగులం దరికీ ఇది వర్తిస్తుందని పేర్కొన్నారు.

ఈ మేరకు సంబంధిత అన్ని ప్రభుత్వ శాఖల విభాగ అధిపతులకు, జిల్లాల కలెక్టర్లకు ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులకు అనుగుణంగా మార్గదర్శకాలు అమలు చేయాలని ప్రభుత్వం ఆదేశించినట్లు తెలిపారు. అత్యవసర పరిస్థి తులలో తప్ప, రంజాన్ మాసంలో ఒక గంట ముందుగా ప్రభుత్వ శాఖల్లో పనిచేసే ముస్లిం ఉద్యోగులు మతపరమైన ఆచారాలు నిర్వహించుకోవడానికి బయటకు వెళ్లేందుకు అనుమతించే నిర్ణ యంపై ముఖ్యమంత్రి చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపారు.

# రామచంద్రపురం పట్టణాభివృద్ధిలో కీలక అడుగు

- రూ.2.08 కోట్ల అభివృద్ధి పనుల ప్రారంభం
- కోటిపల్లి-ముక్తేశ్వరం రోడ్డు బ్రిడ్జి సాధనే లక్ష్యం
- కార్మిక మంత్రి వాసంశెట్టి సుభాష్ వెల్లడి



రామచంద్రపురం(చైతన్యరథం): రామచంద్రపురం పట్టణ అభివృద్ధికి మరో కీలక ముందడుగు పడింది. రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ రూ.2.08 కోట్ల వ్యయంతో నిర్మించి న సిమెంట్ రోడ్లు, సీసీ డ్రైనేజీ పనులను మంగళవారం మున్సిపల్ కమిషనర్ కె.వి.ఆర్.రాజు, డీఈ శ్రీకాంత్, కూటమి పార్టీ నాయకులు, ఆయా వార్డుల కౌన్సిలర్లు సమక్షంలో ప్రారం భించారు. 28వ వార్డులో రూ.15.55 లక్షలతో సిమెంట్ రోడ్డు, 20వ వార్డులో కేఎస్ఆర్ నగర్‌లో రూ.9.50 లక్షలతో సీసీ రోడ్డు, రూ.12.50 లక్షలతో సీసీ డ్రైనేజీ, రూ.15 లక్షలతో ప్రధాన సీసీ రోడ్డు, 19వ వార్డు కమ్మవారి సావరంలో రూ.15 లక్షలతో సిమెంట్ రోడ్డు, 13 మరియు 16వ వార్డులు శ్రీరామ్ నగర్‌లో జీసస్ ప్రేయర్ హౌస్ పక్కన రూ.16.30 లక్షలతో సీసీ రోడ్డు, అదే ప్రాంతంలో రూ.11.45 లక్షలతో సిమెంట్ రోడ్డు, 11వ వార్డులో రూ.32.48 లక్షలతో సిమెంట్ రోడ్డు, 4వ వార్డులో పాత గీతా థియేటర్ వద్ద రూ.7.74 లక్షలు, రూ.13.57 లక్షలతో సీసీ రోడ్లు, 23వ వార్డులో మోడ్రన్ కళాశాల రోడ్డుకు రూ.39.95 లక్షలతో సీసీ రోడ్డు, 28వ వార్డులో చింతపల్లి సూరన్న నగర్‌లో రూ.19 లక్షలతో సిమెంట్ రోడ్డు పనులను మంత్రి ప్రారంభించారు. పలు వార్డుల్లో మొక్క లు నాటారు. 15వ ఆర్థిక సంఘం నిధులు, జనరల్ ఫండ్స్ ద్వారా మొత్తం 12 అభివృద్ధి పనులు పూర్తి కావడంపై మంత్రి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంత్రి వాసంశెట్టి సుభాష్ మాట్లాడుతూ రామచంద్రపురం నియోజకవర్గంలో ఇప్పటివరకు సుమారు రూ.130 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టామని తెలిపారు. రానున్న పుష్కరాల దృష్ట్యా మరో రూ.130 కోట్లతో అభివృద్ధి ప్రతిపాదనలు సిద్ధం చేశామని వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం ప్రకటించిన ర్యాంకుల్లో రామచంద్రపురం నియోజకవర్గానికి 11వ స్థానం దక్కడం గర్వకారణమని ప్రశంసించారు. భవిష్యత్తులో కోటిపల్లి - ముక్తేశ్వరం రోడ్డు బ్రిడ్జి లక్ష్యంగా కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గాదంశెట్టి శ్రీదేవి, కమిషనర్ రాజు, డీఈ శ్రీకాంత్, జనసేన ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్, పట్టణ టీడీపీ అధ్యక్షులు ఉండవెల్లి శివ, గరికపాటి సూర్యనారాయణ, కొమరిన వీర్రాజు, కవలనానాజీ, దంగేటి గౌరీ శంకర్, జాస్తి విజయలక్ష్మి, బళ్ల లక్ష్మి, దొమ్మలపాటి విజయ లక్ష్మి, నారపురెడ్డి బలరాం, గడి గోవిందు, అంకం శ్రీనివాస్, కొండేపూడి సురేష్, గుణ్ణం వినోద్, శ్రీహరి పంతులు, కొండ్రెడ్డి శీను, కూటమి ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# "స్వావలంబని" పథకాన్ని ఏపీలోనూ విస్తరించండి

- మహిళా వ్యవస్థాపకులను ప్రోత్సహించండి
- లోక్‌సభలో చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ల విజ్ఞప్తి
- సానుకూలంగా స్పందించిన కేంద్రమంత్రి

చిత్తూరు/ఢిల్లీ: భారత ప్రభుత్వం ఉన్నత ఆశయంతో పైలెట్ ప్రాజెక్టుగా ప్రారంభించిన "స్వావలంబని పథకాన్ని" ఆంధ్రప్రదేశ్ లో విస్తరించి మహిళా వ్యవస్థాపకులను ప్రోత్సహించి మహిళా సాధికారతకు పెద్దపీట వేయాలని కేంద్ర నైపుణ్య అభివృద్ధి, వ్యవస్థాపక మంత్రిత్వ శాఖకు చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాద రావు విజ్ఞప్తి చేశారు.



తద్వారా స్త్రీలు స్వయం సంవృద్ధిని సాధిం చేందుకు వీలవుతుందని పేర్కొన్నారు. పార్లమెంటు శీతాకాల సమావేశాలకు హాజరైన ఆయన స్వావలంబని పథకానికి సం బంధించిన వివరాలను లిఖిత పూర్వకంగా కోరారు. దీనికి సంబంధిత శాఖ సహాయ మంత్రి జయంత్ చౌదరి తక్షణం స్పందించి లిఖిత పూర్వకంగా తమకు సమాధానం ఇచ్చారు. స్వావలంబిని అనే ఒక మహిళా వ్యవస్థాపకత కార్యక్రమాన్ని ఫిబ్రవరి, 2025లో అస్సాం, మేఘాలయ, మిజోరం, ఉత్తర ప్రదేశ్ , తెలంగాణాలకు చెందిన ఆరు ఉన్నత విద్యా సంస్థలు/విశ్వవిద్యాలయాలలో పైలెట్ ప్రాజెక్ట్‌గా ప్రారంభించిందని తెలిపా రు. మంత్రిత్వ శాఖ తన స్వయంప్రతిపత్త సంస్థలైన, నోయిడాలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ అండ్ స్మాల్ బిజినెస్ డెవలప్‌మెంట్, గువాహతిలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ ద్వారా ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తోం దన్నారు. ఈ ప్రాజెక్ట్ మహిళా విద్యార్థులలో వ్యవస్థాపక మనస్తత్వా న్ని పెంపొందించడం, వృత్తిగా వ్యవస్థాపకతను కొనసాగించడా నికి అవసరమైన మద్దతు విధానాలు, పథకాలు, వనరులు, నెట్‌వర్క్‌ల అవగాహనతో వారిని సన్నద్ధం చేయడం లక్ష్యంగా పెట్టుకుందన్నారు. అంతేకాకుండా స్వావలంబిని ప్రాజెక్ట్ కోసం లక్ష్య సమూహంలో ఉన్నత విద్యాసంస్థలు, విశ్వవిద్యాలయాల నుంచి 1200 మహిళా విద్యార్థులు ఉన్నారని చెప్పిన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు.. వారు అధిగమించిన సవాళు,, స్వయంగా వ్యాపారాలను స్థాపించడానికి ఉపయోగించిన వ్యూహా లను హైలైట్ చేస్తూ విద్యార్థులకు అవేర్‌నెస్ కల్పిస్తాయని చెప్పారు. అయితే ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కార్యక్రమాన్ని విస్తరించ డానికి ఎటువంటి ప్రతిపాదన పరిశీలనలో లేదని తెలిపారు. అయితే ఇందుకు సంబంధించి మరోసారి పరిశీలించాలని కోరారు.

# సైకిళ్లతో పర్యావరణ పరిరక్షణ..ఆరోగ్యం

- బైకులు, కార్ల బదులు వాటి వినియోగం పెరగాలి
- మంగినపూడి బీచ్‌లో సొంత ఖర్చులతో ఏర్పాటు చేస్తా
- గనులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర
- మార్కెట్ యార్డులో ఈ సైకిళ్ల పంపిణీ



మచిలీపట్నం(చైతన్యరథం): సైకిల్ వినియోగం ద్వారా పర్యా వరణాన్ని కాపాడడంతో పాటుగా..ఆరోగ్యాన్ని కూడా కాపాడుకోవ చ్చని గనులు, భూగర్భ వనరులు, ఎక్సజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. మచిలీపట్నంలోని మార్కెట్ యార్డు వద్ద డ్వాక్రా మహిళలకు ఈ సైకిళ్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. చిన్నప్పటి సైకిల్ స్మృతులను గుర్తుచేసుకున్నారు. రాష్ట్ర ప్రభు త్వం మన భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని సబ్సిడీతో ఎలక్ట్రిక్ సైకిళ్ల పంపిణీకి శ్రీకారం చుట్టింది. సైక్లింగ్ ద్వారా కలిగే ఆరోగ్య ప్రయోజనాలను అందరికీ తెలియజేస్తున్నాం. అభివృద్ధి చెందిన అనేక దేశాల్లో సైకిళ్ల వినియోగం భారీగా పెరుగుతోంది. సుమారు రూ. 35 వేల విలువైన సైకిళ్లను రూ. 24 వేలకే అందిస్తున్నారు. ప్రతినెలా కొంత మొత్తం చెల్లించుకోవడం ద్వారా మన ఆరోగ్యంతో పాటు డబ్బు కూడా వృధా కాకుండా కాపాడుకునే అవకాశం లభి స్తోంది. మంగినపూడి బీచ్‌లో 10 సైకిళ్లు కొల్లు ఫౌండేషన్ ఆధ్వ ర్యంలో ఏర్పాటు చేస్తానని ప్రకటించారు. బీచ్ చూడ్డానికి వచ్చిన వారికి సైకిళ్లు అందుబాటులో ఉంచుతామని తెలిపారు. ప్రత్యేకంగా డ్వాక్రా మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ముఖ్యమంత్రి చంద్రబాబు హ్యాపీ ఆంధ్రప్రదేశ్ కావాలని ఆశిస్తున్నారు. మనం ఆరోగ్యంగా ఉంటేనే హ్యాపీగా ఉంటాం..హ్యాపీగా ఉంటేనే ఆదాయం వస్తుంది. ఆరోగ్యం పోకుం డా చూసుకోవాల్సిన బాధ్యత మనదే. చిన్న వయసులోనే అనా రోగ్య సమస్యలు ఎదురవకుండా ఉండాలంటే వ్యాయామాన్ని నిత్య జీవనంలో అలవాటుగా చేసుకోవాలని పిలుపునిచ్చారు.

**అభివృద్ధికి ప్రతీకగా బందరును తీర్చిదిద్దుతా**

మచిలీపట్నం నియోజకవర్గంలోని ప్రతి వీధికి, ప్రతి గ్రామానికీ మంచినీటి సదుపాయం, రోడ్ల నిర్మాణం చేపట్టి అభివృద్ధికి ప్రతీక గా తీర్చిదిద్దుతానని మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. ఈ మేరకు ఉపాధి హామీ నిధుల్లో రూ. 90 లక్షలతో మంగినపూడి బీచ్ వద్ద, రూ. 60 లక్షలతో పోతేపల్లి జ్యూవెలరీ పార్కు వద్ద సీసీ రోడ్ల నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు. అనంతరం పోతేపల్లి జ్యూవె లరీ పార్కులోని పలు పరిశ్రమలు, షాపుల్లో కలియదిరిగారు. జ్యూవెలరీ తయారీ, ప్యాకింగ్, మార్కెటింగ్ గురించి అడిగి తెలుసు కున్నారు. పోతేపల్లి జ్యూవెలరీ పార్కు మన అస్తిత్వానికి నిదర్శనం. పోతేపల్లి జ్యూవెలరీ పార్కును మోడల్ పార్కుగా అభివృద్ధి చేయా ల్సిన అవసరం ఉంది. అలాంటి కళను కాపాడుకోవడంతో పాటుగా తగిన గుర్తింపు తీసుకురావడం, పారిశ్రామికవేత్తలకు సదుపా యాలు కల్పించడంపై దృష్టి పెడతానని తెలిపారు. ఆటోనగర్ ప్రాంతంలో ఓవర్ హెడ్ ట్యాంకర్ ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణరావు, డీసీఎంఎస్ చైర్మన్ బండి రామకృష్ణ, గోపు సత్యన్నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి జిల్లా కేంద్రంలో డ్రోన్ శిక్షణ కేంద్రం

- డ్రోన్ క్యాపిటల్ ఆఫ్ ఇండియా లక్ష్యంగా పనిచేయాలి
- డ్వాక్రా మహిళలను పైలెట్లుగా శిక్షణ పరిశీలించాలి
- అధికారులతో సమీక్షలో మంత్రి జనార్దన్‌రెడ్డి





అమరావతి (చైతన్యరథం): సచివాలయంలోని ఆర్ అండ్ బీ కార్యాలయంలో ఏపీ డ్రోన్ కార్పొరేషన్ పురోగతిపై పెట్టుబడులు, మౌలిక సదుపాయాల మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి సమీక్ష నిర్వహిం చారు. డ్రోన్ కార్పొరేషన్‌లో జరుగుతున్న అభివృద్ధిపై ఆరా తీశా రు. రాష్ట్రాన్ని డ్రోన్ క్యాపిటల్ ఆఫ్ ఇండియాగా తీర్చిదిద్దాలన్న సీఎం చంద్రబాబు ఆశయం మేరకు పనిచేయాలని సూచించారు. డ్రోన్ సిటీ ఏర్పాటు, టెస్టింగ్‌కు ప్రత్యేక ఎయిర్ స్పేస్ కోసం కేంద్ర ప్రభుత్వ సంస్థ డీజీసీఏ అనుమతిపై చర్చించారు. ఇప్పటికీ డ్రోన్ కార్పొరేషన్ ఏపీ ఫైబర్ నెట్‌లో భాగంగా ఉన్నందున స్వయం ప్రతిపత్తి కల్పించాలనే అంశంపైనా చర్చ జరిగింది. క్షేత్రస్థాయిలో వ్యవసాయం అనుబంధ రంగాల్లో డ్రోన్ల వినియోగం, ప్రజల్లో అవగాహనపై ఆరా తీశారు. డ్రోన్ల వినియోగానికి భారీగా డిమాం డ్ ఉన్నప్పటికీ పైలెట్ల కొరత అంశంపై చర్చించారు. ఈ వేసవిలో ప్రతి జిల్లా కేంద్రంలో డ్రోన్‌ల శిక్షణ కేంద్రం ఏర్పాటు చేయాలని సూచించారు. వచ్చే ఖరీఫ్ సీజన్‌కు పైలెట్ సన్నద్ధం అయ్యేలా ప్రణాళికలు రచించుకోవాలని సూచించారు. ఐటీఐ, పాలిటెక్నిక్ వంటి కళాశాలల్లో శిక్షణ ఇచ్చేందుకు సాంకేతిక నైపుణ్యతను ఉప యోగించుకోవాలని కోరారు. భవిష్యత్తులో పైలెట్ శిక్షణకు ఉన్న డిమాండ్, ఆవశ్యకత ఆధారంగా వృత్తి నైపుణ్య కోర్సులు రూపొం దించే అంశాలపై పరిశీలించాలని ఆదేశించారు. సీఎం ఆలోచనల మేరకు డ్వాక్రా సంఘాల మహిళలకు డ్రోన్ పైలెట్లుగా శిక్షణ అం దించే అంశాన్ని పరిశీలించాలని సూచించారు. ఈ సమీక్షలో ఏపీ డ్రోన్ కార్పొరేషన్ ఎండీ శౌర్యమాన్ పటేల్, ఏపీ డ్రోన్స్ కార్పొరేష న్ అడిషనల్ సీఈవో పి.ప్రవీణ్‌కుమార్, ఆ శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

***మంత్రిని కలిసిన సైన్స్ సిటీ సీఈవో***

నేడు సచివాలయంలోని ఆర్ అండ్ బీ శాఖ కార్యాలయంలో పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డిని ఏపీ సైన్స్ సిటీ సీఈవో కేశినేని వెంకటేశ్వర్లు మర్యాద పూర్వకంగా కలిశారు. ఏపీ సైన్స్ సిటీ ఆధ్వర్యంలో తొలిసారి రాష్ట్రంలో నిర్వహించిన కార్యక్రమం విజయవంతం కావడంపై హర్షం వ్యక్తం చేశారు. ఎంతో పారదర్శకంగా సౌత్ ఇండియా రాకెట్రీ ఛాలెంజ్ - 2026 పోటీలను నిర్వహించిన ఏపీ సైన్స్ సిటీకి సీఈవోకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రికి మోడల్ రాకెట్‌ను బహుకరించారు. రాబోయేరోజుల్లో రాష్ట్ర యువతలో అంతరిక్ష, ఏరోస్పేస్ ఇన్నోవేషన్‌ను ప్రోత్సహించి వారి ప్రతిభను వెలికితీయడమే లక్ష్యంగా ఏపీ సైన్స్ సిటీ పని చేయాలని సూచించారు. రాష్ట్రంలో ప్రతి ప్రభుత్వ పాఠశాల విద్యార్థి గ్లోబల్ స్టూడెంట్‌గా ఎదగాలన్న సీఎం చంద్రబాబు ఆలోచ నల మేరకు ఏపీ సైన్స్ సిటీ సేవలు ఉండాలని కోరారు.

# పాలకొల్లు అభివృద్ధే ప్రధాన అజెండా

- జల వనరుల మంత్రి నిమ్మల రామానాయుడు
- పట్టణంలో అభివృద్ధి పనుల పరిశీలన



పాలకొల్లు(చైతన్యరథం): నియోజకవర్గాన్ని అభివృద్ధిలో రాష్ట్రం లోనే ఆదర్శంగా నిలిపేందుకు అభివృద్ధే ప్రధాన అజెండాగా పనిచేస్తున్నానని జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయు డు అన్నారు. పాలకొల్లు పట్టణంలో రూ కోట్లతో జరుగుతున్న 27 వార్డులో క్రిస్టియన్ బరియల్ గ్రౌండ్, పాలకొల్లు ప్రభుత్వాసు పత్రిలో సుందరీకరణ, కొత్త కుళాయి చెరువు వద్ద పటిష్టత, సుందరీకరణ, ఫుట్ పాత్, బ్రాడీపేటలో తూర్పు కాపుల కళ్యాణ మండపం, డాక్టర్ అబ్దుల్ కలాం పార్కు వంటి అభివృద్ధి పనుల ను కూటమి నాయకులతో కలిసి పరిశీలించారు.

పనులు వేగవం తంగా జరిగేలా సంబంధిత శాఖ అధికారులు, ఏజెన్సీ ప్రతినిధు లతో సమీక్ష జరిపి సూచనలు చేశారు. మంత్రి రామానాయుడు మాట్లాడుతూ.. గత టీడీపీ ప్రభుత్వంలో కోట్లాది రూపాయలతో పలు అభివృద్ధి పనులు జరిగాయని, వైసీపీ ఐదేళ్లలో రూపాయి పని జరగకపోగా జరిగిన పనుల్లోనూ విధ్వంసానికి గురిచేశార న్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే అసంపూర్తిగా ఉన్న పనులను పూర్తి చేయడంతో పాటు కొత్తగా మరిన్ని అభివృద్ధి పనులకు పెద్దఎత్తున నిధులు తీసుకురావడం జరిగిందన్నారు.


అందులో భాగంగా ఏలూరు డెవలప్‌మెంట్ అథారిటీ నుంచి ఐదు కోట్లు నిధులు మంజూరు కాగా క్రిస్టియన్ బరేల్ గ్రౌండ్, ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో సుందరీకరణ పనులు, కొత్త కొళాయి చెరువు వద్ద అభివృద్ధి పనులు చేపట్టినట్టు తెలిపారు. అభివృద్ధి పనులకు నిధులు తీసుకురాడమే కాకుండా ఆ పనులు వేగవంతంగా జరిగేలా వారంవారం పరిశీలించడంతో పాటు సమీక్ష చేస్తున్నట్లు చెప్పారు. అభివృద్ధి పనుల్లో ఎటువంటి జాప్యం లేకుండా పారదర్శకంగా జరగాలన్నారు.

ఈ పర్యటనలో మున్సి పల్ కమిషనర్ విజయసారథి, ఏఎంసీ చైర్మన్ కోడి విజయ భాస్కర్, కూటమి నాయకులు పెచ్చెట్టి బాబు, గండేటి వెంకటేశ్వ రరావు, ఉన్నమట్ల కబర్ధి, బోనం చినబాబు, తులా రామలిం గేశ్వరరావు, వల్లభు శ్రీనివాస్, ముప్పిరి సత్యనారాయణ, పొట్లూరి శ్రీనివాస్, బిరుదుకోట శేఖర్, మల్లంపల్లి పకీర్‌బాబు, బీరా వెంకటరమణ, సిడగం సురేంద్ర, విన్నకోట గోపి, కోలాటి పెద్దిరాజు, తదితరులు పాల్గొన్నారు.

చైతన్యరథం

# విద్యార్థుల ఆరోగ్యం, భద్రత ముఖ్యం

**- ఆర్వో ప్లాంట్లు, మరుగుదొడ్ల అవసరం ఉంటే తెలపాలి**
**- స్త్రీశిశు సంక్షేమ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి**
**- హాస్టళ్ల వార్డెన్, హెడ్ మాస్టర్లతో వీడియో కాన్ఫరెన్స్**



శ్రీకాకుళం (చైతన్యరథం): గురుకులాలు, ఆశ్రమ పాఠశాలల్లో ఉన్న వార్డెన్, హెచ్ఎం, ఏటీడబ్ల్యూవో, డీడీ, ఐటీడీఏ పీవోలతో మంత్రి గుమ్మిడి సంధ్యారాణి మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. విద్యార్థుల ఆరోగ్యానికి అధిక ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత అన్ని హాస్టల్స్ మౌలిక సదుపాయాలు కల్పించాం. అన్ని హాస్టల్స్‌లో ఆర్వో ప్లాంట్లు సక్రమంగా పనిచేస్తున్నాయా? ఇంకా ఏమైనా అవసరమైతే తెలియజేయాలని సూచించా రు. అవసరమైన చోట్ల మరుగు దొడ్ల నిర్మాణం చేపడతాం. ఉదయం యోగా తప్పనిసరి.. సాయంత్రం వారికి ఇష్టమైన ఆటలు ఒక గంట ఆడుకోనివ్వాలని తెలిపారు. విద్యార్థుల శుభ్రత ఎంత ముఖ్యమో.. హాస్టల్ పరిసరాల పరిశుభ్రత కూడా అంతే ముఖ్యం. ఒత్తిడికి గురికాకుండా ఉత్తీర్ణత సాధించాలన్న పట్టుదలతో చదివించాలి. పరీక్షలకు ఇంకా సమయం ఉన్నందున, నిర్దిష్ట ప్రణాళికలు వేసుకోవాలి. ప్రతి సబ్జెక్టులో శతశాతం మార్కులు సాధించే లక్ష్యంతో కృషి చేయాలి. పరీక్ష భయం, మానసిక ఒత్తిడిని జయించి ఆత్మ విశ్వాసం పెంచుకోవడానికి యోగా తప్పనిసరి. ప్రతి నెలా విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు తప్పనిసరిగా చేయాలి.. ఎక్కడెక్కడ ఆర్వో ప్లాంట్లు, మరుగు దొడ్లు లేవో వాటిని గుర్తించి, వాటి అవసరాలను స్పష్టంగా నమోదు చేసి అధికారులకు తక్షణమే తెలియ చేయాలని ఆదేశించారు. విద్యార్థుల ఆరోగ్యం, భద్రత, పరిశుభ్రతకు అత్యున్నత ప్రాధాన్యత ఇవ్వాలని, సంక్షేమ పాఠశాలల్లో దుప్పట్లు, ప్లేట్లు, పుస్తకాలు, మౌలిక సదుపాయాల్లో ఎలాంటి లోటుపాట్లు ఉండకూడదని స్పష్టం చేశారు.

# సంక్షేమ అధికారులు నిబద్ధతతో పనిచేయాలి

**● మెనూ అమలులో లోటుపాట్లు ఉండకూడదు**
**● హాస్టళ్ల వార్డెన్లకు మంత్రి సవిత ఆదేశం**




గుంటూరు(చైతన్యరథం): వెనుకబడిన తరగతుల సంక్షేమ వసతి గృహాల్లోని విద్యార్థులకు నాణ్యమైన విద్యా, భోజన, వసతి సౌకర్యాలు కల్పించేలా సంక్షేమ శాఖ అధికారులు నిబద్ధతతో బాధ్యతగా విధులు నిర్వహించాలని రాష్ట్ర వెనుకబడిన తరగతుల, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత జౌళి శాఖ మంత్రి సవిత ఆదేశించారు. మంగళవారం స్థానిక గుంటూరు వైద్య కళాశాల ఎదుట ఉన్న ఏపీఎన్జీవో కల్యాణ మండపంలో రాష్ట్ర వెనుకబడిన తరగతులు, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత జౌళి శాఖ మంత్రి సవిత, వెనుకబడిన తరగతుల శాఖ డైరెక్టర్ మల్లికార్జున, ఎక్స్ అఫిషియో సెక్రటరీ సత్యన్నారాయణ, ప్రాంతీయ జిల్లాల బీసీ సంక్షేమ అధికారులు, సహాయ బీసీ సంక్షేమ అధికారులు, వసతి గృహా సంక్షేమ అధికారులతో సమీక్ష నిర్వహించారు. జ్యోతి రావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించా రు. వసతిగృహాల నిర్వహణ, టెన్త్ పరీక్షల్లో అత్యుత్తమ ఫలితాల సాధనపై ప్రాంతీయ జిల్లాలైన గుంటూరు, పల్నాడు, బాపట్ల, ఎన్టీఆర్, కృష్ణా, ఏలూరు, వెస్ట్ గోదావరి, ప్రకాశం, మార్కాపు రం, ఎస్పీఎస్ఆర్ నెల్లూరు జిల్లాల వసతిగృహ సంక్షేమ అధికా రులతో జిల్లాల వారీగా, వసతిగృహాల వారీగా సమీక్ష నిర్వహిం చారు. వసతిగృహాల్లో డైట్ మెనూ అమలు, మంచినీటి సరఫరా, వార్డెన్ల పనితీరును సమీక్షించారు. విధుల్లో నిర్లక్ష్యం వహించే అధికారులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రాష్ట్రం లో ఆర్థిక ఇబ్బందులు ఉన్నా గత ప్రభుత్వంలో ఉన్న రూ.110 కోట్ల డైట్‌చార్జీల బకాయిలు చెల్లించడంతో పాటు ఇప్పటివరకు అన్ని వసతిగృహాల డైట్ చార్జీలను పెండింగ్ లేకుండా చెల్లించ డం జరుగుతుందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 397 వసతి గృహాలకు రూ.13.10 కోట్లతో, జిల్లాలోని మినరల్ ఫండ్స్ దాదాపు రూ.30 కోట్లతో మౌలిక సౌకర్యాలు, మరమ్మతులు చేయటం జరిగిందన్నారు. మరిన్ని మౌలిక సౌకర్యాల కోసం ఎస్ఎఎస్సిఐ నిధులు రూ.20 కోట్లు కేటాయించడం జరిగింద న్నారు. విద్యుత్ అంతరాయం లేకుండా రూ.20 కోట్లతో యూపీఎస్‌లు, సురక్షితమైన తాగునీరు కోసం రూ.15 కోట్లతో ఆర్వో ప్లాంట్లు, రూ.6 కోట్లతో దోమల నివారణకు మస్కిటో ప్రూఫింగ్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామ న్నారు. స్వచ్ఛభారత్ నిధులతో 971 మరుగుదొడ్ల నిర్మాణాన్ని ప్రారంభించామని, వచ్చే విద్యా సంవత్సరం నాటికి నూరుశాతం వాటి అందుబా టులోకి తీసుకురానున్నామ న్నారు. కిచెన్లలో రూ.20 కోట్లతో వంట సామగ్రిని సమకూర్చడం జరిగిందని, భద్రత కోసం సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. అనంతరం బీసీ సంక్షేమ శాఖ మినిస్ట్రీయల్ సర్వీసెస్ అసోసియేషన్ క్యాలెం డర్‌ను మంత్రి ఆవిష్కరించారు. ఈ సమావేశంలో ఎంజేపీ స్కూల్ కార్యదర్శి మాధవీలత, జాయింట్ డైరెక్టర్లు శ్రీధర్‌రెడ్డి, రాజు, గుంటూరు జిల్లా బీసీ సంక్షేమ అధికారి మయూరి పాల్గొన్నారు.

# వైసీపీ నాయకుడి అండతో భూమి కబ్జా

**● స్థలం కబ్జా..ఇంటి నుంచి గెంటివేత**
**● ప్రజావినతుల్లో బాధితుల ఆవేదన**
**● ప్రజావినతుల్లో న్యాయం చేయాలని అర్జీలు**

మంగళగిరి(చైతన్యరథం): టీడీపీ కేంద్ర కార్యాలయంలో మంగళవారం ప్రజావినతుల కార్యక్రమంలో పొలిట్‌బ్యూరో మెంబర్ రెడ్డి సుబ్రమణ్యం, ఏపీ బొందిలి వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ డి.విక్రమ్‌సింగ్ అర్జీలు స్వీకరించారు. మార్కా పురానికి చెందిన నండూరి రాజేశ్వరి తన సమ్యను వివరిస్తూ తన తండ్రి ద్వారా 16/10/1979న పుల్లలచెరువు మండలం రాచకొం డ మజరా వెంకటరెడ్డిపల్లె గ్రామ పరిధిలోని సర్వే నెం.77లో 4.04 ఎకరాలు, సర్వే నెం.514లో 5.84 ఎకరాలు, మొత్తం 9.88 ఎకరాల భూమి పసుపు కుంకుమ కింద రిజిస్టర్ వీలునా మా ద్వారా సంక్రమించింది. వెంకటరెడ్డిపల్లె గ్రామానికి చెందిన ఉడుముల పుల్లారెడ్డి, ఆయన కుమారుడు వైసీపీ మండల కన్వీనర్‌గా పనిచేసిన ఉడుముల శ్రీనివాసరెడ్డి తమకున్న రాజకీయ బలంతో అధికారులపై ఒత్తిడి తెచ్చి తన భూమిని కాజేయాలని చూస్తున్నారు. ఇందులో 8.00 ఎకరాలు విక్రయించగా, మిగిలిన 1.88 ఎకరాలు తమ పేరుపైనే ఉంది. కానీ ఉడుముల పుల్లారెడ్డి అనే వ్యక్తి రాజకీయ బలంతో అధికారులను మభ్యపెట్టి తనకు చెందిన 1.88 ఎకరాలను కూడా కలిపి మొత్తం 9.88 ఎకరాలను అక్రమంగా తన పేరు మీద ఆన్‌లైన్ చేయించుకున్నారు. గతంలో అదే 1.88 ఎకరాలకు అధికారులు తనకు పాస్‌బుక్ ఇచ్చి మళ్లీ వైసీపీ నేతల ఒత్తిడితో మొత్తం 9.88 ఎకరాలను పుల్లారెడ్డికి కట్టబె ట్టారు. ఈ విషయంపై తహసీల్దారు, ఆర్డీవోలకు ఎన్నిసార్లు ఫిర్యా దు చేసినా ఎలాంటి న్యాయం జరగలేదు. వారిపై చర్యలు తీసు కుని భూమి సమస్యను పరిష్కరించాలని కోరారు.

### స్థలం కబ్జా..ఇంటి నుంచి గెంటివేత

కాకినాడ జిల్లా పెదపూడి మండలం కరకుదురు గ్రామానికి చెందిన దుర్గ గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. తమ గ్రామం లోని సర్వే నెం.240/2, ప్లాట్ నెం.29లో 1996లో ప్రభుత్వం మంజూరు చేసిన స్థలాన్ని 2007లో కొనుగోలు చేశాను. అప్పు చేసి డాబా ఇల్లు కట్టుకుని 16 ఏళ్లుగా నివసిస్తున్నారు. ఇంటి పన్ను, కరెంటు బిల్లులు కూడా తన పేరునే ఉన్నాయి. అయితే వైసీపీ నేత అయిన తన తల్లి పడగ మంగాయమ్మ తన రాజకీయ బలంతో పంచాయతీ బిల్ కలెక్టర్ ముప్పిడి అప్పలరాజుతో కుమ్మక్కై, రికార్డులను అక్రమంగా తన పేరు మీదకు మార్చుకున్నారు. నాలుగేళ్ల క్రితం మంగాయమ్మ తన అనుచరులతో కలిసి తన కుటుంబంపై దాడి చేసి కట్టుబట్టలతో తమను ఇంటి నుండి





గెంటేశారు. ఆ సమయంలో ఇంట్లో ఉన్న రూ. 70,000 నగదు, రెండు జతల బంగారు బుట్టలు, గొలుసులు, వెండి వస్తువులతో పాటు ఏసీ, ఫ్రిజ్, టీవీ వంటి లక్షల విలువైన గృహోపకరణాలను కాజేశారు. నాలుగేళ్లుగా జిల్లా కలెక్టర్, ఎస్పీ చుట్టూ తిరుగుతు న్నా.. వైసీపీ నేత ఒత్తిడి వల్ల పోలీసులు, రెవెన్యూ అధికారులు న్యాయం చేయలేదు. వారిపై చర్యలు తీసుకోని తమ సమస్యను పరిష్కరించాలని కోరారు.

### భూమిని మరొకరి పేరుపైకి మార్చారు

అన్నమయ్య జిల్లా బి.కొత్తకోట మండలం బయ్యప్పగారిపల్లి గ్రామానికి చెందిన కృష్ణప్ప గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. తమ తండ్రి కదిరయ్య టలేట్‌ఊ గతంలో వీఆర్‌ఏగా సేవలు అందించారు. ఆయన సేవలను గుర్తించి ప్రభుత్వం 1987లో సర్వే నెం.89-1 (1.14 ఎకరాలు), 849-4 (1.70 ఎకరాలు) మొత్తం 2.84 ఎకరాల భూమిని పట్టాగా మంజూరు చేసింది. 2012లో తండ్రి మరణానంతరం ఆ భూమిని సాగు చేసుకుంటూ వారసత్వంగా తన పేరు మీదకు మార్చుకోవాలని అధికారులను కోరగా.. ఆ భూమిని అక్రమంగా కె.పార్వతమ్మ అనే వ్యక్తి పేరు మీదకు మార్చినట్లు రెవెన్యూ అధికారులు సమాధానం ఇచ్చారు. జిల్లా కలెక్టర్ ఆదేశించినా తహసీల్దారు బావాజాన్, వీఆర్వో రవి, వీఆర్ఏలు అక్రమార్కులతో కుమ్మక్కై భూమిని పరిశీలించడం లేదు. వారిపై చర్యలు తీసుకుని తమ భూమి సమస్యను పరిష్క రించాలని కోరాడు.

పొట్టి శ్రీరాములు నెల్లూరు ఉదయగిరి మండలం గడ్డంవారి పల్లి గ్రామానికి చెందిన దారపనేని చెన్నయ్య గ్రీవెన్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. తమ గ్రామ పరిధిలో సర్వే నెం.7-3రులో గల 4.51 ఎకరాల వ్యవసాయ భూమి ఉంది. గ్రామంలో నివాసం కూడా లేని అడుసుమల్లి అక్కమ్మ అను వారి పేరు అక్రమంగా 1బీ అడంగల్‌లో నమోదు చేశారు. వారిపై చర్యలు తీసుకుని సమస్య ను పరిష్కరించాలని కోరాడు.

మార్కాపురం జిల్లా ఇడుపూరు గ్రామానికి చెందిన దుగ్గెంపూడి చిన్న అల్లూరయ్య గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. తమ గ్రామ పరిధిలోని సర్వే నెం.137లో గల 3.47 ఎకరాల వ్యవసాయ భూమి పూర్వీకుల ద్వారా సంక్రమించింది. అయితే ఈ భూమిని అదే గ్రామానికి చెందిన తాంద్ర వెంకటేశ్వర్లు అనే వ్యక్తి అక్రమంగా తన పేరుమీద ఆన్‌లైన్ చేయించుకున్నారు. సమస్య ను పరిష్కరించాలని కోరారు.

### దస్తావేజులు రద్దు చేయాలని ఒత్తిడి చేస్తున్నారు

పల్నాడు జిల్లా మాచర్లకు చెందిన వెంకటేశ్వర్లు గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. తమ గ్రామంలో గ్రామం సర్వే నెం.1073/ 1ఏ1/1లో యా.0.87 సెంట్ల భూమి తమ కుటుంబానికి ఉంది. ఈ భూమి దస్తావేజు నెం.3/1991 ద్వారా తమ పూర్వీకురాలైన పాలకుర్తి రావమ్మ నుంచి తమకు సంక్రమించింది. ఈ భూమిలో య.0.05 సెంట్ల స్థలాన్ని 17-12-2025న చట్టబద్ధంగా విక్ర యించాం. అయితే దీనికి సంబంధం లేని వ్యక్తి చింత రత్నకుమార్ మాచర్ల కోర్టులో ఓఎస్ నెం:439/2025గా తప్పుడు దావా వేశా రు. ఈ కేసు ప్రస్తుతం విచారణలో ఉంది. ఇలాంటి పరిస్థి తుల్లో మాచర్ల సబ్ రిజిస్ట్రార్ దస్తావేజులు రద్దు చేయాలంటూ పోలీసుల ద్వారా తమపై అక్రమ ఒత్తిడి తెస్తున్నారు. రిజిస్ట్రేషన్ సమయంలో తీసుకోవలసిన ఫీజుకు మించి రూ.50 వేలు అక్ర మంగా వసూలు చేశారు. కూలీ పనులు చేసుకునే తమను భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. వారిపై చర్యలు తీసుకుని తమ సమస్యను పరిష్కరిం చాలని కోరాడు.

చైతన్యరథం

# త్వరితగతిన ఎంఎస్‌ఎంఈ యూనిట్ల ప్రారంభం

**అవసరమైన చర్యలు చేపట్టాలి: మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ఆదేశం**



అమరావతి(చైతన్యరథం): ఎంఎస్‌ఎంఈ యూనిట్ల స్థాపనకు అవసరమైన అనుమతులను సరళీకృతం చేసి ప్రాజెక్టులు త్వరిత గతిన ప్రారంభించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని, తద్వారా ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌ను మరింత మెరుగు పరచాలని సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన, ప్రవాసాంధ్రుల సాధికారత, సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అధికారులు ఆదేశించారు. 'ఒక కుటుంబం-ఒక పారిశ్రామికవేత్త' కార్యక్రమంలో భాగంగా పరిశ్రమలు, సెర్ప్, ఏపీఐఐసీ, ఏపీఎంఎస్‌ఎంఈ అభివృద్ధి సంస్థ లతో మంత్రి ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సమావే శంలో 'ఒక కుటుంబం- ఒక పారిశ్రామికవేత్త' కార్యక్రమం అమలులో భాగంగా ఎంఎస్‌ఎంఈ, సెర్ప్, పరిశ్రమలు, ఏపీఐఐ సీ శాఖలు సమన్వయంతో పనిచేయాలని కోరారు. ఎంఎస్ ఎంఈ రంగ అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పనపై ప్రధానంగా చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఎంఎస్‌ఎంఈ యూనిట్లను తక్కువ కాలంలో కార్యరూపంలోకి తీసుకురావడానికి సంబంధిత శాఖలు స్పష్టమైన, సమగ్ర కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేయాలని అధికారులను కోరారు. స్వయం సహాయక సంఘాల నిర్వహ ణలో ఉన్న ఆదాయ సృష్టి కార్యక్రమాలను సూక్ష్మ పరిశ్రమలుగా అభివృద్ధి చేయాలని, ఇందుకోసం అవసరమైన నైపుణ్య శిక్షణ, మెంటరింగ్, లాభదాయక పారిశ్రామిక అవకాశాల గుర్తింపుపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని చెప్పారు. ఎన్‌ఆర్‌ఎల్‌ఎం వంటి కేంద్ర, రాష్ట్ర పథకాలను సమన్వయం చేస్తూ ఎస్‌హెచ్‌జీ ఆధా రిత పరిశ్రమలను బలోపేతం చేయాలని, శిక్షణతో పాటు అవస రమైన మౌలిక సదుపాయాలను కల్పించాలని సూచించారు. ఉత్పత్తుల డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకుని అనుకూల ప్రాంతా ల్లో ఫ్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్‌లు, సంబంధిత మౌలిక వసతులను అభివృద్ధి చేయడానికి సెర్ప్‌తో సమన్వయంతో పనిచేయాలని సూచించారు. జక్కంపూడిలోని ఫ్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్‌లో ప్రాంగణాలను లీజు ప్రాతిపదికన స్వయం సహాయక సంఘాల కు కేటాయించి సూక్ష్మ పరిశ్రమల స్థాపనకు అవసరమైన సహకారం అందించాలని కోరారు. ఈ సమీక్షలో పరిశ్రమలు, వాణిజ్య శాఖ కార్యదర్శి ఎన్.యువరాజ్, సెర్ప్ కార్యదర్శి, సీఈఓ వాకాటి కరుణ, ఏపీఐఐసీ వైస్ చైర్మన్, ఎండీ అభిషిక్త్ కిషోర్, ఎంఎస్‌ఎంఈ అభివృద్ధి సంస్థ సీఈఓ విశ్వ మనోహరన్ తదితర అధికారులు పాల్గొన్నారు.

# ఆర్టీసీలో 7,673 పోస్టుల భర్తీకి చర్యలు

**- ప్రభుత్వ అనుమతి కోసం ప్రతిపాదనలు**

**- 7,514 మంది ఉద్యోగులకు ప్రమోషన్లు**

**- అధికారులతో మంత్రి మండిపల్లి సమీక్ష**



అమరావతి (చైతన్యరథం): రవాణా మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి మంగళవారం సచివాలయంలోని తన ఛాంబర్‌లో ఆర్టీసీపై సమగ్ర సమీక్ష నిర్వహించారు. ఉద్యోగుల ప్రమోషన్లు, నియామకాలు, బకాయిల చెల్లింపులు, వైద్య కారణాలతో రిటైర్ అయిన ఉద్యోగుల సమస్యలు, కారుణ్య నియామకాలు, సీనియారి టీ జాబితాలు, కోర్టు కేసుల స్థితిగతులపై చర్చించారు. 2025-26 డీపీసీ కింద అర్హులైన 7,514 మంది ఉద్యోగులకు ప్రమోషన్ల ప్రక్రియ కొనసాగుతోందని, 20-02-2026లోపు ఎంప్యానెల్ పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు అధికారులు మంత్రికి వివరించారు. లెవెల్స్ 3, 4, 5/ఈఈ/ సీనియారిటీ జాబితాల ఆధారంగా ఖాజలు నిర్వహించేందుకు ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపినట్లు తెలిపారు.

**నియామకాలు- ఖాళీల భర్తీపై చర్చ**

వివిధ విభాగాల్లో 7,673 పోస్టుల భర్తీకి ప్రభుత్వ అనుమతి కోరనున్నట్లు అధికారులు మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. 2026, 2027, 2028 సంవత్సరాల్లో పెద్ద సంఖ్యలో ఉద్యోగులు రిటైర్ కానున్నారని వివరించారు. ఆర్టీసీలో 7,673 పోస్టుల భర్తీకి ప్రతిపాదించారు. డ్రైవర్లు, కండక్టర్లు, మెకానిక్‌లు తదితర పోస్టు లకు ప్రాధాన్యతతో భర్తీ చేయాలని మంత్రి సూచించారు.

**వైద్య కారణాలతో రిటైర్ అయిన ఉద్యోగుల అంశం**

01-01-2020 నుంచి వైద్య కారణాలతో 682 మంది ఉద్యోగులు రిటైర్ అయినట్లు అధికారులు తెలిపారు. వీరిలో 36 మందికి ప్రత్యామ్నాయ ఉద్యోగం, మిగిలిన 646 మందికి ఆర్థిక పరిహారం చెల్లించాల్సి ఉందని వివరించారు. ఒక్కో ఉద్యోగికి రూ.15 లక్షల చొప్పున మొత్తం ఆర్థిక భారం రూ.96.90 కోట్లుగా అంచనా వేశారు. ఉమ్మడి కడప ప్రాంతంలో కండక్టర్ ఖాళీలు లేకపోవడంతో 191 కారుణ్య నియామక దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నాయని తెలిపారు. 28-09-2023, 29-09-2023 తేదీల్లో సర్టిఫికేట్ వెరిఫికేషన్ పూర్తైనా ఇప్పటివరకు నియామకాలు జరగలేదని, ఆర్టీసీ పదేపదే ఫాలోఅప్ చేసినా కలెక్టర్ కార్యాలయం నుంచి స్పష్టమైన స్పందన రాలేదని అధికారులు మంత్రికి వివరిం చారు. కడప ప్రాంతానికి చెందిన 80 మంది కండక్టర్లు ఇతర రీజియన్లలో పనిచేస్తున్నారని తెలిపారు.

**సీనియారిటీ జాబితాలు, కోర్టు కేసులపై సమీక్ష**

వివిధ కేడర్ల సీనియారిటీ జాబితాల పునఃపరిశీలనకు 30-01-2026న మెమో జారీ చేసినట్లు తెలిపారు. హైకోర్టు ఉత్తర్వు లు, ప్రభుత్వ మెమోల ప్రకారం సీనియారిటీ జాబితాల సమీక్ష జరుగుతుందని, 2016 తర్వాతి ప్రమోషన్ ఫైళ్లు ఏపీఎస్‌ఆర్టీసీ వద్ద, 2016కు ముందు రికార్డులు టీజీఎస్‌ఆర్టీసీ వద్ద ఉన్నా యని పేర్కొన్నారు. అన్ని రికార్డులు సమీకరించడానికి కనీసం 45 రోజులు అవసరమని తెలిపారు. రవాణా శాఖకు సంబంధించిన 88 కాంటెంప్ట్ కేసులు పెండింగ్‌లో ఉండగా వాటిలో 23 కేసుల్లో ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ప్రతివాదిగా ఉన్నారని, న్యాయ శాఖ నిశితంగా పర్యవేక్షిస్తోందని తెలిపారు.

# వైద్యమిత్రలు, ఇతర ఉద్యోగుల సేవలు కొనసాగించాలి

**- జీతభత్యాల చెల్లింపుల్లోనూ మార్పులు ఉండకూడదు**

**- బిడ్డర్లకు వైద్య ఆరోగ్య శాఖ అధికారుల స్పష్టీకరణ**

**- ఎన్టీఆర్ వైద్య సేవా ట్రస్ట్‌పై సమావేశం**




అమరావతి(చైతన్యరథం): ఎన్టీఆర్ వైద్య సేవా ట్రస్టు ఆధ్వ ర్యంలో పనిచేస్తున్న వైద్య మిత్రలు, ఇతర ఉద్యోగుల సేవలను యధావిదిగా కొనసాగించాలని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ బిడ్డర్లకు స్పష్టంచేసింది. ప్రస్తుతం వీరికి ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్టు చెల్లిస్తు న్న విధంగానే జీత, భత్యాలు కూడా ఉండాలని తేల్చిచెప్పింది. ముఖ్యమంత్రి చంద్రబాబు 'యూనివర్శల్ హెల్త్' పథకం అమ లుపై జారీచేసిన ఆదేశాలు అనుసరించి ఎన్టీఆర్ వైద్య సేవా ట్రస్టు తరపున రాష్ట్ర వైద్య సేవలు, మౌలిక సదుపాయాల అభివృ ద్ధి సంస్థ గత ఏడాది డిసెంబరు 8న టెండర్లు పిలిచింది. ఇందుకు అనుగుణంగా కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలు, ప్రైవేటు బీమా కంపెనీల వారు కోరిన అదనపు సమాచారాన్ని అధికారా లు అందజేశారు. ఈ క్రమంలోనే చివరి ప్రీ-బిడ్ సమావేశం ఏపీఎస్‌ఎంఐడీసీ కార్యాలయంలో మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా ఏపీఎస్‌ఎంఐడీసీ మేనేజింగ్ డైరెక్టర్ వీరపాండి యన్, ఎన్టీఆర్ వైద్య సేవా ట్రస్టు సీఈఓ దినేష్‌కుమార్ మాట్లాడుతూ ట్రస్టు తరపున పనిచేసే వారందరి సేవలను యథావిధిగా టెండర్ల ద్వారా ఎంపికయ్యే బీమా కంపెనీల వారు కొనసాగించాలని, ఇది ప్రభుత్వ విధానపరమైన నిర్ణయమని స్పష్టంచేశారు. ఇప్పటివరకు 1.42 కోట్ల కుటుంబాల వారికి మాత్రమే ఉన్న ఉచిత వైద్యసౌకర్యాన్ని రాష్ట్రంలోని ప్రతి కుటుం బానికి కొనసాగించాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. తద్వారా రాష్ట్రంలో ఉన్న 1.62(EHS, working journalists kakunda) కోట్ల కుటుంబాల వారికి బీమా సౌకర్యాన్ని అందుబాటులోకి తీసుకువస్తున్నామని తెలిపా రు. ప్రస్తుతం రాష్ట్ర ప్రజలకు అందుబాటులో ఉన్న 3,257 ప్రొసీజర్ల ద్వారా వైద్య సేవలను కొనసాగించాల్సి ఉంటుందని బీమా కంపెనీల వారికి అధికారులు స్పష్టంచేశారు. ఈ నెలాఖ రులోగా టెండర్ల ప్రక్రియ పూర్తవుతుందని అధికారులు భావిస్తున్నారు.

# విజ్జేశ్వరంలో పల్లెపండుగతో అభివృద్ధి పనులు

**- నిడదవోలు సర్వతోముఖాభివృద్ధే ధ్యేయం**

**- పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్**



నిడదవోలు(చైతన్యరథం): నిడదవోలు నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శవంతంగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని పర్యాటక మంత్రి కందుల దుర్గేష్ స్పష్టం చేశారు. మంగళవారం ఆయన విజ్జేశ్వరం గ్రామంలో విస్తృతంగా పర్యటించి అక్కడ జరుగు తున్న పలు అభివృద్ధి పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న డొంక రోడ్లను నిర్మించి తమ కలను నిజం చేసినందుకు గ్రామస్థులు కృతజ్ఞతలు తెలిపారు. మంత్రి దుర్గేష్ స్వయంగా డొంక రోడ్లపై కాలినడకన పర్యటించి పనుల నాణ్యత ను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు సమర్థ పరిపాలన, ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ సహకారంతో విజ్జేశ్వరంలో రికార్డు స్థాయిలో అభివృద్ధి పనులు చేపట్టామని తెలిపారు. స్థానికంగా పల్లె పండుగ 1.0 కింద రూ.15 లక్షలతో సీసీ రోడ్డు, రూ.25 లక్షలతో డ్రైన్ల నిర్మాణం పూర్తి చేశామన్నారు. ప్రస్తుతం ఎస్సీ కాలనీలో రూ.14 లక్షలు, బీసీ కాలనీలో రూ.6 లక్షలతో సీసీ రోడ్ల పనులు జరుగుతు న్నాయని వెల్లడించారు. గడిచిన 18 నెలల్లోనే రూ.60 లక్షలకు పైగా వ్యయంతో విజ్జేశ్వరంలో అభివృద్ధి పనులు చేపట్టామని వివరించా రు. 2019-24 మధ్య కాలంలో గత ప్రభుత్వం రోడ్ల మీద తట్టెడు మట్టి కూడా వేయ లేదని విమర్శించారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ కూటమి ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం నిడదవోలు నియోజకవర్గానికి శాస్కి స్కీమ్ కింద రూ.29 కోట్లు, ఆర్ అండ్ బీ ద్వారా రూ.31కోట్లు మంజూరు చేయించి అభివృద్ధి పనులు పరుగులు పెట్టిస్తోందని తెలిపారు. దశాబ్దాల కాలంగా ఎదురుచూస్తున్న డొంక రోడ్లను పూర్తి చేసి ప్రజల కలను నిజం చేయడం ఎంతో తృప్తినిచ్చిందని తెలిపారు.

**ఆపదలో అభయహస్తం..పేదల పాలిట వరం**

నిడదవోలు క్యాంపు కార్యాలయంలో రూ.25.16 లక్షల విలు వైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు, ఎల్వోసీలను మంత్రి కందుల దుర్గేష్ లబ్ధిదారులకు అందజేశారు. నిడదవోలు నియోజక వర్గంలో ఇప్పటివరకు 607 మందికి రూ.4.56 కోట్ల లబ్ధి చేకూర్చామని తెలిపారు.

# భక్తులతో మమేకమైన టీటీడీ చైర్మన్

**- టీటీడీ సౌకర్యాలపై అభిప్రాయ సేకరణ**

**- వసతులు బాగున్నాయని భక్తుల సంతృప్తి**

**- శ్రీవారి సేవకులతో అన్న ప్రసాదాల వడ్డన**

**- ఐఓసీఎల్ గ్యాస్ ప్లాంటు పనుల తనిఖీ**



తిరుపతి (చైతన్యరథం): టీటీడీ చైర్మన్ బీ.ఆర్.నాయుడు వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన భక్తులతో మమేకమై టీటీడీ కల్పిస్తున్న సౌక ర్యాలపై స్వయంగా అభిప్రాయాలు అడిగి తెలుసుకున్నారు. మంగళవారం ఉదయం ఆయన తిరుమలలోని సుదర్శన్ సత్రాన్ని తనిఖీ చేసి గదుల్లో వాటర్ లీకేజీని అరికట్టాలని ఆదేశించారు. ఈ భవనాన్ని ఆధునికీకరణ లేదా పునర్నిర్మాణం చేసే విధంగా అధికా రులతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. ఈ సంద ర్భంగా సుదర్శన్ సత్రం వద్ద ఉన్న ఫుడ్ కౌంటర్‌లో శ్రీవారి సేవకులతో కలిసి భక్తులకు అన్న ప్రసాదాలు వడ్డించారు. అన్న ప్రసాదా ల రుచి, నాణ్యత గురించి ఏ విధంగా ఉందని అడగ్గా భక్తులు సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం ఆయన భక్తులతో కలిసి పక్కనే ఉన్న టీ దుకాణంలో టీ తాగారు. అంతకు ముందు చైర్మన్ తిరుమలలోని కాకులమానుతిప్ప వద్ద నూతనంగా నిర్మిస్తున్న ఐఓసీఎల్ గ్యాస్ ప్లాంటును తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ 5 నెలల ముందు తిరుమలలో ఐఓసీఎల్ ప్లాంటుకు శంకుస్థాపన చేశామని చెప్పారు. మార్చి నెలలో నిర్మాణం పూర్తి చేసి మే నెల నుంచి ఈ ప్లాంటు ద్వారా కార్యాకలాపాలు ప్రారంభిస్తామని చెప్పారు. ఈ ప్లాంటును రోజుకు 40 టన్నుల బయోగ్యాస్ ఉత్పత్తి సామర్థ్యంతో నిర్మిస్తున్న ట్లు చెప్పారు. ఈ ప్రాజెక్టు ద్వారా టీటీడీకి సంవత్సరానికి 1.52 కోట్లు ఆదా అవుతుందని, అంతేకాకుండా చెత్తను పునర్వినియోగించడంతో తిరుమల డంపింగ్ యార్డులో చెత్త పేరుకుపోకుండా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈవోలు సోమన్నా రాయణ, భాస్కర్, వీజీవో సురేంద్ర, హెల్త్ ఆఫీసర్ మధుసూదన్, ఇతర అధికారులు పాల్గొన్నారు.



# ప్రాణ రక్షణ... తానా శిక్షణ

## తానా న్యూయార్క్ చాప్టర్ నిర్వహణలో సీపీఆర్, ఏఈడీ సర్టిఫికేషన్ ట్రైనింగ్ ప్రోగ్రాం విజయవంతం

న్యూయార్క్: తెలుగు అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా (తానా) న్యూయార్క్ టీమ్ ఆధ్వర్యంలో న్యూయార్క్‌లోని అసమై హిందూ దేవాలయంలో నిర్వహించిన సీపీఆర్, ఏఈడీ సర్టిఫికేషన్ ట్రైనింగ్ ప్రోగ్రాం విజయవంతమైంది. అత్యవసర పరిస్థితుల్లో సమయోచితంగా స్పందించి ప్రజల ప్రాణాలను కాపాడే నైపుణ్యాలను నేర్పించాలనే లక్ష్యంతో నిర్వహించిన శిక్షణకు స్థానిక తెలుగు కుటుంబాల నుంచి విశేష స్పందన లభించింది. మొత్తం 30 మందికి ప్రామాణిక శిక్షణ ఇచ్చి వారికి పరీక్ష జరిపి... అమెరికన్ హార్ట్ అసోసియేషన్ (ఆహా) నుంచి రెండు సంవత్సరాల సర్టిఫికెట్ అందజేశారు. ఈ శిక్షణలో పాల్గొనడం ద్వారా తమలో అవగాహన, ఆత్మవిశ్వాసం, సేవాభావం మరింత పెరిగాయని పలువురు సంతోషం వ్యక్తం చేశారు. తానా అధ్యక్షుడు నరేన్ కొడాలి ప్రేరణాత్మక నాయకత్వంలో, తానా హెల్త్ సర్వీసెస్ కో-ఆర్డినేటర్ మాధురి యెలూరి పర్యవేక్షణలో, ట్రెజరర్ రాజా కసుకుర్తి సహాయ సహకారాలతో, న్యూయార్క్ రీజినల్ కో-ఆర్డినేటర్ శ్రీనివాస్ భర్తవరపు సమర్థవంతమైన సమన్వయంతో శిక్షణ సంపూర్ణమైంది.

ప్రోగ్రామ్ కో-ఆర్డినేటర్లుగా ప్రసాద్ కోయి, సుచరిత అనంతనేని, రజిత కల్లూరి, జితేంద్ర యార్లగడ్డ, దిలీప్ ముసునూరు, శ్రీనివాస్ నాదెళ్ల సమర్థవంతమైన నిర్వహణలో భాగస్వాములయ్యారు. తానా న్యూయార్క్ టీమ్ సభ్యులు రాజేష్ కడియాల, కలీమ్ మహమ్మద్, ప్రదీప్ అరవేటి అమూల్యమైన సేవలు అందించారు.



ఈ శిక్షణ విజయవంతమవ్వడంలో కీలకంగా నిలిచిన యువ వాలంటీర్లు ఆశ్రిత కోయి, శరణ్ సాయి భర్తవరపు, గీతిక చల్లా, విష్ణు సాయి ఆశ్రిత్ రాచకుంట, సుధీక్ష ముసునూరు, సుహాస్ ముసునూరు, సమన్విత మిన్నెకంటిలకు తానా న్యూయార్క్ టీమ్ తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ముఖ్య సహకారం అందించిన జేవియర్ యూనివర్సిటీ స్కూల్ ఆఫ్ మెడిసిన్ యాజమాన్యానికి తానా న్యూయార్క్ టీమ్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపింది. న్యూయార్క్‌లోని స్థానిక సంస్థలైన టీఎల్‌సీఏ అధ్యక్షుడు సుమంత్ రామసెట్టి, ఎన్‌వైటీటీఏ అధ్యక్షుడు రవీంద్ర కోడెల న్యూయార్క్ ఎన్ఆర్ఐ టీమ్ సమాజ సేవా కార్యక్రమాలను అభినందించారు. ముఖ్యంగా సీపీఆర్ ట్రైనింగ్ ప్రోగ్రాం సమాజానికి ఎంతో ఉపయోగకరమైందని పేర్కొంటూ ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ భర్తవరపు మాట్లాడుతూ, "సమాజ సేవే లక్ష్యం" అనే నినాదంతో తానా న్యూయార్క్ టీమ్ భవిష్యత్తులో కూడా మరిన్ని సార్థకమైన కార్యక్రమాలు నిర్వహిస్తూ సమాజానికి అండగా నిలుస్తుందని చెప్పారు.







# మేధస్సుకు పదును

### ఉత్తర అమెరికా తెలుగు సంఘం (నాట్స్) ఆధ్వర్యంలో షార్లెట్‌లో

## చదరంగం పోటీలు



షార్లెట్: మెరికాలో తెలుగువారి కోసం అనేక కార్యక్రమాలు చేపడుతున్న ఉత్తర అమెరికా తెలుగు సంఘం (నాట్స్) షార్లెట్‌లో చదరంగం పోటీలు నిర్వహించింది. షార్లెట్ నాట్స్ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన చదరంగం టోర్నమెంట్ అత్యంత ఉత్సాహభరితంగా సాగింది. స్థానిక చిన్నారులు, పెద్దల మేధస్సుకు పదును పెడుతూ నిర్వహించిన ఈ క్రీడా సంబరంలో 50 మందికి పైగా చెస్ ప్లేయర్స్ ఉత్సాహంగా పాల్గొన్నారు. మూడు విభాగాలుగా నిర్వహించిన పోటీలు హోరాహోరీగా సాగాయి. ప్రతి విభాగంలోనూ ఉత్తమ ప్రతిభ కనబరిచిన మొదటి ముగ్గురు విజేతలకు బహుమతులు అందజేశారు. తెలుగు వారిలో క్రీడాకారులను ప్రోత్సహించేందుకు నాట్స్ తీసుకుంటున్న చొరవను స్థానికులు అభినందించారు. గెలుపోటముల కంటే కూడా క్రీడా స్ఫూర్తి ప్రదర్శించడం, కొత్త విషయాలను నేర్చుకోవడమే ఈ పోటీల ప్రధాన ఉద్దేశమని నాట్స్ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమం ఇంతటి ఘన విజయం సాధించేందుకు సహకరించిన వాలంటీర్లకు, తల్లిదండ్రులకు నాట్స్ షార్లెట్ ప్రతినిధులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. నాట్స్ చదరంగం పోటీలను విజయవంతం చేసిన నాట్స్ షార్లెట్ టీంని నాట్స్ చైర్మన్ కిషోర్ కంచర్ల, నాట్స్ అధ్యక్షుడు శ్రీహరి మందాడి అభినందించారు.

షార్లెట్ నాట్స్ చదరంగం పోటీల్లో విజేతలు వీరే...

**అన్ రేటెడ్**

1) బొడ్డుకూరి దేవాన్ష్, 2) రావల్ శాశ్వత్
3) మోరంపూడి శర్వ విహాన్

**700 కంటే తక్కువ రేట్ వర్గం**

1) నంబూరి విహాన్, 2) శ్రీవత్స అనవి, 3) దండు నిహాల్

**700 కంటే ఎక్కువ రేట్ వర్గం**

1) నంబూరి అనిల్‌కుమర్, 2) మల్లికార్జున అద్వైత్
3) అభిషక కేశవ్

### జూన్ 6న న్యూయార్క్‌లో

# శ్రీనివాస కళ్యాణం




న్యూయార్క్: ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) ఆధ్వర్యంలో వేంకటేశ్వరస్వామి దివ్య ఆశీస్సులతో 'శ్రీ శ్రీనివాస కళ్యాణం' మహోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించనున్నారు. తానా న్యూయార్క్ టీమ్ సంప్రదాయ తిరుమల తిరుపతి దేవస్థానం విధానంలో ఈ ఆధ్యాత్మిక వేడుక నిర్వహించనుంది. ఈ పవిత్రమైన కార్యక్రమాన్ని జూన్ 6వ తేదీ శనివారం జరపనున్నారు. తానా అధ్యక్షుడు డాక్టర్ నరేన్ కొడాలి పర్యవేక్షణలో న్యూయార్క్ రీజినల్ కో-ఆర్డినేటర్ శ్రీనివాస్ భర్తవరపు (347-668-9861) కార్యక్రమ ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు.

నిర్వాహక బృందం: ఈ ఈవెంట్‌ను విజయవంతం చేయడానికి సుచరిత అనంతనేని, రజిత కల్లూరి, జితేంద్ర యార్లగడ్డ, దిలీప్ ముసునూరు, ప్రసాద్ కోయి, శ్రీనివాస్ నదెళ్ళ కృషి చేస్తున్నారు. ఈ కార్యక్రమాన్ని తానా కేంద్ర, ప్రాంతీయ నాయకత్వాల పర్యవేక్షణలో నిర్వహిస్తున్నారు. అమెరికాలో తెలుగు సంస్కృతి, ఆధ్యాత్మికతలను చాటిచెప్పేలా ఈ సామూహిక వేడుకను భారీ ఎత్తున నిర్వహిస్తున్నారు. ఈ పవిత్ర కార్యక్రమంలో పాల్గొని స్వామివారి ఆశీర్వాదాలు పొందాలని తానా బృందం తెలుగు వారందరినీ హృదయపూర్వకంగా ఆహ్వానిస్తోంది.

### మార్చి 28న

# ఉగాది వేడుకలు

అట్లాంటిక్: ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) మిడ్ అట్లాంటిక్ విభాగం ఆధ్వర్యంలో తెలుగు నూతన సంవత్సర ఉగాది వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఈ వేడుకలకు సంబంధించిన వివరాలను నిర్వాహకులు వెల్లడించారు.

ప్రధాన ఆకర్షణలు: ఇండియన్ ఐడల్ ఫైనలిస్ట్ అనిరుధ్ సుస్వరం తన సంగీత కచేరీతో ప్రేక్షకులను అలరించనున్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాలు కూడా ఇందులో భాగం కానున్నాయి.

కార్యక్రమ వివరాలు:
తేదీ: మార్చి 28, 2026 (శనివారం)
సమయం: సాయంత్రం 4:00 నుంచి రాత్రి 10:00 వరకు.
వేదిక: వెస్ట్ చెస్టర్ ఈస్ట్ హైస్కూల్, 450 ఎల్లిస్ లేన్, వెస్ట్ చెస్టర్, పీఏ 19380.
గ్రాండ్ స్పాన్సర్: తెలంగాణ స్పైస్ కిచెన్

ఈ వేడుకను విజయవంతం చేయాలని కోరుతూ ఏవైనా సందేహాలు లేదా వివరాల కోసం ఫణి కాంతేటిని (610) 620-4135 నంబరులో సంప్రదించవచ్చని నిర్వాహక బృందం చెప్పింది.



# కొత్తవలస రైల్వే స్టేషన్‌లో మూడు రైళ్లకు హాల్టింగ్ కల్పించండి

● కేంద్ర రైల్వే మంత్రికి టీడీపీ ఎంపీ శ్రీ భరత్ విజ్ఞప్తి



విశాఖపట్నం (చైతన్యరథం): నియోజకవర్గ పరిధిలో వున్న శృంగవరపుకోట నియోజకవర్గ ప్రజల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని, ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి అభ్యర్థన మేరకు, కొత్తవలస రైల్వే స్టేషన్‌లో మూడు ముఖ్యమైన రైళ్లకు హాల్టింగ్‌కు అవకాశం కల్పించాలని విశాఖపట్నం పార్లమెంట్ సభ్యులు మతుకుమిల్లి శ్రీభరత్ కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్‌కి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆయన్ను ఢిల్లీలోని పార్లమెంటు కార్యాలయంలో మంగళవారం స్వయంగా కలిసి లేఖ అందజేశారు. ప్రశాంతి సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ (18463/18464), రాయగడ ఎక్స్‌ప్రెస్ (17243/17244), కొర్బా- విశాఖపట్నం ఎక్స్‌ప్రెస్ (18517/18518) రైళ్లకు కోతవలస రైల్వే స్టేషన్‌లో హాల్టింగ్‌కు అనుమతించాలని కోరారు. కోతవలస రైల్వే స్టేషన్ నాలుగు మండలాలైన కొత్తవలస, లక్కవరపుకోట, శృంగవరపుకోట, వేపాడ మండలాలకు ప్రధాన రవాణా కేంద్రంగా ఉండటంతో పాటు అరకు ప్రాంతానికి చెందిన అనేక మంది ప్రయాణికులు కూడా ఈ స్టేషన్‌పై ఆధారపడి ఉన్నారని ఎంపీ శ్రీభరత్ లేఖలో పేర్కొన్నారు. పెరుగుతున్న ప్రయాణికుల సంఖ్యకు అనుగుణంగా ప్రస్తుతం ఉన్న రైలు సదుపాయాలు సరిపోవడం లేదని మంత్రికి తెలిపారు.

# 175 నియోజకవర్గాల పనితీరుపై సర్వే

● విజయవాడ పశ్చిమ నియోజకవర్గానికి మొదటి ర్యాంకు రావడంపై హర్షం వ్యక్తం చేస్తూ కేక్ కట్ చేసిన హర్షం వ్యక్తం చేసిన టీడీపీ శ్రేణులు



ఎన్టీఆర్ జిల్లా (చైతన్యరథం): రాష్ట్రంలో ప్రభుత్వ పాలనను పరుగులు పెట్టించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నూతన సంస్కరణలకు శ్రీకారం చుట్టారు. ఇందులో భాగంగా 175 నియోజకవర్గాల పనితీరుపై సర్వే నిర్వహించారు. వాటికి ర్యాంకులు, గ్రేడులు కేటాయించారు. ఎమ్మెల్యేల పనితీరు, ప్రభుత్వ పథకాల అమలు, ప్రజా సంతృప్తి వంటి అంశాల ఆధారంగా సర్వే చేపట్టారు.

రాష్ట్ర ప్రభుత్వం మొత్తం 175 అసెంబ్లీ నియోజకవర్గాలకు ర్యాంకింగ్‌లను ప్రకటించింది. వీటిని మూడు గ్రేడులుగా విభజించింది. ఈ ర్యాంకింగ్‌లో 21 నియోజకవర్గాలు A+ గ్రేడ్‌ను దక్కించుకున్నాయి. ఏ గ్రేడ్‌లో 153 నియోజకవర్గాలు ఉన్నాయి. కేవలం ఒకే ఒక్క నియోజకవర్గం మాత్రమే బీ గ్రేడ్‌లో నిలిచింది. ఎన్టీఆర్ జిల్లాలోని విజయవాడ పశ్చిమ అసెంబ్లీ నియోజక వర్గం మొదటి స్థానంలో దక్కించుకుంది. విశాఖపట్నం జిల్లాలోని గాజువాక అసెంబ్లీ నియోజకవర్గం 2వ స్థానంలో, కాకినాడ జిల్లాలోని అసెంబ్లీ నియోజకవర్గం 3వ స్థానంలో, విజయవాడ తూర్పు అసెంబ్లీ నియోజకవర్గం 4వ స్థానంలో నిలిచాయి. గుంటూరు జిల్లాలోని గుంటూరు పశ్చిమ అసెంబ్లీ విభాగం చివరి స్థానంలో నిలిచింది.

**పశ్చిమ నియోజకవర్గానికి మొదటి ర్యాంకు రావడంపై హర్షం:** సీఎం చంద్రబాబు ప్రకటించిన ర్యాంకుల్లో 93 శాతం మార్కులతో విజయవాడ పశ్చిమ నియోజకవర్గం రాష్ట్రంలోనే అగ్రస్థానంలో నిలిచింది. ఈ నియోజకవర్గానికి బీజేపీ నేత సుజనా చౌదరి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఈ సందర్భంగా కూటమి శ్రేణులు సంబరాలు చేసుకున్నాయి. భవానీపురం శివాలయం సెంటర్‌లో కేక్ కట్ చేసి బాణసంచా పేల్చారు. పేద, మధ్యతరగతుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా కూటమి నాయకులు పని చేస్తున్నారని నేతలు పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు తమ ఎమ్మెల్యే సుజనా చౌదరికి ఉత్తమ ర్యాంకు ప్రకటించడంపై సంతోషం వ్యక్తం చేశారు. ఇటీవల మంత్రుల పనితీరు ఇంకా మెరుగుపడాలని, వేగం పెరగాలని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. శాఖలపై పూర్తి పట్టు సాధించి వేగంగా, సమర్థంగా పనిచేయాలన్నారు. ప్రభుత్వం ఏర్పడి మరో 5 నెలల్లో ఏడాది పూర్తి అవుతుందన్నారు. శాఖలపై పట్టు పెంచుకునేందుకు సమయం ఇవ్వాలన్న ఉద్దేశంతో మొదటి 6 నెలలు కూడా పెద్దగా ఒత్తిడి చేయలేదని, ఇక వేగం పెంచకపోతే ఊరుకోనని ఆయన మంత్రులను అప్రమత్తం చేశారు. మంత్రులు ఫోకస్డ్‌గా పని చేయాలిని సూచించారు. ప్రతి శాఖకూ "స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్"ను వర్తింపజేస్తూ, పనులు వేగంగా పూర్తి అయ్యేలా చూడాలిని సీఎం తెలిపారు.

**ప్రతి ఒక్కరూ కష్టపడాలి:** లక్ష్యాలను వేగంగా చేరుకోవాలంటే ప్రభుత్వంలో ఉన్న ప్రతి ఒక్కరూ కష్టపడాలని సీఎం సూచించారు. 'పీపుల్ ఫస్ట్' విధానంతో తాను, తన కేబినెట్ సహచర మంత్రులు అంతా పని చేస్తున్నామని వివరించారు. ఈ మేరకు లక్ష్యాల సాధనకు అడుగులు వేస్తున్నామని తెలిపారు.

# అమరావతిలో తొలి ఏఐ యూనివర్సిటీకి శ్రీకారం



అమరావతి (చైతన్యరథం): ఏపీ రాజధాని అమరావతిలో దేశంలోనే తొలి ఏఐ విశ్వవిద్యాలయం ఏర్పాటుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ముందడుగు వేసింది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఎకో సిస్టమ్, శిక్షణ కేంద్రాల అభివృద్ధి కోసం ఐటీ శాఖ తాజాగా జీవో జారీ చేసింది. ఎని విడియా (చీజఊఝ) సహకారంతో 'ఏఐ లివింగ్ ల్యాబ్స్' పేరుతో ఈ వర్సిటీని నెలకొల్పుతున్నారు. ఈ నెల 19వ తేదీ నుంచే దీని కార్యకలాపాలు ప్రారంభం కానున్నట్లు సమాచారం. అంతర్జాతీయ సంస్థ ఎన్‌విడియా (ఎన్‌వీఐడీఐఏ) కార్పొరేషన్‌తో ఐటీ శాఖ ఒప్పందం కుదుర్చుకుంది.

ఈ మేరకు కృత్రిమ మేధ (ఏఐ) యూనివర్సిటీ ఏర్పాటుకు ఆమోదం తెలుపుతూ రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖ తాజాగా జీవో జారీ చేసింది. ఏఐ ఎకో సిస్టమ్, మౌలిక సదుపాయాల కల్పన, శిక్షణ కేంద్రాల ఏర్పాటుకు వీలుగా కంపెనీల చట్టం 2013 సెక్షన్ 8 కింద లాభాపేక్ష లేని కంపెనీగా జీవోలో పేర్కొన్నారు. ఈ యూనివర్సిటీ ఏర్పాటు చేయడానికి తక్షణమే కార్యకలాపాలు ప్రారంభించేందుకు వీలుగా మెమొరాండమ్ జారీ చేసింది. మరోవైపు ఈ విశ్వవిద్యాలయం ఏర్పాటులో ప్రపంచ ప్రఖ్యాత టెక్ దిగ్గజం ఎన్విడియా (చీజఊఝ) కీలక భాగస్వామిగా వ్యవహరించింది. గతంలోనే ఏఐ లివింగ్ ల్యాబ్స్ పేరుతో ఈ ప్రాజెక్టుకు సంబంధించి ఒప్పందం కుదుర్చుకున్నారు. దీని ద్వారా విద్యార్థులకు మరియు పరిశోధకులకు నేరుగా అంతర్జాతీయ స్థాయి సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి వస్తుంది.

ఈ యూనివర్సిటీ ప్రధాన కార్యాలయం అమరావతిలో ఉంటుంది. అక్కడి నుంచి రాష్ట్రవ్యాప్తంగా కార్యకలాపాలు నిర్వహిస్తుందని జీవోలో ప్రభుత్వం పేర్కొంది. నిర్ణీత గడువులోగా ఇది కార్యరూపం దాల్చితే దేశంలోనే తొలి ఏఐ యూనివర్సిటీగా అమరావతి చరిత్ర సృష్టించనుంది. ఇది కేవలం విద్యకు మాత్రమే పరిమితం కాకుండా, వ్యవసాయం, ఆరోగ్య సంరక్షణ, తయారీ, ఫిన్‌టెక్, డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ వంటి స్టార్టప్‌లకు ఊతం ఇవ్వనుంది. ప్రభుత్వ పాలనలో ఏఐ సాంకేతికతను ఎలా వాడాలి అనే అంశాలపై కూడా దృష్టి సారిస్తుంది.

# కోటితో అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే వెలగపూడి శ్రీకారం

●హనుమంతువాకలో వాటర్ పైలట్ స్కీమ్ ప్రారంభం

●ప్రశాంతి నగర్, సంజయ్ గాంధీ కాలనీల్లో సీసీ రోడ్లకు శంకుస్థాపన

●పేదల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం: ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ




విశాఖపట్నం (చైతన్యరథం): తూర్పు నియోజకవర్గ పరిధిలోని 9వ వార్డులో మౌలిక సదుపాయాల కల్పనే లక్ష్యంగా స్థానిక శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు మంగళవారం పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు మరియు ప్రారంభోత్సవాలు చేశారు. సుమారు కోటి రూపాయల అంచనా వ్యయంతో చేపట్టిన ఈ పనుల ద్వారా కొండవాలు ప్రాంత ప్రజలకు ఎంతో మేలు చేకూరనుంది.రానున్న వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని, హనుమంతువాక మరియు సంజయ్ గాంధీ కాలనీ కొండవాలు ప్రాంత ప్రజలకు మంచినీటి ఎద్దడి తలెత్తకుండా రూ. 8 లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన వాటర్ పైలట్ స్కీమ్ను ఎమ్మెల్యే ప్రారంభించారు. దీనివల్ల ఎగువ ప్రాంతాల ప్రజలకు తాగునీటి కష్టాలు తీరుతాయని ఆయన పేర్కొన్నారు.అభివృద్ధిలో భాగంగా ప్రశాంతి నగర్, సంజయ్ గాంధీ కాలనీ మరియు హనుమంతువాక ప్రాంతాల్లో అత్యవసరమైన సిసి రోడ్ల నిర్మాణానికి రూ. 92 లక్షలతో ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వెలగపూడి మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం పేదల పక్షపాతి అని, సంక్షేమం మరియు అభివృద్ధిని రెండు కళ్ళలా భావిస్తామని చెప్పారు. కొండవాలు ప్రాంతాలను ఆదర్శ కాలనీలుగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ ఉద్దేశమని, అతి త్వరలోనే సింహాచలం దేవస్థానం భూ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఒమ్మి సన్యాసిరావు, విశాఖ పార్లమెంట్ ఎస్సీ సెల్ అధ్యక్షులు బుడుమూరి గోవింద్, వార్డు అధ్యక్షులు సుబ్బారావు, ఒమ్మి పోలరావు, ఒమ్మి రాజు, బుడుమూరి భూలక్ష్మి పాల్గొన్నారు. అధికారుల తరపున జివిఎంసి ఈఈ గంగాధర్, డీఈ చంద్రమౌళి, వర్క్ ఇన్‌స్పెక్టర్ సతీష్‌తో పాటు జనసేన నాయకులు బమ్మిడి మహేష్ మరియు కూటమి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎడ్ల పందాల్లో గెలిచిన వారికి బహుమతులు అందజేసిన ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి



లక్కవరపుకోట (చైతన్యరథం): లక్కవరపుకోట మండలం, సంతపేట గ్రామంలో గ్రామదేవత దుర్గమ్మ అమ్మవారి తీర్థ మహోత్సవం సందర్భంగా నిర్వహించిన ఎడ్ల పందాల్లో గెలిచిన వారికి బహుమతులను శాసనసభ్యురాలు కోళ్ల లలిత కుమారి అందచేశారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కోళ్ల బాలాజీ, అప్పల రాంప్రసాద్, ప్రత్యేక అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు కరెడ్ల ఈశ్వరరావు, పీఏసీఎస్ చైర్మన్ మారోతు రామారావు, కూటమి పార్టీల ప్రజాప్రతినిధులు మరియు గ్రామస్తులు అధిక సంఖ్యలో హాజరైయ్యారు.

# అధికారులతో ప్రభుత్వ విప్ తోయక భేటీ



అమరావతి (చైతన్యరథం): మంగళవారం ప్రభుత్వ విప్, కురుపాం నియోజకవర్గ శాసనసభ్యులు తోయక జగదీశ్వరి అమరావతిలో సెర్ప్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కరుణ వాకాటి ఐఏఎస్, అడిషనల్ సీఈవో అండ్ డైరక్టర్ ఆర్.శ్రీరాములునాయుడుని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కురుపాం నియోజకవర్గానికి సంబంధించిన పలు కీలక అంశాలపై విస్తృతంగా చర్చించారు. ముఖ్యంగా స్వయం సహాయక సంఘాల బలోపేతం, మహిళా సాధికారత, ఉపాధి అవకాశాల విస్తరణ, పేదల జీవనోపాధి కార్యక్రమాల అమలు, అలాగే అభివృద్ధి పథకాల వేగవంతంపై అధికారులతో అభిప్రాయాలు పంచుకున్నారు. నియోజకవర్గంలో అమలవుతున్న మరియు ప్రతిపాదిత సెర్ఫ్ కార్యక్రమాలపై అధికారులు వివరాలు అందించగా, ప్రజలకు మరింత ప్రయోజనం చేకూరేలా సమన్వయంతో పనిచేయాలని ప్రభుత్వ విప్ సూచించారు.

# ప్రజా ప్రతినిధులకు మూడు రోజుల పాటు క్రీడాపోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు

**● మార్చి 5 నుంచి 7 తేదిల్లో క్రీడాపోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు**



అమరావతి (చైతన్యరథం): అసెంబ్లీ సమావేశాల్లో ఆటవిడుపుగా ప్రజాప్రతినిధులకు క్రీడాపోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు ఆదేశించారు. ప్రజా ప్రతినిధులకు క్రీడాపోటీల నిర్వహణపై సన్నద్ధతపై మంగళవారం స్పీకర్ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నెల రోజుల పాటు జరగనున్న బడ్జెట్ సమావేశాల్లో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు మార్చి 5,6,7 తేదీల్లో క్రీడాపోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి వారికి ఆటవిడుపు కలిగించాలని క్రీడలు, సాంస్కృతిక విభాగాల అధికారులకు సూచించారు. క్రీడా పోటీల విభాగంలో పాల్గొనటానికి పెద్ద సంఖ్యలో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఆసక్తి కనపర్చుతున్నారని, అంతేకాకుండా సాంస్కృతిక కార్యక్రమంలో కూడా పాల్గొనడానికి ఉత్సుకత చూపుతుండటం హర్షనీయమని అన్నారు. క్రీడల ఈవెంట్ నిర్వహణనకు శాసన సభ, శాసన మండలి చీఫ్ విప్‌లు, విప్‌లతో ఒక కమిటీ వేయాలన్నారు. అలాగే మూడు రోజుల పాటు నిర్వహించే ప్రజాప్రతినిధుల నిర్ణయించిన మూడు రోజుల్లో క్రీడాపోటీలను మధ్యాహ్నం నుండి జరపాలన్నారు. అలాగే కల్చరల్ కార్యక్రమాలు చివరి రోజు సాయంత్రం నుండి అహ్లాదవాతావరణంలో నిర్వహించేలా కల్చరల్ శాఖ అధికారులు ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. సాంస్కృతిక కార్యక్రమాలకు ఈ సారి ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు తమ కుటుంబ సభ్యులతో హాజరు కావాలని కోరనున్నామని స్పీకర్ చింతకాయల అయ్యన్న పాత్రుడు చెప్పారు.

**నిర్వహించనున్న క్రీడల వివరాలు :**

అథ్లెటిక్స్ విభాగంలో పరుగు పందెం, క్యారమ్స్, చెస్, బాడ్మింటన్, టెబుల్ టెన్నిస్, టెన్నీకాయిట్, క్రికెట్, వాలీబాల్, కబడ్డీ, త్రోబాల్, టగ్ ఆఫ్ వార్, పికిల్ బాల్ పోటీలు నిర్వహించాలని ప్రాథమికంగా శాప్ అధికారులు అధికారులు స్పీకర్ అయ్యన్న పాత్రుడి దృష్టికి తీసుకువచ్చారు. అలాగే సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా స్కిట్స్, ట్రాక్ సింగింగ్ తదితర వీక్షకులను అలరించేలా కార్యక్రమాలు రూపొందిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ... క్రీడాపోటీలను, సాంస్కృతిక కార్యక్రమాలను ఉత్సాహభరిత, ఉల్లాసభరిత వాతావరణంలో నిర్వహించాలన్నారు. ఈ సమావేశంలో ఉప సభాపతి కె. రఘురామ కృష్ణరాజు, రవాణా, యువజన మరియు క్రీడాశాఖ మంత్రివర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, విప్ యార్లగడ్డ వెంకట్రావ్, శాసన మండలి చీఫ్ విప్ పంచుమర్తి అనురాధ, ఎమ్మెల్యే కూన రవికుమార్, శాప్ ఛైర్మన్ అనిమిని రవినాయుడు, ఏపీ శాసన వ్యవస్థ సెక్రటరీ జనరల్ ప్రసన్న కుమార్ సూర్యదేవర,డైరక్టర్ ఫర్ కల్చర్ మల్లిఖార్జునరావు, శాప్ ఎండీ భరణి తదితరులు పాల్గొన్నారు.

# సత్తెనపల్లిలో ఎమ్మెల్యే కన్నా అభివృద్ధికి శ్రీకారం



సత్తెనపల్లి (చైతన్యరథం): నకరికల్లు మండలం తురకపాలెం గ్రామం నందు ముప్పై రెండు లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించబోతున్న పంచాయతీ కార్యాలయానికి నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ మంగళవారం శంకుస్థాపన చేశారు. ఈ మేరకు కోటి రూపాయలతో నకరికల్లు గ్రామంలో నూతనంగా నిర్మించబోతున్న సీసీ రోడ్ మరియు డ్రైన్స్‌కు శంకుస్థాపన చేశారు. గుండ్లపల్లి గ్రామం అంబేద్కర్ ఎస్సీ, ఎస్టీ కాలనీ నందు 20 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించిన మంచినీటి సరఫరా పథకం ప్రారంభోత్సవం చేశారు. గోకులం షెడ్స్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన ఈ సందర్భంగా మాట్లాడారు. అభివృద్ధి మరియు సంక్షేమం కూటమి ప్రభుత్వ లక్ష్యమని, గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్న కూటమి ప్రభుత్వం... ఐదేళ్లపాటు వైసీపీ విధ్వంసం పాలన కొనసాగిన తర్వాత మళ్లీ మన పల్లెలు అభివృద్ధి బాటపడుతున్నాయని అన్నారు. జగన్ హయాంలో రాక్షస, అరాచక పాలన సాగిందని, కూటమి ప్రభుత్వంలో ప్రజాస్వామ్య పాలన జరుగుతుందని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆధికారంలోకి రావటంతో రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితిని సమిక్షించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు రాష్ట్రంలో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని అన్నారు. గత ప్రభుత్వంలో ఆర్థిక వ్యవస్థని నాశనం చేశారని, జగన్ ఎన్ని నాటకాలాడినా ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుతోనే రాజధాని కలలు సాకారం అవుతుందని, ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలన్నీ నెరవేరుస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాల్లో వున్న రాష్ట్ర జిల్లా నియోజకవర్గ మండల గ్రామ కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కార్యాలయ భవన నిర్మాణానికి నిధిలివ్వండి



బాపట్ల (ఈటీవీ): బాపట్ల నియోజకవర్గం పిట్టలవానిపాలెం మండల తహశీల్దార్ కార్యాలయ నూతన భవన నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసేందుకు అవసరమైన నిధులను మంజూరు చేయాలని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ను బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు కోరారు. రాష్ట్ర సచివాలయంలో మంత్రిని కలిసిన ఎమ్మెల్యే.. ఈ మేరకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. “పిట్టలవానిపాలెం మండల ప్రజలకు మెరుగైన సేవలందించేందుకు ప్రారంభించిన తహసీల్దార్ కార్యాలయ పనులు నిధుల కొరత కారణంగా మధ్యలోనే నిలిచిపోయాయి. ప్రస్తుతం పాత భవనంలోనే కార్యకలాపాలు సాగించడం వల్ల సిబ్బందికి, పనుల నిమిత్తం వచ్చే సామాన్య ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. పెండింగ్లో ఉన్న పనులను పూర్తి చేయడానికి అవసరమైన నిధులను విడుదల చేసి, భవనాన్ని అందుబాటులోకి తీసుకొచ్చేందుకు సహకరించండి” అని మంత్రిని కొనినట్లు పేర్కొన్నారు. సానుకూలంగా స్పందించిన మంత్రి.. ప్రభుత్వ ప్రాధాన్యతలను దృష్టిలో పెట్టుకొని నిధుల విడుదలకు సంబంధించి అధికారులతో మాట్లాడి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని ఎమ్మెల్యే వెల్లడించారు.

# తూర్పు నియోజకవర్గ అభివృద్ధికి సహకరించండి

**●నగర కమిషనర్‌ను కలిసిన గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్**



గుంటూరు (చైతన్యరథం): తూర్పు నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి పూర్తి సహకారం అందించాలని నగర కమిషనర్ అశోక్ మయూర్ ను ఎమ్మెల్యే నసీర్ కోరారు. మంగళవారం నగర మున్సిపల్ కార్యాలయంలో మేయర్ అశోక్ మయూర్ ను ఎమ్మెల్యే నసీర్ కలిశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గుంటూరు తూర్పు నియోజకవర్గం అభివృద్ధి పథంలో తీసుకెళుతుందని తెలిపారు. ఈ క్రమంలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు ప్రణాళికలు సిద్ధం చేశామని, వీటి మంజూరుకు సహకారం అందించాలని కోరారు. నగరంలో ఎన్టీఆర్ విగ్రహం, గౌతు లచ్చన్న, ఎన్జీ రంగా, అబ్దుల్ కలాం విగ్రహాల వద్ద ఐలాండ్ సెంటర్ ఏర్పాటు చేయాలని కోరారు. పాత గుంటూరు, డీఎస్ నగర్ శ్మశాన వాటికల్లో అభివృద్ధి చేయాలని విన్నవించారు. బొంగరాలబీడు కబేళా సెంటర్లో ఎస్సీ కమిటీ హాల్ నిర్మాణం చేపట్టాలని కోరారు. ఆనందపేట, బీఆర్ స్టేడియం వాటర్ ట్యాంకుల నిర్మాణాలు పూర్తి చేయాలన్నారు. ఆటోనగర్లో వ్యాపార కార్మికుల సంఖ్య పెరుగుతుండడంతో ఆ ప్రాంతానికి నీటి కబెక్షన్లు అందుబాటు ధరలో ఉంచాలన్నారు. కొత్తపేట పోలీస్ స్టేషన్ నిర్మాణానికి స్థలం కేటాయించాలని కోరారు. ఆటో నగర్‌లో అన్న క్యాంటీన్ ఏర్పాటు చేయాలన్నారు.

# సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు



వేమూరు (చైతన్యరథం): ముఖ్యమంత్రి సహాయ నిధి పేదల పాలిట వరంగా మారిందని ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు వ్యాఖ్యానించారు. మంగళవారం కొల్లూరు మండలం పెసర్లంక గ్రామానికి చెందిన జొన్నకూటి వీర నాగ పార్థు, అమృతలూరు మండలం, పాంచళవరం గ్రామానికి చెందిన తురుమెళ్ళ నవీన్, అనారోగ్యంతో ప్రైవేట్ ఆసుపత్రిలో చేరారు... వైద్యానికి అవసరమైన ఖర్చుల నిమిత్తం లెటర్ ఆఫ్ క్రెడిట్ కోసం నియోజకవర్గ శాసన సభ్యులు నక్కా ఆనందబాబు తన రిఫరెన్స్ లెటర్ ద్వారా సీఎంఆర్‌ఎఫ్‌కు పంపించారు. సీఎంఆర్‌ఎఫ్ నుంచి మంజూరైన చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. రూ.4,49,987 మంజూరు అయిన మొత్తాన్ని వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు కూటమి నాయకులు పాల్గొన్నారు.

# రూ.4 కోట్ల అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే ఆదిరెడ్డి శంకుస్థాపన



రాజమహేంద్రవరం (చైతన్యరథం): కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఒక్క 50 వార్డులోనే రూ.4 కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నామని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ చెప్పారు. ఇప్పటికే ఒక కోటి 10 లక్షలతో అభివృద్ధి కార్యక్రమాలు పూర్తిచేసుకున్నామని ఆయన అన్నారు. స్థానిక 50 వార్డులో రూ.57 లక్షల పనులను ఎమ్మెల్యే వాసు జనసేన పార్టీ నగర ఇంచార్జ్ అత్తి సత్యనారాయణతో కలిసి ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ... రూ.కోటి 90 లక్షల పనులకు శంకుస్థాపన చేయగా, అవి కూడా పనులు మొదలయ్యాయని తెలిపారు. ఈరోజు రూ.57 లక్షలతో పాటు మరొక రూ.5 లక్షల 60 వేలు వెరసి రూ.62 లక్షల రూపాయల అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించుకున్నామని ఆయన చెప్పారు. రూ.29 లక్షల పనులు టెండర్ దశలో ఉన్నాయని ఎమ్మెల్యే వాసు చెప్పారు. మొత్తంగా రూ.4 కోట్ల అభివృద్ధి కార్యక్రమాలను ఈ వార్డులో చేసుకుంటున్నామన్నారు. ఇది కాకుండా రోడ్లు, డ్రైన్స్ రూపంలో ప్రజలకు అవసరమైన రూ.14 కోట్ల 93 లక్షల రూపాయల పనులు చేపట్టాల్సి ఉందన్నారు. అవి కూడా పుష్కర పనుల్లో పెట్టామని, అన్ని వార్డుల్లో పుష్కర పనుల కింద పెట్టిన పనులు ఈ ఏడాది పూర్తిచేస్తామని ఎమ్మెల్యే వాసు వివరించారు. కూటమి ప్రభుత్వం ప్రజల అవసరాలను గుర్తించి అభివృద్ధి పనులు చేస్తోందన్నారు. వైసీపీ హయాంలో ఏంచేశారని ఎమ్మెల్యే వాసు ప్రశ్నించారు. ముఖ్యంగా వందల కోట్ల ఆస్తిని సమాజ హితం కోసం ధారాదత్తం చేసిన నవయుగ వైతాళికుడు కందుకూరి వీరేశలింగం జన్మ గృహాన్ని సందర్శించినప్పుడు అక్కడి దుస్థితి చూసి చాలా బాధ కలిగిందన్నారు. ఈ ఇంటి విషయంలో నిర్లక్ష్యం వహించినందుకు గతంలో పాలించిన వైసీపీ వాళ్ళు సిగ్గుపడాలన్నారు. వాళ్ళకి సిగ్గు అనేది లేదని, ఎందుకంటే తిరుపతి లడ్డూ వ్యవహారంలో చూశామని అన్నారు. నేషనల్ మీడియా పళ్ళు రాలగొట్టేలా ఈ విషయంలో చెబుతుంటే, దీనికి కారకులెవరో వైవిస్ సుబ్బారెడ్డి చెబుతుంటే, ఇంకా సిగ్గులేకుండా వైసీపీ వాళ్ళు సమర్థించుకుంటున్నారని ఎమ్మెల్యే వాసు విమర్శించారు. గతంలో వైసీపీ తరుపున ఎంపీగా నెగ్గిన వ్యక్తి సొంతవార్డు లో ఉన్న వీరేశలింగం గృహం గురించి పట్టించుకోకపోవడం శోచనీయమని ఎమ్మెల్యే వాసు ఆయన విమర్శించారు.

# ఇసుక, మట్టి అక్రమ రవాణాపై కఠిన చర్యలు : జీవీ



వినుకొండ (చైతన్యరథం): పల్నాడు జిల్లా వినుకొండ నియోజకవర్గ పరిధిలో ఇసుక, మట్టి అక్రమ రవాణా చేస్తే సహించేది లేదని ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు స్పష్టం చేశారు. ఈ మేరకు జిల్లా కలెక్టరుతో ఫోన్లో మాట్లాడిన జీవీ ఆంజనేయులు ఇసుక, మట్టి అక్రమ రవాణాపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రకృతి వనరులు కాపాడటంతో పాటు ప్రభుత్వ ఆదాయానికి గండికొట్టేలా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని జీవీ ఆంజనేయులు అధికారులకు సూచించారు. కాగా జీవీ ఆంజనేయులు విజ్ఞప్తి మేరకు జిల్లా కలెరు మైనింగ్, రెవిన్యూ అధికారులను అప్రమత్తం చేశారు. అక్రమ ఇసుక, మట్టి తవ్వకాలపై ప్రత్యేక నిఘా ఉంచాలని, అక్రమ రవాణాకు పాల్పడే వారు ఎంతటి వారైనా కఠినంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

# స్వచ్ఛ సర్వేక్షణ్‌లో అత్యధిక ర్యాంకులు సాధించాలి

**●మున్సిపల్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్‌లో స్వచ్ఛ ఆంధ్ర కార్పోరేషన్ చైర్మన్ పట్టాభిరామ్**

అమరావతి (చైతన్యరథం): ఈ సారి జాతీయ స్థాయి స్వచ్ఛ సర్వేక్షణ్‌లో మన రాష్ట్రం అత్యధిక ర్యాంకులు సాధించాలని మునిసిపల్ అధికారులకు స్వచ్ఛ ఆంధ్ర కార్పోరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ పిలుపు ఇచ్చారు. అమరావతిలోని స్వచ్ఛ ఆంధ్ర కార్పోరేషన్ కార్యాలయం నుంచి మంగళవారం ఆయన విశాఖపట్నం, రాజమహేంద్రవరం రీజియన్లలోని మునిసిపల్ అధికారులు, మునిసిపల్ కమిషనర్లతో వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడారు. స్వచ్ఛ సర్వేక్షణ్‌కు సంబంధించి వివరాలు తెలియజేసి, తీసుకోవలసిన జాగ్రత్తల గురించి చెప్పారు. స్వచ్ఛ సర్వేక్షణ్ పరిశీలన ద్వారా పరిశుభ్రత, వ్యర్థాల నిర్వహణకు కట్టుబడి అత్యుత్తమ పనితీరు కనబరిచిన నగరాలు, పట్టణాలను గుర్తించి జాతీయ స్థాయిలో ర్యాంకులు నిర్ణయిస్తారు. పరిశుభ్రత, వ్యర్థాల నిర్వహణకు సంబంధించి ముందుగా మునిసిపాలిటీలలో పనిచేసే సిబ్బందికి అవగాహన కల్పించాలని పట్టాభిరామ్ చెప్పారు. పాఠశాలలు, పర్యాటక ప్రదేశాల వంటివాటిపై దృష్టిపెట్టాలన్నారు. గత సర్వేక్షణ్‌లో వెలుగు చూసిన లోపాలు సరిదిద్దేందుకు పట్టాభిరామ్ దిశానిర్దేశం చేశారు.



**46 కార్పోరేషన్లు/మున్సిపాలిటీలలో ఉత్తమ పనితీరు**

రాష్ట్రంలోని మొత్తం 123 కార్పోరేషన్లు/మున్సిపాలిటీలలో పరిశుభ్రత, వ్యర్థాల నిర్వహణలో ఉత్తమ పనితీరు కనబరుస్తున్న 46 కార్పోరేషన్లు/మున్సిపాలిటీలను ఎంపిక చేసి, ఈ సారి స్వచ్ఛ సర్వేక్షణ్‌లో మెరుగైన ర్యాంకింగ్ సాధించేందుకు కృషి చేస్తున్నామని చైర్మన్ పట్టాభిరామ్ చెప్పారు.

**కాంపోస్టింగ్ యూనిట్లు, త్రిబుల్ ఆర్ సెంటర్లపై దృష్టి పెట్టండి**

కాంపోస్టింగ్ యూనిట్లు, ఆర్ఆర్ఆర్(రెడ్యూస్,రీయూజ్, రీసైకిల్–తగ్గించడం, పునర్వినియోగం, రీసైకిల్) కేంద్రాల ఏర్పాటుపై దృష్టిపెట్టమని చెప్పారు. కాంపోస్టింగ్ యూనిట్లకు సంబంధించిన పూర్తి వివరాలు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. ఫ్రెష్ వేస్ట్ ప్రాసెసింగ్ సెంటర్లకు స్థలాల సేకరణపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఇది చాలా ముఖ్యమైన అంశంగా పేర్కొన్నారు. స్వచ్ఛ సర్వేక్షణ్‌లో గతంలో నెగెటివ్ మార్కులు వచ్చినవారు, ఈ సారి ఆ లోపాలను సరిదిద్దుకోవాలని చెప్పారు. మునిసిపాల్టీలలో పారిశుద్ధ్య నిర్వహణకు సంబంధించి మనం అప్ లోడ్ చేసిన సమాచారానికి, వాస్తవ పరిస్థితులకు మధ్య వ్యత్యాసం ఉంటే, పెనాల్టీ పాయింట్లు పడతాయని, నెగెటివ్ మార్కులు పడకుండా జాగ్రత్తపడాలన్నారు.

# కల్తీకి కేరాఫ్ జగన్... మండిపడ్డ మంత్రులు

**● కృష్ణ జిల్లా టీడీపీ జిల్లా కార్యవర్గ ప్రమాణస్వీకారోత్సవంలో పాల్గొన్న మంత్రులు సవిత, కొల్లు రవీంద్ర, కేపీ సారథి**



పామర్రు (చైతన్యరథం): రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్ సవిత పులివెందుల ఎమ్మెల్యే వైఎస్ జగన్మోహన్‌రెడ్డిపై మాటల తూటాలు పేల్చారు. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు ఎన్టీ రామారావు స్వగ్రామమైన పామర్రు మండలం నిమ్మకూరులో జరిగిన టీడీపీ జిల్లా నూతన కార్యవర్గ ప్రమాణస్వీకార కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా అధ్యక్షతన జరిగిన భారీ బహిరంగ సభకు హాజరైన వేలాది మంది టీడీపీ కార్యకర్తలనుద్దేశించి ఆమె ప్రసంగించారు. కల్తీకి కేరాఫ్ అడ్రస్ జగన్ అంటూ విమర్శించారు. ఓవైపు సూపర్ సిక్స్ సంక్షేమ పథకాలు, మరో వైపు రాష్ట్ర రాజధాని అమరావతి, పోలవరం నిర్మాణంతో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో కూటమి ప్రభుత్వం తీసుకువెళుతుంటే జగన్ మాత్రం కుటిల రాజకీయాలతో రాష్ట్ర అభివృద్ధిని అడ్డుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

**రాష్ట్ర గనులు, భూగర్భవనరులు మరియు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ...** స్థానిక సంస్థల ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్క కార్యకర్త పని చేయాలని పిలుపునిచ్చారు. జగన్ కుటిల రాజకీయాలను తిప్పికొట్టడంలో కార్యకర్తలు ముందుండాలన్నారు. రాష్ట్రంలో అల్లర్లు సృష్టించేందుకు జగన్మోహన్‌రెడ్డి నాయకత్వంలోని వైసీపీ నేతలు పని చేస్తున్నారన్నారు. ఈ చర్యలను తిప్పికొట్టాల్సిన బాధ్యత ప్రతి ఒక్క కార్యకర్తపై ఉందన్నారు.

**ఏపీఎస్ ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల నారాయణరావు మాట్లాడుతూ...** కూటమి ప్రభుత్వం వైసీపీ నేతలు విషం కక్కుతున్నారని, దీన్ని కూటమి శ్రేణులు తిప్పికొట్టాలన్నారు.

**విజయవాడ తూర్పు ఎమ్మెల్యే గద్దె రామ్మోహనరావు మాట్లాడుతూ...** పార్టీ కోసం నిరంతరం కష్టపడిన గురుమూర్తి లాంటి ధీశాలికి టీడీపీ జిల్లా పగ్గాలు అప్పగించడం హర్షనీయమన్నారు.

**కేడీసీసీ బ్యాంక్ ఛైర్మన్ నెట్టెం రఘురామ్ మాట్లాడుతూ...** జగన్ పాలనలో వినాశనమైన రాష్ట్రాన్ని చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం పురోభివృద్ధికి కృషి చేస్తుందన్నారు. తలసరి ఆదాయం పెంచే విధంగా లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులను రాష్ట్రానికి తీసుకువస్తున్నారన్నారు.

**పెడన ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ మాట్లాడుతూ...** గత వైసీపీ ప్రభుత్వ విధ్వంస పాలన వల్ల రాష్ట్రం పూర్తిగా నష్టపోయిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే అభివృద్ధి కార్యక్రమాలతో పాటు సంక్షేమ పథకాలతో రాష్ట్రాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తున్నట్టు తెలిపారు.

**ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్ మాట్లాడుతూ...** జగన్ లాంటి దుర్మార్గుడిని తాను ఎప్పుడూ చూడలేదన్నారు.

ఎన్టీ రామారావు తనయుడు నందమూరి హరికృష్ణ టీడీపీ జిల్లా నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు. తన తండ్రి స్వగ్రామం నిమ్మకూరులో ప్రమాణస్వీకారం చేయడం తనకెంతో ఆనందంగా ఉందన్నారు. తెలుగోడు ఎక్కడ ఉంటే అక్కడ తెలుగుదేశం పార్టీ ఉంటుందన్నారు. కార్యకర్తల సంక్షేమానికి నూతన కార్యవర్గం కృషి చేస్తుందన్న ఆశాభావం వ్యక్తం చేశారు.

# ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

**● 40వ రోజు ప్రజల వద్దకు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ కుమార్**




పెదకూరపాడు (చైతన్యరథం): ప్రజా సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ అన్నారు. 40వ రోజు ప్రజల వద్దకు ప్రవీణ్ 100రోజులు 100 గ్రామాలు కార్యక్రమాన్ని అచ్చంపేట మండలం మిట్టపాలెంలో నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా ప్రజల సమస్యలను స్వయంగా విని వాటిని పరిష్కరించే దిశగా అధికారులు పని చేయాలని సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ పాలనపై ప్రజలు సంతృప్తిని వ్యక్తం చేస్తున్నారన్నారు. గత ప్రభుత్వం చేసిన తప్పిదాలతో ప్రజలు తీవ్రంగా ఇబ్బంది పడినట్టు చెప్పారు. ప్రజల వద్దకు పాలన అందించేందుకు ఈ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నట్టు తెలిపారు. తక్షణమే పరిష్కారమయ్యే సమస్యలను పరిష్కరించడంతో పాటు సమయం పట్టే సమస్యలను నిర్ణిత సమయంలో పరిష్కరించేలా పని చేస్తున్నట్టు తెలిపారు. సచివాలయ సిబ్బంది ప్రజలతో మమేకమై వారి సమస్యలను అడిగి తెలుసుకుని వాటిని పరిష్కరించేలా కృషి చేయాలన్నారు. ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరువ చేసేలా పని చేయాలన్నారు. గ్రామ నాయకులు సమన్వయంతో పని చేసి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. అచ్చంపేట మండలంలోని పేదలకు మంజూరైన సిఎంఆర్ఎఫ్ చెక్కులను ఆయన పంపిణీ చేశారు. మండలంలోని 7 మందికి మంజూరైన 6,20,691 రూపాయల చెక్కులను పంపిణీ చేశారు. అనారోగ్యం భారిన పడి వైద్య ఖర్చులతో ఇబ్బంది పడుతున్న కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి భరోసాగా నిలుస్తుందన్నారు.

# మహిళల్లో ఆత్మవిశ్వాసం నింపుతున్న ఎన్.ఐ.ఆర్.డి, ఎఫ్.డి.డి.ఐ సంస్థల శిక్షణా కార్యక్రమం



హైదరాబాద్ / విజయవాడ (చైతన్యరథం): విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని), కేశినేని ఫౌండేషన్, ఎన్.ఐ.ఆర్.డి సంయుక్త ఆధ్వర్యంలో హైదరాబాద్ ఎన్.ఐ.ఆర్.డి. ప్రధాన కార్యాలయంలో హ్యాండ్ మేడ్‌పేపర్ ప్రోడక్ట్స్ తయారీపై నైపుణ్యాభివృద్ధి శిక్షణ పొందుతున్న ఎన్టీఆర్ జిల్లాకి చెందిన ఎస్.హెచ్.జి మహిళలు ఈ శిక్షణను సద్వినియోగ పర్చుకుంటున్నారు. ఫిబ్రవరి 9వ తేదీ నుంచి ఫిబ్రవరి 13వ తేదీ వరకు ఐదు రోజుల పాటు జరిగే ఈ శిక్షణా కార్యక్రమంలో రెండు రోజు మంగళవారం ఎన్.ఐ.ఆర్.డిలో హ్యాండ్ మేడ్ పేపర్ ప్రోడక్ట్స్ తయారీపై ఎస్.హెచ్.జి మహిళలు పొందిన శిక్షణ వివరాలను తెలియజేస్తూ ఎంపీ కేశినేని శివనాథ్, కేశినేని ఫౌండేషన్ కార్యాలయం ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేసింది. హ్యాండ్ మేడ్ పేపర్ ఉత్పత్తుల తయారీకి సంబంధించి గాంధీ హ్యాండ్ మేడ్ పేపర్ యూనిట్ అధికారి జె.రవీంద్రరావు నేతృత్వంలో హ్యాండ్ మేడ్ పేపర్‌ను ఉపయోగించి పేపర్ బాగ్స్, ఫోటో ఫ్రేమ్ ఏ విధంగా తయారు చేయాలి... ఫోటో ఫ్రేమ్ డిజైన్స్, పేపర్ బాగ్స్ తయారీకి మెటీరియల్ సెలక్షన్ గురించి, ఎల్.పోల్డర్ తయారీపై, ఫైల్ తయారీ కోసం కొలతలు ఏ విధంగా తీసుకోవాలి, ఫైల్స్ డిజైన్ ఎలా వుండాలి... హ్యాండ్ ఆన్ పోల్డర్ గురించి అవగాహన శిక్షణ తరగతులు నిర్వహించారు. అనంతరం వీటిని ఎలా తయారు చేయాలో శిక్షణ ఇచ్చారు.

# 108 అంబులెన్స్ సకాలంలో స్పందనతో మరో ఇద్దరికి ప్రాణరక్షణ




శ్రీశైలం (చైతన్యరథం): శ్రీశైలం క్షేత్రంలో భక్తుల రద్దీ తీవ్రంగా పెరగడంతో క్యూ లైన్‌లో నిలబడి ఉన్న ఇద్దరు భక్తులు అస్వస్థతకు గురయ్యారు. వరంగల్‌కు చెందిన ఒక భక్తుడు, కర్నూలు జిల్లాకు చెందిన శివశంకర్ అనే భక్తుడు అకస్మాత్తుగా అస్వస్థతకు గురవడంతో అక్కడే ఉన్న సిబ్బంది వెంటనే 108 అంబులెన్స్ సేవలకు సమాచారం అందించారు. సమాచారం అందిన వెంటనే 108 అత్యవసర వైద్య సేవల సిబ్బంది వేగంగా స్పందించి, సంఘటన స్థలానికి చేరుకుని ప్రాథమిక చికిత్స అందించారు. అనంతరం వారిని తక్షణమే సమీప ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఇద్దరి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని వైద్యులు తెలిపారు. మొన్న ఇదే ప్రాంతంలో ముగ్గురు భక్తుల ప్రాణాలను కాపాడిన 108 సేవలు, నేడు మరో ఇద్దరి ప్రాణాలను కాపాడడం గమనార్హం. భక్తుల రద్దీ ఎక్కువగా ఉన్న సమయంలో 108 అంబులెన్స్ సిబ్బంది చూపిన అప్రమత్తత, వేగవంతమైన సేవలు మరోసారి ప్రజల ప్రాణాలను కాపాడాయి. అత్యవసర పరిస్థితుల్లో 108 సేవలు ఎంత కీలకమో ఈ ఘటన మరోసారి నిరూపించింది. శ్రీశైలానికి వచ్చే భక్తులు తమ ఆరోగ్యంపై జాగ్రత్తలు తీసుకోవాలని, ఏదైనా అత్యవసర పరిస్థితి ఏర్పడితే వెంటనే 108 సేవలను సంప్రదించాలని అధికారులు సూచించారు.

# సొసైటీలకు పెండింగ్ బకాయిలు చెల్లించండి

## కలెక్టర్‌తో భేటీలో కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి వినతి



కోవూరు, (చైతన్యరథం): నియోజకవర్గ పరిధిలో ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు సంబంధించి ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి నెల్లూరు నగరంలోని కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ హిమాన్షు శుక్లాతో చర్చించారు. ధాన్య సేకరణ సందర్భంగా రైతులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను ఆమె జిల్లా కలెక్టర్ దృష్టికి తెచ్చారు. ఈ మేరకు ఆమె మెమోరాండం సమర్పించారు. ధాన్యం సేకరణ సందర్భంగా నియమించే టెక్నికల్ అసిస్టెంట్ల స్థానంలో రైతుల సమస్యలపై అవగాహన కలిగిన విలేజ్ అగ్రికల్చరల్ అసిస్టెంట్లను నియమించాలని కోరారు. ధాన్యం సేకరణలో కీలక పాత్ర పోషించే సహకార సంఘాలకు పౌర సరఫరాల శాఖ నుంచి రావాల్సిన కమీషన్ 2021వ సంవత్సరం నుంచి పెండింగ్‌లో ఉందని సకాలంలో చెల్లించేలా చొరవ తీసుకోవాలని కోరారు. సివిల్ సప్లై వారు కమీషన్ చెల్లించని కారణంగా సహకార సంఘాల నిర్వహణ భారంగా మారిందని వివరించారు. సివిల్ సప్లయ్ అధికారులు రైతులకు సకాలంలో ఖాళీ గోనె సంచులు అందచేసేలా ఆదేశించాలన్నారు. ధాన్యం రవాణా పరంగా రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ఆమె కలెక్టర్ దృష్టికి తెచ్చారు. రబీ సీజన్ ధాన్యం కొనుగోలకు సంబంధించి ఏర్పాట్ల కోసం నెల ముందుగానే సహకార సంఘాలకు అడ్వాన్స్ కమీషన్ చెల్లించాలని కోరారు. దీంతో పాటు నియోజకవర్గంలో జరుగుతున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాలు త్వరితగతిని పూర్తయ్యేలా సహకరించాలని ఆమె అభ్యర్థనతో వెంటనే స్పందించిన కలెక్టర్ కోవూరు నియోజకవర్గ పరిధిలోని వివిధ ప్రాథమిక సహకార సంఘాలకు చెల్లించాల్సిన 6 కోట్ల 89 లక్షల 98 వేల 544 రూపాయల పాత బకాయిలను త్వరగా చెలియించేలా చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్‌ను ఆదేశించారు. సివిల్ సప్లై అధికారులతో సమన్వయం చేసుకొని ఖాళీ గోనె సంచులు, ధాన్యం రవాణా తదితర సమస్యలను పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారిణి అనిత, పెన్నాడెల్టా ఛైర్మెన్ జెట్టి రాజగోపాలరెడ్డి, రాష్ట్ర ఎమ్మెస్ఎంఈ డైరెక్టర్ రావెళ్ల వీరేంద్రనాయుడు, జొన్నవాడ ఆలయ ఛైర్మెన్ తిరుమూరు అశోక్ రెడ్డి, టీడీపీ సీనియర్ నాయకులు కోడూరు కమలాకర్ రెడ్డి, బెజవాడ వంశీకృష్ణారెడ్డి, ఇంతా మల్లారెడ్డి, కేవీ శేషయ్య తదితరులు పాల్గొన్నారు.



రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ నూతన విగ్రహ ఏర్పాటుపై జరిగిన సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే, ఒంగోలు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు ఇతీ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి

# చంద్రబాబు చొరవతోనే పుంగమ్మ చెరువుకు జలకళ

## జలహారతి సందర్భంగా చల్లా రామచంద్రారెడ్డి

పుంగనూరు, (చైతన్యరథం): 2024 ఎన్నికల సమయంలో పుంగునూరు ప్రజలకు పుంగనూరు నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జ్ చల్లా రామచంద్రారెడ్డి ఇచ్చిన మాట మేరకు హంద్రీనీవా కాలువ ద్వారా నీటిని పుంగమ్మ చెరువు మళ్లించి చెరువుకు నీరందించారు. ఈ సందర్భంగా చల్లా రామచంద్ర రెడ్డి మాట్లాడుతూ 1998వ సంవత్సరంలోనే హంద్రీనీవా కాలువలకు శంకుస్థాపన చేసిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబుదేనన్నారు. చంద్రబాబు నాయుడు ఇరిగేషన్ మీద ప్రత్యేక దృష్టి ఉంచి హంద్రీనీవా కాలవలను పూర్తి చేసి రాష్ట్రంలోనే ప్రతి ఎకరాకు నీరు అందించాలని దృఢ సంకల్పంతో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టి. ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటున్నారని తెలియజేశారు. ఈ సందర్భంగా నీటి సంఘాల రైతులు పుంగమ్మ చెరువు రాయకట్టు రైతులు కూటమి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని పుంగమ్మ చెరువుకు జలహారతి కార్యక్రమాన్ని నిర్వహించారు. రైతుల సంతోషంతో వరి నాట్లు వేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.

# ఇంటి ముంగిటకే 'నారాయణ హెల్త్ ఆన్ వీల్స్'



నెల్లూరు, (చైతన్యరథం): నగర నిరుపేదల ఆరోగ్యమే లక్ష్యంగా మంత్రి పొంగూరు నారాయణ ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన 'నారాయణ హెల్త్ ఆన్ వీల్స్' వైద్య సేవలు పేదల పాలిట సంజీవనిలా మారాయి. సుమారు 3 కోట్ల వ్యయంతో అత్యాధునిక సాంకేతికతతో రూపొందించిన ఈ మొబైల్ ఆసుపత్రి, తాజాగా ఈరోజు మంగళవారం 48వ డివిజన్ మీరామొహిద్దీన్ దర్గా సమీపంలో వైద్య శిబిరాన్ని నిర్వహించింది. డివిజన్ డివిజన్ ఇంచార్జ్ ఇంతియాజ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో వందలాది మంది ప్రజలు ఉచిత వైద్య సేవలను వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా ఇంతియాజ్ మాట్లాడుతూ ఈ వాహనంలో 12 రకాల రక్త పరీక్షలు, ఎక్స్-రే, ఈసీజీ వంటి డయాగ్నోస్టిక్ సేవలతో పాటు, నిపుణులైన ఫిజీషియన్లు మరియు కంటి వైద్యులు అందుబాటులో ఉండి ఉచితంగా పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారని, ముఖ్యంగా అత్యంత ఖరీదైన క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలను ఉచితంగా నిర్వహిస్తుండటం విశేషం అన్నారు. ఇక్కడ నయం కాని జబ్బులు ఉన్నవారిని ప్రత్యేక బస్సుల్లో ఉచితంగా నారాయణ ఆసుపత్రికి తరలించి, ఆరోగ్యశ్రీ ద్వారా శస్త్రచికిత్సలు పూర్తి చేసి, భోజన వసతి కల్పించి తిరిగి క్షేమంగా వారి ఇళ్లకు చేరుస్తున్నారన్నారు.

వారానికి మూడు రోజుల పాటు నగరంలోని వివిధ డివిజన్లలో పర్యటిస్తున్న ఈ సంచార వాహనం, ముఖ్యంగా మురికివాడల ప్రజలకు కార్పొరేట్ వైద్యాన్ని ముంగిటకే తెస్తూ మంత్రి నారాయణ సేవా నిరతికి నిదర్శనంగా నిలుస్తోందని తెలిపారు..ఈ కార్యక్రమంలో డివిజన్ టీడీపీ అధ్యక్షుడు పెంచలయ్య, క్లస్టర్ ఇన్చార్జ్ జాఫర్ భాయ్, బూత్ కన్వీనర్ నౌషాద్ భాయ్, ఫయాజ్ భాయ్, గోపి, సురేష్, నాగేశ్వరరావు తదితరులు పాల్గొని సేవా కార్యక్రమాలను సమన్వయం చేశారు.



ఉదయం ఒంగోలు నగరంలోని కార్పొరేషన్ కార్యాలయంలోని కౌన్సెల్ సమావేశంలో పాల్గొన్న రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షుడు ఒంగోలు శాసనసభ్యుడు దామచర్ల జనార్దన్ రావు



# కందుకూరులో ఉత్సాహంగా 2కే రన్

## పాల్గొన్న ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు, దామచర్ల సత్య తదితరులు



సింగరాయకొండ, (చైతన్యరథం): ఈనెల 14, 15 తేదీలలో సింగరాయకొండ మండలం పాకాల వద్ద బీచ్ ఫెస్టివల్ నిర్వహిస్తున్న సందర్భంగా ఆ కార్యక్రమం పై ప్రజల్లో అవగాహన పెంచేందుకు కందుకూరు పట్టణంలో మంగళవారం 2కే రన్ నిర్వహించారు. స్థానిక ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు, రాష్ట్ర మారీ టైం బోర్డు ఛైర్మన్ దామచర్ల సత్య, జెడ్పి సీఈవో చిరంజీవి, సబ్ కలెక్టర్ హిమవంశీ, డీఎస్పీ బాలసుబ్రమణ్యం, మున్సిపల్ కమిషనర్ అనూష, ఎంపీడీవో రత్నజ్యోతి తో సహా అనేకమంది అధికారులు నాయకులు కార్యక్రమంలో పాల్గొన్నారు. వివిధ పాఠశాలలు, కాలేజీల నుంచి వేల సంఖ్యలో తరలివచ్చిన విద్యార్థులు... ఆటపాటలతో ఉత్సాహంగా గడుపుతూ సందడి చేశారు. కోటారెడ్డి హాస్పిటల్ జంక్షన్ నుంచి పోస్ట్ ఆఫీస్ సెంటర్ మీదుగా ఎన్టీఆర్ సర్కిల్ వరకు ఈ కార్యక్రమం కొనసాగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ మన కందుకూరుకు దగ్గరలోని పాకల వద్ద ఈనెల 14,15 తేదీల్లో రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిర్వహించబోతున్న బీచ్ ఫెస్టివల్ లో అందరూ పాల్గొనాలని, కుటుంబ సభ్యులతో తరలివచ్చి సంతోషంగా గడపాలని పిలుపునిచ్చారు. ప్రజలకు వినోదం, ఉల్లాసం అందించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఇలాంటి కార్యక్రమాలు చేపడుతున్నారని అన్నారు. నిత్యం ఒత్తిడితో, ఉరుకులు పరుగులతో జీవనం సాగుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో... బీచ్ ఫెస్టివల్ లాంటి కార్యక్రమాలు ఎంతో ఊరటనిస్తాయని పేర్కొన్నారు. మారిటైం బోర్డు ఛైర్మన్ దామచర్ల సత్య మాట్లాడుతూ రెండు రోజులపాటు నిర్వహించబోయే బీచ్ ఫెస్టివల్ లో అనేక వినోద కార్యక్రమాలు ఉంటాయన్నారు. అనేక సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు బీచ్ అందాలను తిలకించేందుకు హెలికాప్టర్ రైడ్ కూడా ఏర్పాటు చేసినట్లు చెప్పారు. మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి, టూరిజం కార్పొరేషన్ ఛైర్మన్ నూకసాని బాలాజీ, ఇంకా ఇతర నాయకుల సహకారంతో బీచ్ ఫెస్టివల్ నిర్వహిస్తున్నామని, కందుకూరు చుట్టుపక్కల ప్రజలంతా ఈ వేడుకల్లో పాలుపంచుకోవాలని దామచర్ల సత్య ఆహ్వానించారు. అలాగే యువ ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు సారథ్యంలో కందుకూరు నియోజకవర్గం పారిశ్రామిక కేంద్రంగా మారబోతోందని సత్య చెప్పారు. లక్షల కోట్ల రూపాయలతో పరిశ్రమలు రాబోతున్నాయని అన్నారు. కందుకూరు ప్రాంతంలో ఉద్యోగ ఉపాధి అవకాశాలు పెద్ద ఎత్తున లభిస్తాయని చెప్పారు. తమ ప్రభుత్వం ప్రజల కోసం, వారి అభివృద్ధి కోసం అంకితభావంతో పనిచేస్తుందని దామచర్ల సత్య పేర్కొన్నారు. అంతకుముందు కోటారెడ్డి హాస్పిటల్ జంక్షన్ వద్ద, సభా వేదికపై నాయకులు అధికారులు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అక్కడ నుంచి విద్యార్థులు నినాదాలు చేసుకుంటూ ఉల్లాసంగా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కందుకూరు పట్టణ పార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, రాష్ట్ర విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ చిలకపాటి మధుబాబు, కూటమి పార్టీ నేతలు అధికారులు, ఫ్రైడ్ మీడియా ఈవెంట్స్ ప్రతినిధులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# తిమ్మమాంబ సన్నిధిలో మహాశివరాత్రి ఏర్పాట్లు

## పరిశీలించిన కదిరి శాసనసభ్యుడు కందికుంట వెంకటప్రసాద్



కదిరి, (చైతన్యరథం): సత్య సాయి జిల్లా కదిరి నియోజకవర్గం నంబుల పూలకుంట మండలం తిమ్మమ్మ మర్రిమాను తిమ్మమాంబ గ్రామ మహోత్సవాలను ఎన్నడు లేని విధంగా అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహిస్తాం, ఈశా ఫౌండేషన్ సద్గురు వారి అధ్వర్యంలో భక్తి సంస్కృతిక కార్యక్రమాలు 14,15,16, తేదీలలో 3 రోజులు పాటు ఉత్సవాలను కనివిని ఎరుగని రీతిలో నిర్వహించి, తిమ్మమ్మ మర్రిమాను క్షేత్రాన్ని పెద్ద స్థాయిలో పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతాం, ఇక్కడకి వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా పకడ్బందీగా ఏర్పాట్లు పై ఉన్నత అధికారులతో సమీక్ష నిర్వహించి దగ్గర ఉండి అక్కడ జరుగుతున్న ఏర్పాట్లను పరిశీలించి ఎటువంటి లోపాలు లేకుండా దిగ్విజయంగా ఉత్సవాలను విజయవంతంగా చేయాలని, అదేవిధంగా భద్రతాపరంగా ఎటువంటి లోపాలు లేకుండా భక్తులకు ఇబ్బందులు లేకుండా పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని అధికారులకు ఆదేశించడం జరిగింది. తిమ్మమాంబ ఉత్సవాలలో పెద్ద ఎత్తున గ్రామ ప్రజలు, జిల్లా నలుమూలల నుంచి పెద్ద ఎత్తున తిమ్మమ్మ మర్రిమాను మహా శివరాత్రి ఉత్సవాలకు ఇదే నా ఆహ్వానంగా భావించి ప్రతి ఒక్కరూ పాల్గొని శివానుగ్రహం పొందాలని కదిరి శాసనసభ్యుడు కందికుంట వెంకటప్రసాద్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

**పార్లమెంట్ సమావేశాల సందర్భంగా నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని ఢిల్లీలోని పార్లమెంట్ ఆవరణలో మర్యాదపూర్వకంగా కలిసిన తెలుగుదేశం పార్టీ జిల్లా నాయకులు కేతంరెడ్డి వినోద్ రెడ్డి, జనసేన పార్టీ నాయకులు గుడి హరి రెడ్డి. సరికొత్త పార్లమెంట్ భవనం, దేశ భవిష్యత్తుకు మార్గనిర్దేశం చేస్తూ, భారతీయ సంస్కృతీని ప్రతిబింబిస్తూ ప్రజాస్వామ్య విలువలకు నిలువుటద్దంగా దర్శనం ఇవ్వడం ఆనందాన్నిస్తోందని వారు పేర్కొన్నారు.**



# తోలుబొమ్మలాట కళాకారుల సమస్యల పరిష్కారానికి కృషి

## ధర్మవరం టీడీపీ ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్ హామీ



ధర్మవరం, (చైతన్యరథం): తోలుబొమ్మలాటను వృత్తిగా చేసుకొని జీవనం సాగిస్తున్న తమ సమస్యలను పరిష్కరించాలని ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్ కళాకారులు కోరారు. అనంతపురంలోని క్యాంపు కార్యాలయంలో తోలుబొమ్మలాట కళాకారులు టీడీపీ నాయకులతో పరిటాల శ్రీరామ్‌ను కలిశారు. కండేగంగాధర్, షిండే శ్రీనివాసులు, కండే రామాంజినేయులు, తులసీరావులు 25వ వార్డు టీడీపీ ఇన్చార్జ్ భీమనేని ప్రసాద్ నాయుడు, చీమల రామాంజి, చీమల సూరిలతో పాటు శ్రీరామ్ ను కలిసి సమస్యలను వివరించారు. అనంతరం ఆయనకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా తోలు బొమ్మలాట కళాకారులు మాట్లాడుతూ... దేశవాప్తంగా తోలుబొమ్మలాట కళకు గుర్తింపు ఉందని.. ఆ కళను నమ్ముకొని అనేక మంది జీవిస్తున్నారన్నారు. అయితే కళాకారుల కుటుంబాలవారు ఆర్థికంగా, సామాజికంగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. తోలుబొమ్మలాట వాళ్లకు గతంలో కులం గుర్తింపు లేక ఏ విధమైన జాబితాలో లేక కుల ధ్రువీకరణ పత్రాలు లేక అనేక సమస్యలను ఎదుర్కొన్నామన్నారు. 2008సం నుండి 16సం వత్సరాల పాటు నిర్విరామంగా కృషిచేశామని 2023 మే 20వతేదీన గత రాష్ట్ర ప్రభుత్వం జీఓ నెంబరు 08 సీరియల్ నెంబర్ 25గా పరిగణిస్తూ తోలుబొమ్మలాట కళాకారులకు బీసీ(బీ)గా గుర్తిస్తూ వెనుకబడిన జాబితాలోకి చేర్చిందన్నారు. అయితే తెలంగాణ తోలుబొమ్మలాట కళాకారులకు 2020 లో బీసీ(ఏ)గా జాబితాలో చేర్చిందన్నారు. ఇదే విషయాన్ని ఇప్పటి రాష్ట్ర బీసీకమిషన్ చైర్మన్ అంబటి శంకరనారాయణకు తెలియజేశామన్నారు. మన రాష్ట్రంలో కూడా తోలుబొమ్మలాట కళాకారులను తెలంగాణలో మాదిరిగా బీసీ(బీ) జాబితాలో ఉన్న మమ్మల్ని బీసీ(ఏ)లోకి మార్చేవిధంగా చూడాలన్నారు. సంచార జాతులలో భాగమైన మమ్మల్ని మోస్ట్ బ్యాక్వర్డ్ క్యాస్ట్ కార్పొరేషన్ పరిధిలోకి తీసుకొచ్చే విధంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేయాలని పరిటాల శ్రీరామ్‌ను కోరారు. కళాకారుల సమస్యల పరిష్కరించడంతోపాటు తోలు బొమ్మలాట శిక్షణ కేంద్రాలను ప్రభుత్వ సహకారంతో నిష్ణాతులైన కళాకారులను నియమించి వారికి నెల వారీ వేతనాలు ఇప్పించాలని కోరారు. తోలుబొమ్మలాట కళాకారుల పిల్లలచే శిక్షణతీసుకొనే పిల్లలకు స్టైఫండ్ రూపంలో ఉపాది కల్పించి శిక్షణ శిబిరాలను నిర్వహించుకొనేందుకు ఆయా ప్రాంతాలలో కళామందిరాలను ఏర్పాటు చేయాలన్నారు. తద్వారా తోలుబొమ్మలాట అంతరించపోకుండా ఉంటుందన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానాల్లో ఉచితంగా కళాకారులకు కళా ప్రదర్శనలు ప్రదర్శించే అవకాశం కల్పించే విధంగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని పరిటాల శ్రీరామను కోరారు. అదేవిధంగా తోలుబొమ్మలాట కళాకారులకు రూ.10వేలు పింఛన్ ఇప్పించి అర్హులైన కళాకారులకు గుర్తింపు కార్డులు కూడా ఇప్పించేలా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేలా చూడాలని కళాకారులు కోరారు. దీనిపై పరిటాల శ్రీరామ్ స్పందిస్తూ కచ్చితంగా తోలుబొమ్మల కళాకారుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానన్నారు. ఈ కళ ద్వారా ఇప్పటికే జాతీయ స్థాయిలో ధర్మవరం కు గుర్తింపు వచ్చింది అన్నారు. తోలుబొమ్మలాట అన్నది అంతరించిపోకుండా కళాకారులు చేస్తున్న కృషి ఎనలేనిదని వారికి ప్రభుత్వం కచ్చితంగా అండగా ఉంటుందని శ్రీరామ్ స్పష్టం చేశారు.



# గెట్ రెడీ ఫర్ పాకల బీచ్ ఫెస్టివల్!

దర్శి, (చైతన్యరథం): పొదిలిలో జరిగిన 2ఖ రన్‌లో డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి పాల్గొన్నారు. ఈ నెల 14, 15 తేదీల్లో పాకల బీచ్ ఫెస్టివల్‌పై అవగాహన కల్పించేందుకు మార్కాపురం నియోజకవర్గం, పొదిలి టౌన్ లో నిర్వహించిన 2కే రన్‌లో ఆంధ్రప్రదేశ్ మరిటైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్యతో పాటు కలిసి పాల్గొన్న దర్శి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ, టీడీపీ యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్, మార్కాపురం, గిద్దలూరు శాసనసభ్యుడు కందుల నారాయణ రెడ్డి, ముత్తుముల అశోక్ రెడ్డి, యర్రగొండపాలెం టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్సన్ బాబు పాల్గొన్నారు. ఈనెల 14, 15 తేదీల్లో జరగనున్న పాకల బీచ్ ఫెస్టివల్‌ను విజయవంతం చేయాలని డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా లోని ప్రముఖ నాయకులు, స్వచ్ఛంద సంస్థలు, విద్యార్థులు, యువకులు పాల్గొన్నారు.

# ప్రజా ఆరోగ్యమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

## కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి

కోవూరు, (చైతన్యరథం): అభివృద్ధి అంటే శంకుస్థాపనలు చేయడం ఒక్కటే కాదని తల పెట్టిన పనిని పూర్తి చేసి ప్రజలకు అంకితం చేయడమని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పేర్కొన్నారు. బుచ్చిరెడ్డి పాళెం పట్టణం 1 వ వార్డులోని కట్టుబడి పాళెంలో ఆమె 1 కోటి 16 లక్షలు వెచ్చించి నిర్మించిన అర్బన్ హెల్త్ సెంటర్ ప్రారంభోత్సవం చేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ ప్రజా ఆరోగ్యమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందన్నారు. గతంలో వైద్య సేవలు అందుబాటులో లేక కట్టుబడి పాళెం వాసులు దగ్గర్లో వున్న బుచ్చికో, నెల్లూరుకో పోవాల్సి వచ్చేదని ఇక్కడే అర్బన్ హెల్త్ సెంటర్ ప్రారంభించాక ఆ అవసరం తప్పిందన్నారు. గత ప్రభుత్వం 5 సంవత్సరాల క్రితం శంఖుస్థాపన చేసిన అర్బన్ హెల్త్ సెంటర్ తన హయాంలో పూర్తి కావడం సంతోషంగా ఉందన్నారు. చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం అధికారంలోనికి వచ్చాక అసంపూర్తిగా వదిలేసిన చాలా భవనాల నిర్మాణాలు పూర్తి చేసి ప్రజా వినియోగం లోనికి తెచ్చామన్నారు. ప్రజావసరాలను గుర్తించి ప్రజాధనం సద్వినియోగం చేయడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందనన్నారు. ఇకపై అత్యవసర ప్రాథమిక చికిత్స కోసం పట్టణాలకు పరుగులు తీయాల్సిన అవసరం లేదని ప్రజావసరాల కోసం నిర్మించిన ఈ అర్బన్ హెల్త్ సెంటర్ ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రైవేట్ ఆస్పత్రులకు వెళ్లే స్తోమత లేని నిరుపేదలే ప్రభుత్వ ఆసుపత్రులకు వస్తుంటారని వారి పట్ల సానుభూతి చూపాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి గారు వైద్య సిబ్బందికి సూచించారు. 24 గంటలు వైద్య సేవలు అందుబాటులో వుండేలా చూడాలని డాక్టర్లను కోరారు. త్వరలోనే ఈ అర్బన్ హెల్త్ సెంటర్ కు కావాల్సిన వైద్య పరికరాలు సమకూరుస్తానన్నారు. మెరుగైన వైద్యం అందించాలన్న లక్ష్యంతో ప్రభుత్వం వైద్యం కోసం ఖర్చు పెట్టే కోట్లాది రూపాయలు క్షేత్రస్థాయిలో ప్రజలకు అందేలా చూడాల్సిన బాధ్యత డాక్టర్లపై వుందని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ఆరోగ్యశాఖాధికారి సుజాత, బుచ్చిరెడ్డి పాళెం మున్సిపల్ కమీషనర్ డి బాలకృష్ణ, మున్సిపల్ ఛైర్ పర్సన్ మోర్ల సుప్రజ, స్థానిక కౌన్సిలర్ కత్తి నాగరాజు, జిల్లా టిడిపి ఉపాధ్యక్షులు ఎంవి శేషయ్య, టిడిపి పట్టణ అధ్యక్షులు గుత్తా శ్రీనివాసరావు, టిడిపి గౌరవ అధ్యక్షులు టంగుటూరి మల్లారెడ్డి, మాజీ జొన్నవాడ ఆలయ ఛైర్మెన్ పుట్టా సుబ్రహ్మణ్యం నాయుడు, టిడిపి నాయకులు నెల్లూరు ప్రభాకర్ రెడ్డి, నందకుమార్ మరియు బుచ్చి పట్టణ వైస్ ఛైర్మెన్లు, కౌన్సిలర్లు తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.



**ఒంగోలు నగరంలోని కార్పొరేషన్ కార్యాలయంలోని కౌన్సెల్ సమావేశంలో పాల్గొన్న రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు, ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ రావు**

# అప్పటి వరకూ సభకు దూరం

## లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా కీలక నిర్ణయం



లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా కీలక నిర్ణయం తీసుకున్నారు. అవిశ్వాస తీర్మానం పై చర్చ పూర్తయ్యేంత వరకూ సభకు దూరంగా ఉండాలని నిర్ణయం తీసుకున్నారు. స్పీకర్‌ను తొలగించాలంటూ అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టేందుకు లోక్‌సభ సెక్రటరీకి కాంగ్రెస్ నోటీసు ఇచ్చిన నేపథ్యంలో ఓం బిర్లా ఈ నిర్ణయం తీసుకున్నారు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చలో రాహుల్ గాంధీకి స్పీకర్ అవకాశం ఇవ్వలేదని, నిలదీసిన 8 మంది ఎంపీలపై సస్పెన్స్ వేటువేశారని విపక్షాలు తప్పుపడుతున్నాయి. విపక్షానికి చెందిన మహిళా ఎంపీలు దాడికి ప్రయత్నిస్తారనే సమాచారంతో ప్రధాని ప్రసంగం లేదని సభాపతి స్థానం నుంచి ఓం బిర్లా ప్రకటించడం, మహిళా ఎంపీలపై తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేసిన బీజేపీ ఎంపీపై స్పీకర్ ఎలాంటి చర్యలు తీసుకోకపోవడాన్ని విపక్షాలు విమర్శిస్తున్నాయి. ఈ క్రమంలో 118 మంది సభ్యుల సంతకాలతో మంగళవారం ఉదయం లోక్‌సభ సెక్రటరీ జనరల్‌కు విపక్షాలు అవిశ్వాస తీర్మానం నోటీసు అందజేశాయి. కాగా, దీనికిముందు అధికార పార్టీకి తలొగ్గి తమపై నిరాధారమైన ఆరోపణలు చేశారంటూ ఓం బిర్లాకు రాసిన లేఖలో కాంగ్రెస్ మహిళా ఎంపీలు నిరసన తెలిపారు.

# కాంగ్రెస్ నేతలపైరూ. 500 కోట్ల పరువునష్టం దావా


## అస్సాం సీఎం హిమంత విశ్వశర్మ నిర్ణయం

అసెంబ్లీ ఎన్నికలు త్వరలో జరగనున్నాయి. ఎన్నికలు సమీపిస్తున్న వేళ అధికార, ప్రతిపక్ష నేతల మధ్య మాటల యుద్ధం తారాస్థాయికి చేరింది. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ, ఆయన కుటుంబ సభ్యులు దాదాపు 1200 బిఘాల(భూమిని కొలిచే పరిమాణం) భూమిని ఆక్రమించారంటూ కాంగ్రెస్ నేతలు ఆరోపించారు. దీనిపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసిన సీఎం.. తన ప్రతిష్టకు భంగం కలిగించేలా ఆరోపణలు చేసిన కాంగ్రెస్ నేతలపై రూ.500 కోట్లకు పరువు నష్టం దావా వేస్తున్నట్లు ప్రకటించారు. ఈ మేరకు సీఎం హిమంత బిశ్వ శర్మ మీడియాతో మాట్లాడుతూ..' కాంగ్రెస్ నేతలు నాపై తప్పుడు, దురుద్దేశపూర్వకంగా పరువుకు నష్టం కలిగించే ఆరోపణలు చేశారు. జితేంద్ర సింగ్, భూపేంద్ర సింగ్ బఘేల్, గౌరవ్ గొగొయ్‌ల నుంచి రూ.500 కోట్ల నష్ట పరిహారం కోరుతూ దావా వేశాను' అని ఎక్స్ వేదికగా పేర్కొన్నారు. అంతకుముందు సోమవారం జరిగిన విలేకర్ల సమావేశంలో కాంగ్రెస్ నేత గొగొయ్ మాట్లాడుతూ ఓ వర్గంపై ముఖ్యమంత్రి విద్వేష వ్యాఖ్యలు చేశారని ఆరోపించారు.



# బాబ్రీ పునర్నిర్మాణం అసాధ్యం

## ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ స్పష్టీకరణ



అయోధ్యలో బాబ్రీ మసీదు పునర్నిర్మాణం అసాధ్యమని ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ స్పష్టం చేశారు. బారాబంకిలోని శ్రీరామ్ జానకి ఆలయంలో మంగళవారం జరిగిన 10వ శ్రీ హనుమాన్ విరాట్ మహాయజ్ఞం, శ్రీ రామార్చా పూజా కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... కొందరు అవకాశవాదులు ఉంటారని, వారికి కష్టాలు వచ్చినప్పుడే రాముడు గుర్తుకు వస్తాడని, ఇతర సమయాల్లో తలవను కూడా తలవరని అన్నారు. అందువల్లే రాముడు కూడా వాళ్లను మరిచిపోతాడని చెప్పారు. 'రాముని భక్తులపై బుల్లెట్లు కురిపించి, రాముడి సేవకు అవాంతరాలు కల్పించే రామద్రోహులకు ఇక్కడ చోటులేదు. బాబ్రీ మసీదును పునర్నిర్మిస్తామని కలలు కంటున్న వారికి ఒకటే చెప్పదలచుకున్నారు. అలాంటి తీర్పుదినం (ఖయామత్) ఎప్పటికీ రాదు' అని స్పష్టం చేశారు. 'ఖయామత్ రోజు ఒకటి వస్తుందంటూ ఎదురుచూపులు చూస్తూ జీవితం గడిపేయవద్దు. హిందూస్థాన్‌లో కలిసి జీవించడం నేర్చుకోవాలి. ఈ ధరిత్రి చట్టాలను గౌరవించాలి. మీరు చట్టాన్ని గౌరవించి, ఆ ప్రకారం నడుచుకుంటే లబ్ధి పొందుతారు. లేదంటే మార్గం చాలా స్పష్టంగా ఉంది. చట్టాన్ని ధిక్కరించి ముందుకు వెళ్లే వాళ్లు నరకానికే వెళ్తారు. చట్టాన్ని ధిక్కరించగలమని ఎవరైనా అనుకున్నా, స్వర్గానికి వెళ్తామని అనుకున్నా వారి కలలు ఎప్పటికీ కల్లలుగానే మిగిలిపోతాయి' అని యోగి పేర్కొన్నారు.



# కలశయాత్రలో తొక్కిసలాట

## వృద్ధురాలి మృతి, పలువురికి గాయాలు

మధ్యప్రదేశ్‌లోని గ్వాలియర్ జిల్లా దాబ్రా పట్టణంలో మంగళవారం విషాద ఘటన చోటుచేసుకుంది. నవగ్రహ ఆలయం ప్రారంభోత్సవానికి బయలుదేరిన కలశ యాత్రలో ఒక్కసారిగా తొక్కిసలాట చోటుచేసుకుని 70 ఏళ్ల మహిళ ప్రాణాలు కోల్పోయింది. మరో ఏడుగురు మహిళలు గాయపడ్డారు. వీరిలో ఒక మైనర్ బాలిక ఉంది. గాయపడిన నలుగురిని చికిత్స కోసం గ్వాలియర్‌కు తరలించగా, మరో ముగ్గురికి దాబ్రాలో చికిత్స అందిస్తున్నారు. కలశ యాత్రలో పాల్గొనేందుకు మంగళవారం ఉదయం దాబ్రా స్టేడియం వద్దకు పెద్దఎత్తున మహిళలు చేరుకున్నారని, కలశాల పంపిణీ జరుగుతుండగా తోపులాట చోటుచేసుకుందని గ్వాలియర్ కలెక్టర్ రుచిక చౌహాన్ తెలిపారు. ఈ ఘటనలో 70 ఏళ్ల మహిళ మృతిచెందినట్లు చెప్పారు. పరిస్థితిని వెంటనే అదుపులోకి తెచ్చామని, కలశ యాత్ర ముందుగు సాగేందుకు అవసరమైన ఏర్పాట్లు చేశామని వివరించారు. పెద్దఎత్తున మహిళలు తోసుకురావడంతో పరిస్థితి అదుపుతప్పినట్లు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. ఈ ఘటన అనంతరం కలశయాత్ర ముందుగా నిర్దేశించిన మార్గాల్లో బయలుదేరి నవగ్రహ ఆలయానికి చేరుకున్నట్లు జిల్లా యంత్రాంగం తెలిపింది.

# కర్ణాటక బడ్జెట్ సమావేశాలకు డీసీఎం డీకే గైర్హాజరు

కర్ణాటకలో నాయకత్వ మార్పు జరగనుందంటూ వస్తున్న ఊహాగానాలు తగ్గుముఖం పట్టడం లేదు. కర్ణాటక వార్షిక బడ్జెట్ కీలక సమావేశానికి ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ గైర్హాజరు కావడం, ఢిల్లీకి బయలుదేరి వెళ్లడంతో మరోసారి ఈ ఊహాగానాలు ఊపందుకున్నాయి. అయితే ఈ ఊహాగానాలను ముఖ్యమంత్రి సిద్దరామయ్య మంగళవారం తోసిపుచ్చారు. అస్సాం ఎన్నికలకు సంబంధించిన ఏఐసీసీ సమావేశాల్లో పాల్గొనేందుకు ఢిల్లీ వెళ్తున్నట్లు తనకు డీకే శివకుమార్ లేఖ రాసినట్టు చెప్పారు. దీంతో ఆయన లేకుండానే బడ్జెట్ సమావేశం జరుగుతుందన్నారు. త్వరలో జరుగనున్న అస్సాం అసెంబ్లీ ఎన్నికలకు ఆ రాష్ట్ర ఇన్‌ఛార్జిగా డీకే శివకుమార్‌ను ఏఐసీసీ ఇటీవల నియమించింది.

# మైసూర్ శాండల్ సోప్ ప్రచారకర్తగా తమన్నా






కర్ణాటకకు చెందిన 108ఏళ్ల వారసత్వ సంపద అయిన 'మైసూర్ శాండల్ సోప్' గురించి ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. తాజాగా.. ఈ ఉత్పత్తులకు కొత్త బ్రాండ్ అంబాసిడర్ వచ్చింది. 'కర్ణాటక సోప్స్ అండ్ డిటర్జెంట్స్ లిమిటెడ్) బ్రాండ్ అంబాసిడర్‌గా సినీ నటి తమన్నా భాటియాను ఎంపిక చేసింది ఆ రాష్ట్ర ప్రభుత్వం. ఆమె రెండేళ్ల పాటు మైసూర్ శాండల్ సోప్, ఇతర ఉత్పత్తులకు అంబాసిడర్‌గా కొనసాగనున్నారు. ఈ ఒప్పంద కాలంలో ఆమె.. ఇతర ప్రైవేట్ కంపెనీలకు చెందిన ఎలాంటి ఉత్పత్తులకూ ప్రచారం కల్పించకూడదు. ఈ మేరకు కర్ణాటక రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి ఎం.బి.పాటిల్ మంగళవారం మీడియాతో మాట్లాడారు. చారిత్రక మైసూర్ శాండల్ సోప్‌ను సరికొత్త, ఆధునిక రూపురేఖలతో తిరిగి మార్కెట్లో ప్రవేశపెడుతున్నట్లు ఆయన ప్రకటించారు. యువతను ఆకట్టుకోవడం ద్వారా కంపెనీ ఉత్పత్తులకు మార్కెట్‌లో మరింత ప్రాచుర్యం కల్పించే వ్యూహంలో భాగంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు పాటిల్ తెలిపారు. సోషల్ మీడియాలో 30 లక్షలకు పైగా ఫాలోవర్లు ఉన్న తమన్నాను బ్రాండ్ అంబాసిడర్‌గా ఎంపిక చేయడం ద్వారా.. ముఖ్యంగా ఉత్తర భారతదేశ మార్కెట్లలో తమ కంపెనీ ఉత్పత్తుల డిమాండ్ పెంచవచ్చని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. 2030 నాటికి ఈ సంస్థ వార్షిక టర్నోవర్‌ను రూ.5,000 కోట్లకు పెంచడమే లక్ష్యమని మంత్రి పాటిల్ తెలిపారు.

## హెచ్-1బీ రద్దుకు బిల్లు:
# ఐటీ నిపుణులకు భారీ షాక్




అమెరికా చట్టసభలో కీలక పరిణామం చోటు చేసుకుంది. అక్కడ నివసిస్తూ ఉద్యోగాలు చేస్తున్న వేలాది భారతీయ ఐటీ నిపుణులకు షాకిచ్చే పరిణామమది. హెచ్-1బీ వీసా కార్యక్రమాన్ని పూర్తిగా రద్దు చేయాలని కోరుతూ ఫ్లోరిడాకు చెందిన రిపబ్లికన్ ప్రతినిధి గ్రెగ్ స్టూబ్ ప్రతినిధుల సభలో బిల్లును ప్రవేశపెట్టారు. 'ఎండింగ్ ఎక్స్‌ప్లాయిటేటివ్ ఇంపోర్టెడ్ లేబర్ ఎగ్జెంప్షన్స్ యాక్ట్' పేరిట బిల్లును ప్రతిపాదించారు. అమెరికా ఇమ్మిగ్రేషన్ చట్టాలను సవరించి హెచ్-1బీ వీసా విధానానికి పూర్తిగా స్వస్తి పలకడం బిల్లు ముఖ్యోద్దేశం. అమెరికా పౌరుల సంక్షేమంకంటే విదేశీ కార్మికులకు ప్రాధాన్యమివ్వడం అమెరికా జాతి ప్రయోజనాలకు విరుద్ధమని గ్రెగ్ వాదిస్తున్నారు. కార్పొరేట్ సంస్థలు తక్కువ వేతనాలకే విదేశీయులను తెచ్చుకుంటూ అమెరికా యువతకు దక్కాల్సిన ఉద్యోగాలను హరిస్తున్నాయని, అమెరికా పిల్లల కోసం 'అమెరికన్ డ్రీమ్'ను కాపాడాలంటే ఈ దోపిడీని అరికట్టాలని చెబుతున్నారు. అందుకే ఈ బిల్లును ప్రతిపాదిస్తున్నట్టు చెప్పారు. ఒకవేళ బిల్లు చట్టంగామారితే అమెరికాలో స్థిరపడాలనుకునే లక్షలాది భారత టెకీల ఆశలపై నీళ్లు చల్లినట్లే.

హెచ్-1బీ వీసా పొందుతున్న వారిలో 80 శాతానికిపైగా భారతీయులు, చైనీయులే. ఇప్పటికే ట్రంప్ ప్రభుత్వం కొత్త హెచ్-1బీ వీసా నిబంధనలను కఠినతరం చేసింది. కొత్త వీసాలపై లక్ష డాలర్ల భారీ రుసుమును విధించి షాక్ ఇచ్చింది. పైగా లాటరీ విధానానికి బదులు ఎక్కువ జీతమిచ్చే ఉద్యోగాలకు ప్రాధాన్యం ఇవ్వనున్నారు. తక్కువ జీతం లేదా ఎంట్రీ లెవల్ ఉద్యోగులకు వీసా ఎంపిక ప్రక్రియలో తక్కువ ప్రాధాన్యముంటుంది. ఫిబ్రవరి 27నుంచి ఈ విధానం అమల్లోకి రానుంది. ట్రంప్ ప్రభుత్వ కఠిన విధానాలకు తోడు ఈ కొత్త బిల్లు అమెరికా వెళ్లాలనుకునే భారతీయుల్లో తీవ్ర ఆందోళన కలిగిస్తోంది.

# తెరపైకొచ్చిన షబానా?

**◆ యూకే ప్రధాని రేసులో మహిళా ఎంపీ ◆ ఎప్‌స్టీన్ సంక్షోభంలో కీర్ స్టార్మర్**

ఎప్‌స్టీన్ ఫైళ్ల వివాదం బ్రిటన్‌లో మరోసారి రాజకీయ సంక్షోభానికి దారితీసింది. ప్రధాని కీర్ స్టార్మర్ రాజీనామా చేస్తారని జోరుగా ప్రచారం జరుగుతున్న క్రమంలోనే.. ఆయన వైదొలిగితే యూకే తదుపరి ప్రధానిగా మహిళా ఎంపీ షబానా మహ్మద్ పేరు ప్రధానంగా వినిపిస్తోంది. అదే జరిగితే బ్రిటన్ చరిత్రలోనే పాక్ మూలాలున్న తొలి ముస్లిం ప్రధానిగా షబానా నిలవనున్నారు. షబానా మహ్మద్ ప్రస్తుతం స్టార్మర్ ప్రభుత్వంలో హోంమంత్రి. 45 ఏళ్ల షబానా 2010 నుంచి బర్మింగ్‌హామ్ లేడీవుడ్ స్థానానికి ఎంపీగా ప్రాతినిధ్యం వహిస్తున్నారు. వృత్తిరీత్యా బారిస్టర్ అయిన ఆమె.. తర్వాత రాజకీయాలవైపు ఆసక్తితో లేబర్ పార్టీలో చేరారు. అనతికాలంలోనే పార్టీలో ఉన్నత పదవులకు చేరుకున్నారు. తన పార్లమెంట్ కెరీర్‌లో షాడో క్యాబినెట్‌లో స్థానం సాధించారు. యూకేలో ప్రభుత్వ మంత్రిమండలి నిర్ణయాలను పరిశీలించడం కోసం ప్రతిపక్షం ఏర్పాటు చేసుకునే సొంత క్యాబినెట్‌ను షాడో



క్యాబినెట్‌గా పిలుస్తారు. లేబర్ పార్టీ ప్రతిపక్షంలో ఉన్న సమయంలో షాబా జస్టిస్ సెక్రటరీ, షాడో ఎడ్యుకేషన్ సెక్రటరీగా వ్యవహరించారు. 2025లో లేబర్ పార్టీ తిరిగి అధికారంలోకి వచ్చిన తర్వాత.. ఆమె హోంమంత్రిగా బాధ్యతలు అందుకున్నారు.

బ్రిటన్‌కు వలసవచ్చిన పాకిస్తానీ దంపతు లకు 1980లో షబానా జన్మించారు. లేబర్ పార్టీలో బలమైన నేతగా ఇప్పటికే ఆమెకు పేరుంది. ప్రస్తుత పరిస్థితుల్లో స్టార్మర్ వైదొలగాల్సివస్తే.. పార్టీ పగ్గాలు అందుకునేందుకు ఆమె సమర్థవంతమైన నాయకురాలని లేబర్ పార్టీ నాయకులు భావిస్తున్నారు.

లైంగిక నేరాల నిందితుడు ఎప్‌స్టీన్‌తో సంబంధాలున్న పార్టీ సీనియర్ నేత మాండెల్సన్‌ను అమెరికాలో రాయబారిగా నియమించిన ప్రధాని కీర్ స్టార్మర్ పదవీగండాన్ని ఎదుర్కొంటున్నారు. ఎప్ స్టీన్ ఫైళ్ల వ్యవహారం వెలుగులోకి రాగానే మాండెల్సన్‌ను పదవినుంచి తొలగించినా స్టార్మర్‌పై విమర్శలు ఆగడం లేదు. ఆయన రాజీనామా చేయాలనే డిమాండ్లు వినిపిస్తున్నాయి. అయితే, ఈ విషయంలో తాను చివరివరకు పోరాడుతానని ప్రధాని విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు. ప్రధానిగా స్టార్మర్ బాధ్యతలు చేపట్టి ఏడాదిన్నరే కావడం గమనార్హం.

# బంగ్లాలో మరో ఘాతుకం

**హిందూ వ్యాపారి హత్య.. ఆలస్యంగా వెలుగుచూసిన వైనం**

బంగ్లాదేశ్‌లో హిందువులపై దాడులు ఎక్కడా ఆగడం లేదు. ఇప్పటికే చాలామందిపై దాడులు జరిగి హత్యకు గురికాగా.. ఇప్పుడు మరో హిందువు దారుణ హత్యకు గురయ్యాడు. 62 ఏళ్ల హిందూ వ్యాపారి సుషేన్ చంద్ర సర్కార్‌ను గుర్తు తెలియని దుండగులు దారుణంగా పొడిచి చంపారు. ఈ ఘటన సోమవారం రాత్రి అతడి షాపులోనే జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. మిమెన్ సింగ్ జిల్లా దక్షిణకాండకు చెందిన సుషేన్ చంద్ర సర్కార్, బోగర్ బజార్ ప్రాంతంలో రైస్, ఇతర ఉత్పత్తుల వ్యాపారం నిర్వహిస్తున్నాడు. సోమవారం రాత్రి అతడు షాపులో ఒంటరిగా ఉండగా గుర్తు తెలియని దుండగులు ప్రవేశించి, షాప్ షట్టర్స్ మూసేశారు. అనంతరం సర్కార్‌ను కత్తితో పొడిచారు. షాపులోవున్న లక్షల రూపాయల నగదు ఎత్తుకెళ్లారు. రాత్రి ఎంతసేపటికీ అతడు ఇంటికి చేరుకోకపోవడంతో కుటుంబీకులు గాలింపు చేపట్టారు. షాపులో చూసేసరికి అతడు రక్తపు మడుగులో పడివున్నాడు. వెంటనే అతడిని స్థానిక మెడికల్ కాలేజీకి



చికిత్స నిమిత్తం తరలించగా.. అప్పటికే మరణించినట్టు వైద్యులు తెలిపారు. ఘటన సోమవారం రాత్రి 11.00 గంటల సమయంలో జరిగింది. మృతుడు సుషేన్ కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. కాగా.. తమకు ఎవరితో ఎలాంటి శత్రుత్వం లేదని అతడి కొడుకు తెలిపాడు. నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరాడు. బంగ్లాదేశ్‌లో వచ్చే గురువారం జాతీయ ఎన్నికలు జరగనున్నాయి. ఇప్పటికే అక్కడ హిందువులపై దాడులు తీవ్రంగా జరుగుతున్నాయి. ఎన్నికలకు మూడు రోజుల ముందు తాజాగా హిందువు హత్య జరగడం సంచలనంగా మారింది. ఘటనలపై అక్కడి హిందువులు, మైనారిటీలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# దేశంపై దండెత్తండి!

**చర్చలతో ఒరిగేదేం లేదు..**

**ట్రంప్‌ను అభ్యర్థిస్తూ ఇరానియన్ ఆత్మహత్య**

తమ దేశంతో అమెరికా చర్చలు జరపొద్దని ఒక ఇరానియన్ అగ్రరాజ్య అధ్యక్షుడు ట్రంపును అభ్యర్థించాడు. ఇరాన్‌పై అమెరికా దాడి చేయడమే సరైన మార్గమంటూ సామాజిక మాధ్యమాల్లో వీడియో విడుదల చేశాడు. అనంతరం ఆ వ్యక్తి ఆత్మహత్య చేసుకొని చనిపోయినట్టు తెలుస్తోంది. ఈమేరకు ఆంగ్ల మీడియా కథనాలు వెల్లడించాయి. బాధితుడిని బుషెహర్ నగరానికి చెందిన హక్కుల కార్యకర్త పౌరియా హమీదీగా గుర్తించారు. గతవారం అతడు 10 నిమిషాల వీడియోను విడుదల చేశాడు. అందులో అమెరికా ప్రభుత్వానికి పలు విజ్ఞప్తులు చేశాడు. "ఈ వీడియోను మీరు చూసే సమయానికి నేను బతికి



ఉండకపోవచ్చు. ఇరాన్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా జరిగిన ఆందోళనలను ఎంత ఘోరంగా అణచివేశారో అంతర్జాతీయ సమాజానికి తెలియాలి. ఇక్కడ మారణహోమం జరిగింది. దాదాపు 40వేల మందిని మా నాయకులు హత్య చేశారు. విదేశీ జోక్యం లేకుండా ఇరాన్ నాయకత్వాన్ని అడ్డుకోలేం. ఇప్పుడు మా నమ్మకమంతా అమెరికా మీదే. అలా కాదని ఇరాన్‌తో అగ్రరాజ్యం చర్చలు జరిపితే.. మమ్మల్ని మోసం చేసినట్టే. ఇరాన్‌తో సంప్రదింపులు వద్దు. మా దేశంపై దాడి చేయండి" అని హమీదీ ఆ వీడియోలో అభ్యర్థించాడు.

అయితే, ఈ వీడియో ఎప్పుడు విడుదల చేశాడు.. హమీదీ ఎలా చనిపోయాడన్న దానిపై స్పష్టత లేదు. ఇటీవల ఇరాన్‌లో జరిగిన ఆందోళనలు తీవ్ర హింసాత్మకంగా మారిన సంగతి తెలిసిందే. నిరసనకారులను అణచివేసే క్రమంలో వేలాదిమంది ప్రాణాలు కోల్పోయినట్టు అంతర్జాతీయ మీడియాలో వార్తలు వచ్చాయి. అయితే, ఇరాన్ మాత్రం మరణాలపై అధికారిక సంఖ్య ఏదీ చెప్పలేదు. మరోవైపు, ఒమన్ వేదికగా ఇరాన్, అమెరికా మధ్య పరోక్ష చర్చలు జరుగుతున్నాయి. అదే సమయంలో గల్ఫ్ ప్రాంతంలో అగ్రరాజ్యం మోహరింపులు కూడా భారీగానే ఉండటం ప్రాధాన్యం సంతరించుకుంది.

# అడుక్కుతింటున్న పాక్!

**రెండు దశాబ్దాల గరిష్టస్థాయికి నిరుద్యోగిత**

పాకిస్థాన్ ప్రభుత్వం ఆర్థిక స్థిరత్వం సాధించామని చెప్పుకుంటున్నప్పటికీ.. క్షేత్రస్థాయి వాస్తవాలు భిన్నంగా గోచరిస్తున్నాయి. నిరుద్యోగం తీవ్రస్థాయికి చేరింది. ప్రభుత్వం చెబుతున్న 'ఆర్థిక స్థిరత్వం'.. లక్షలాది పాకిస్థానీలకు ఉపాధినివ్వని మాటగానే మిగిలింది. ఈ విషయాన్ని పాకిస్థానీ మీడియా కథనం ఒకటి స్పష్టంచేసింది.ది న్యూస్ ఇంటర్నేషనల్ పత్రికకథనం ప్రకారం.. 2025 లేబర్ ఫోర్స్ సర్వే భయంకర మైన వాస్తవాలను బయటపెట్టింది. దేశంలో నిరుద్యోగిత రేటు 7.1 శాతానికి పెరిగింది. గడిచిన 21ఏళ్లలో ఇది గరిష్టం. ఉద్యోగాలు దొరక్క ప్రజలు దాదాపు అడుక్కుతింటున్న సంక్షోభమే కనిపిస్తోందని కథనం వెల్లడించింది. మీడియా కథనం నేపథ్యంలో.. 'పాకిస్థాన్ రాబోయే పదేళ్లలో ఏకంగా 3 కోట్ల ఉద్యోగాలను సృష్టించాల్సి ఉంటుంద'ని ప్రపంచ బ్యాంకు అధ్యక్షుడు అజయ్ బంగా చేసిన హెచ్చరిక ప్రాధాన్యం సంతరించు కుంది. ఏటా దాదాపు 30 లక్షలమంది యువత ఉద్యోగ మార్కెట్లోకి ప్రవేశిస్తున్న తరుణంలో.. వారికి ఉపాధి కల్పించడం ప్రభుత్వానికి పెను సవాలు తోంది. ఈ సంక్షోభానికి నిదర్శనంగా 2025లో రికార్డుస్థాయిలో దాదాపు 4,000 మంది డాక్టర్లు దేశం విడిచి వెళ్లిపోయారు. వృత్తిపరమైన గౌరవం, ఆర్థిక భద్రత లేకపోవడమే ఇందుకు కారణం. ఉద్యోగాల కల్పన కోసం ప్రైవేటు రంగంపై ఆధారపడటం కూడా సమస్యను జటిలం చేస్తోంది. ఫ్యాక్టరీలు మూతపడుతుండటం, తయారీదారులు విదేశాలకు తరలి పోతుండటంతో ఆ రంగం కూడా తీవ్ర ఒత్తిడిలో ఉంది. కేవలం లెక్కల్లో స్థిరత్వం చూపిస్తూ, క్షేత్రస్థాయిలో ఉత్పత్తి సామర్థ్యం దెబ్బతింటే ఆ స్థిరత్వం వల్ల ప్రయోజనం ఏమిటని సదరు కథనం ప్రశ్నించింది.



# భారత్‌తో మ్యాచ్‌కు పాక్ గ్రీన్‌సిగ్నల్

### ఈనెల 15న యథావిధిగా టీ20 - ఒక్కసారిగా పెరిగిన విమాన టికెట్ ధరలు







లాహోర్: టీ20 వరల్డ్‌కప్ టోర్నీలో భారత్–పాకిస్థాన్ మ్యాచ్ నిర్వహణపై వారంరోజులుగా కొనసాగుతున్న సస్పెన్స్‌కు తెరపడిం ది. షెడ్యూల్ ప్రకారమే భారత్–పాక్ మ్యాచ్ జరుగనుంది. 'ఈనెల 15న భారత్‌తో జరిగే మ్యాచ్‌కు అందుబాటులో ఉండాలని పాకిస్థాన్ ప్రధాని షహబాజ్ షరీఫ్ మా జట్టుకు సూచించారు' అని పీసీబీ అధికార ప్రతినిధి ఆమిర్‌మీర్ తెలిపారు. దీంతో కొలంబో లో జరగాల్సిన ఈ మ్యాచ్‌కు అడ్డంకులన్నీ తొలగినట్టయింది. అలాగే శ్రీలంక అధ్యక్షుడు అనుర కుమార దిస్సానాయకేకు కూడా షరీఫ్ స్వయంగా ఈ విషయాన్ని తెలిపినట్టు సమాచారం. కాగా టీ20 ప్రపంచకప్ షెడ్యూల్‌లో భాగంగా.. ఈనెల 15న కొలంబో వేదికగా భారత్‌తో జరగనున్న మ్యాచ్ విషయంలో పాకిస్థాన్ యూటర్న్ తీసుకోవడంతో ఈ నిర్ణయం వెలువడిన నిమిషాల్లోనే ముంబై నుంచి కొలంబోకు రౌండ్ ట్రిప్ విమాన టికెట్ల ధరలు అమాంతం పెరిగాయి. క్షణాల వ్యవధిలో ఈ టికెట్ ధర రూ.10 వేల వరకు ఎగబాకింది. ప్రస్తుతం ముంబై – కొలంబో– ముంబై రౌండ్ టికెట్ ధర దాదాపు రూ.60 వేలుగా ఉందని సమాచారం. భారత్‌లోని ఇతర నగరాల నుంచి కూడా కొలంబోకు వెళ్లే విమాన టికెట్ ధరలకు ఒక్క సారిగా రెక్కలొచ్చిన ట్టు తెలుస్తోంది. ప్రపంచ కప్ ప్రారంభానికి ముందు భారత్‌తో మ్యాచ్ ఆడబోమని పాక్ భీష్మించుకున్న సంగతి తెలిసిందే. అయితే అనూహ్యంగా సోమవా రం పాక్.. యూటర్న్ తీసుకుంది. తమ నిర్ణయాన్ని ఉపసంహరిం చుకుంటున్నట్లు పాకిస్థాన్ ప్రభుత్వం అధికారికంగా ప్రకటించింది. ఐసీసీతో జరిగిన చర్చల అనంతరం వచ్చిన ఫలితంతో సంతృప్తి చెందడంతో పాటు మిత్ర దేశాలు విజ్ఞప్తి చేయడంతో ఈ నిర్ణయం తీసుకున్నామని పాక్ ప్రభుత్వం తెలిపింది.



## ధోనీ రికార్డ్ సమం చేసిన డికాక్

దక్షిణాఫ్రికా స్టార్ ప్లేయర్ క్వింటన్ డికాక్ టీ20 ప్రపంచ కప్ 2026లో అరుదైన రికార్డును నమోదు చేశాడు. టీమిండియా దిగ్గజ కెప్టెన్, మిస్టర్ కూల్ మహేంద్రసింగ్ ధోని పేరిట ఉన్న ప్రపంచ రికార్డును డికాక్ సమం చేశాడు. టీ20 ప్రపంచకప్–2026 టోర్నీలో భాగంగా గ్రూప్–డిలో ఉన్న సౌతాఫ్రికా, కెనడా జట్లు సోమవారం తలపడ్డాయి. కెనడాపై ఘనవిజయం సాధించిం ది. ఈ మ్యాచ్‌లో వికెట్ కీపర్ క్వింటన్ డికాక్ రెండు డిస్మిసల్స్‌లో భాగమయ్యాడు. ఎంగిడి బౌలింగ్‌లో కెనడా ఓపెనర్లు కెప్టెన్ దిల్‌ప్రీత్ బజ్వా(0), యువరాజ్ సమ్రా(12) ఇచ్చిన క్యాచ్‌లను డికాక్ అందుకున్నాడు. తద్వారా టీ20 ప్రపంచకప్‌లో అత్యధిక క్యాచ్‌లు అందుకున్న వికెట్ కీపర్‌గా ధోనీ పేరిట ఉన్న రికార్డును డికాక్ సమం చేశాడు. టీ20 ఫార్మాట్‌లో 100 కంటే ఎక్కువ ఔట్లలో పాలుపంచుకున్న ఏకైక వికెట్ కీపర్ డికాక్ నిలిచాడు. 103 మ్యాచ్‌ల్లో అతను 110 ఔట్లు(91 క్యాచ్‌లు, 19 స్టంపింగ్ లు) చేశాడు. ఈ జాబితాలో ఇంగ్లండ్‌కు చెందిన జోస్ బట్లర్ (93), టీమిండియా దిగ్గజ కెప్టెన్ ధోని(91) వరుసగా రెండు, మూడు స్థానాల్లో ఉన్నారు.

***టీ20 వరల్డ్‌కప్‌లో అత్యధిక క్యాచ్‌లు అందుకున్న వికెట్ కీపర్లు***

***క్వింటన్ డికాక్(సౌతాఫ్రికా) - 32***
***ఎంఎస్ ధోనీ(భారత్) - 32***
***కమ్రాన్ అక్మల్(పాకిస్థాన్) - 30***
***దినేశ్ రామ్‌దిన్(వెస్టిండీస్) - 27***
***కుమార్ సంగక్కర(శ్రీలంక) - 26***
***జోస్ బట్లర్(ఇంగ్లండ్) - 26***

# బంగ్లా జట్టుకు భారీ ఊరట..

### జరిమానా లేదు.. ఐసీసీ ఈవెంట్‌కు ఛాన్స్




టీ20 ప్రపంచకప్ నుంచి తప్పుకుని చాలా పెద్ద తప్పు చేశామనే భావనలో బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు(బీసీబీ) ఉన్నట్లు సమాచారం. ఈ మెగా టోర్నీ నుంచి వైదొలగడంతో బీసీబీకి భారీ ఆర్థిక నష్టం జరుగుతుంది. ఇదే సమయంలో ఐసీసీ కూడా వారిపై చర్యలు తీసుకుంటుందనే ప్రచారం జరిగింది. సోమవా రం అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్(ఐసీసీ) సమావేశం జరగ్గా.. భారత్‌తో మ్యాచ్ ఆడేందుకు పాక్ అంగీకరించింది. ఇదే మీటిం గ్‌లో బంగ్లాదేశ్ జట్టుకు ఉపశమనం కలిగించే నిర్ణయాలను కూడా ఐసీసీ తీసు కుంది.

ఈ మేరకు ఓ ప్రకటన విడుదల చేసింది. ప్రపంచకప్‌లో బంగ్లా జట్టు పాల్గొనకపోవడంపై ఐసీసీ నిరాశ వ్యక్తం చేసింది. ఇదే సమయంలో బంగ్లా బోర్డుపై ఎలాం టి ఆర్థిక, క్రీడాపరమైన, పరిపాలనా జరిమానా విధించబోమని ఐసీసీ స్పష్టం చేసింది. అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ నిబంధనల ప్రకారం.. ఈ అంశాన్ని వివాద పరిష్కార కమిటీకి తీసుకెళ్లే హక్కు.. బంగ్లా బోర్డుకు ఉందని తెలిపింది. దీనివల్ల వారి హక్కు లకు ఎలాంటి భంగం కలగదని, అది యథాతథంగా కొనసాగు తుందని ఐసీసీ వెల్లడిం చింది. అలానే బంగ్లా దేశ్‌లో 2031 పురుషుల ప్రపంచకప్ జరగడానికి ముందు ఓ ఐసీసీ ఈవెంట్‌కు బంగ్లాదేశ్ ఆతిథ్యం ఇవ్వనున్నట్లు ఐసీసీ తన ప్రకటనలో తెలియజేసింది. అది కూడా అండర్–19 ప్రపంచకప్‌కు ఆతిథ్యం ఇవ్వనుందని సమాచారం. ఐసీసీ తీసుకున్న నిర్ణయాలతో టీ20 వరల్డ్ కప్–2026లో పాల్గొ నని బంగ్లాదేశ్‌కు భారీ ఊరట లభించిందని క్రీడా నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

## నమీబియాపై నెదర్లాండ్స్ ఘన విజయం



ఢిల్లీలోని అరుణ్ జైట్లీ స్టేడియం వేదికగా నమీబియాతో జరిగిన మ్యాచ్‌లో నెదర్లాండ్స్ 7 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించిం ది. 157 పరుగుల విజయ లక్ష్యంతో బరిలోకి దిగిన నెదర్లాండ్స్.. 18 ఓవర్లలోనే 3 వికెట్లు కోల్పోయి ఆటను ముగించింది. తొలుత బ్యాటింగ్ చేసిన నమీబియా నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్లు కోల్పోయి 156 పరుగులు చేసింది. నమీబి యా బ్యాటర్లలో జాన్ నికోల్ లాఫ్టీ ఈటన్ (42; 38 బంతుల్లో, 1 ఫోర్, 2 సిక్సులు), జాన్ ఫ్రైలింక్ (30; 26 బంతుల్లో, 3 ఫోర్లు, 1 సిక్స్), జేజే స్మిత్ (22; 15 బంతుల్లో, 1 ఫోర్, 2 సిక్సులు) రాణిం చారు. మిగతా బ్యాటర్లు పరుగులు చేయడంలో విఫలమయ్యా రు. నెదర్లాండ్స్ బౌలర్లలో లోగాన్ వాన్ బీక్, బాస్ డీ లీడే తలో రెండు, ఆర్యన్ దత్, ఫ్రెడ్ క్లాసెన్ చెరో వికెట్ తీసుకున్నారు. 157 పరుగుల ఛేదనలో నెదర్లాండ్స్ బ్యాటర్లు అదరగొట్టారు. బాస్ డీ లేడే(72; 48 బంతుల్లో, 5 ఫోర్లు, 4 సిక్సులు) హాఫ్ సెంచరీతో అజేయంగా నిలిచాడు. జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. కోలిన్ అకెర్మాన్ (32; 28 బంతుల్లో, 1 సిక్స్), మిచెల్ లివిట్ (28; 15 బంతుల్లో, 1 ఫోర్, 3 సిక్సులు) రాణించారు. చివర్లో కెప్టెన్, వికెట్ కీపర్ బ్యాటర్ స్కాట్ ఎడ్వర్డ్స్ (18; 9 బంతుల్లో, 1 ఫోర్, 1 సిక్స్) వేగంగా పరుగులు రాబట్టాడు. నమీబియా బౌలర్లలో బెర్నార్డ్, రూబెన్, జాన్ నికోల్ తలో వికెట్ తీసుకున్నారు.




## పాక్‌కు షాకిచ్చిన షాక్‌విక్..

### యూఎస్‌ఏ టార్గెట్ 191

టీ20 ప్రపంచ కప్ 2026లో భాగంగా కొలంబో వేదికగా జరిగిన మ్యాచ్‌లో యూఎస్‌ఏపై పాకిస్థాన్ ఘన విజయం సాధించింది. టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన పాక్.. నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్లు కోల్పోయి 190 పరుగులు చేసింది. యూఎస్‌ఏకి 191 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశిం చింది. ఫర్హాన్(73) హాఫ్ సెంచరీతో మెరిశాడు. బాబర్ ఆజాం (46) తృటిలో హాఫ్ సెంచరీ మిస్ చేసుకున్నాడు. మిగతా బ్యాట ర్లంతా విఫలమయ్యారు. ఆదిలో దూకుడు ప్రదర్శించిన పాక్.. చివర్లో తడబడింది. యూఎస్‌ఏ బౌలర్ షాడ్లీ షాక్‌విక్ 4 వికెట్లు తీసి భారీ స్కోరు చేయకుండా కట్టడి చేశాడు. ఆయూబ్ (19), షాదాబ్ ఖాన్(30) పర్వాలేదనిపించారు. సల్మాన్ అఘా(1), నవాజ్(5), అష్రఫ్(1), ఉస్మాన్ ఖాన్(0), అబ్రార్(0) వెను వెంటనే పెవిలియన్ బాట పట్టారు. చివరి ఓవర్లో రెండు రనౌట్‌లు కావడం గమనార్హం. యూఎస్‌ఏ బౌలర్లలో షాక్‌విక్ 4, నేత్ర వాల్కర్, మొహ్సిన్, హర్మీత్‌సింగ్ తలొక వికెట్ పడగొట్టారు. అనంతరం బ్యాటింగ్ చేపట్టిన యూఎస్‌ఏ ధాటిగానే ఆడింది. చివరి వరకూ పోరాడింది. 8 వికెట్లు కోల్పోయి 158 పరుగులు చేసి ఓటమి చవిచూసింది.

# చెలరేగిన కివీస్ ఓపెనర్లు..

### యూఏఈపై అలవోక విజయం




టీ20 ప్రపంచ కప్ 2026లో భాగంగా చెన్నైలోని చిదంబరం స్టేడియం వేదికగా యూఏఈతో జరిగిన మ్యాచ్‌లో న్యూజిలాండ్ 10 వికెట్ల తేడాతో అలవోక విజయం సాధించింది. 174 పరు గుల లక్ష్యంతో బరిలోకి దిగిన కివీస్.. 15.2 ఓవర్లలోనే వికెట్ కోల్పోకుండా ఛేదిందించింది. కివీస్ ఓపెనర్లు ఫిన్ అలెన్(84; 50 బంతుల్లో 5 ఫోర్లు, 5 సిక్సులు), టిమ్ సీఫర్ట్(89; 42 బంతుల్లో 12 ఫోర్లు, 3 సిక్సులు) హాఫ్ సెంచరీలతో అజేయంగా నిలిచారు. కివీస్ బ్యాటర్ల భారీ షాట్లకు యూఏఈ బౌలర్ల దగ్గర సమాధానమే లేకుండా పోయింది. తొలుత బ్యాటింగ్‌కు దిగిన యూఏఈ.. నిర్ణీత 20 ఓవర్లకు 6 వికెట్లు కోల్పోయి 173 పరుగులు చేసింది. ముహమ్మద్ వసీమ్(66), అలీషాన్(55) హాఫ్ సెంచరీలతో మెరిశారు. మిగతా బ్యాటర్లంతా విఫలమ య్యారు. కివీస్ బౌలర్లలో హెన్రీ 2, డఫీ, ఫెర్గుసన్, శాంట్నర్ తలొక వికెట్ పడగొట్టారు. కాగా గ్రూప్ స్టేజిలో న్యూజిలాండ్‌కు ఇది రెండో విజయం.

# క్రిస్పీ రన్‌టైంతో 'ఫంకీ'




విశ్వక్‌సేన్ లేటెస్ట్ కామెడీ ఎంటర్‌టైనర్ 'ఫంకీ'. ఫిబ్రవరి 13న థియేటర్లకు వస్తున్న ప్రాజెక్టును దర్శకుడు అనుదీప్ కేవీ తెరకెక్కించారు. సినిమా ఔట్ అండ్ ఔట్ ఫన్ ఎంటర్‌టైనర్‌గా ప్రేక్షకులను నవ్వించేందుకు సిద్ధమైంది. ఇక సినిమా ప్రమోషన్స్‌ను కూడా పక్కా ప్లానింగ్‌తో చేస్తూ సినిమాపై మంచి బజ్ క్రియేట్ చేశారు. తాజాగా సినిమా సెన్సార్ పనులు కూడా ముగించుకుంది. 'ఫంకీ' చిత్రానికి సెన్సార్ బోర్డు యూ/ఏ సర్టిఫికెట్ జారీ చేసింది. సినిమాలోని కామెడీ ప్రేక్షకులను కడుపుబ్బా నవ్విస్తుందని మేకర్స్ ధీమా వ్యక్తం చేస్తున్నారు. అంతేగాక, ఈ చిత్ర రన్‌టైమ్‌ను కూడా మేకర్స్ లాక్ చేశారు. చిత్రాన్ని 2 గంటల 8 నిమిషాల క్రిస్పీ రన్‌టైమ్‌తో ప్రేక్షకుల ముందుకు తెస్తున్నారు. అన్ని పనులు ముగించుకున్న 'ఫంకీ' థియేటర్లలో ప్రేక్షకులకు నవ్వులు పంచేందుకు సిద్ధంగా ఉంది. ఈ సినిమాలో కయాదు లోహర్ హీరోయిన్‌గా నటిస్తుండగా భీమ్స్ సిసిరోలియో సంగీతం సమకూర్చారు. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చున్ ఫోర్ సినిమాస్ బ్యానర్లపై నాగవంశీ, సాయి సౌజన్య సంయుక్తంగా ప్రొడ్యూస్ చేస్తున్నారు.

# శరవేగంగా.. ఇరుముడి!




దర్శకుడు శివ నిర్వాణ'నిన్ను కోరి', 'మజిలీ'వంటి చిత్రాలతో టాలీవుడ్‌లో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నాడు. ముఖ్యంగా నాగ చైతన్యతో ఆయన చేసిన 'మజిలీ' బాక్సాఫీస్ వద్ద ఘనవిజయం సాధించడమే కాకుండా, ఇద్దరి కాంబినేషన్‌పై భారీ అంచనాలను పెంచింది. ఈ క్రమంలోనే చైతన్య కోసం శివ నిర్వాణ మరో ఆసక్తికరమైన కథను సిద్ధం చేశారు. అయితే, 'టక్ జగదీష్', 'ఖుషి'వంటి చిత్రాలు ఆశించిన స్థాయిలో మెప్పించకపోవడం, చైతన్య తన నిర్ణయాన్ని వెల్లడించడంలో జాప్యం చేయడంతో ప్రాజెక్ట్ పట్టాలెక్కడానికి సమయం పట్టింది. చివరికి ఆ స్క్రిప్ట్‌తో శివ నిర్వాణ మాస్ మహారాజా రవితేజను సంప్రదించగా, వెంటనే గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. అలా నాగ చైతన్య చేయాల్సిన సినిమా రవితేజ చేతుల్లోకి వెళ్లి 'ఇరుముడి'గా రూపాంతరం చెందింది. మైత్రీ మూవీ మేకర్స్ ఈ చిత్రాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తోంది. ఇప్పటికే రవితేజ, శివ నిర్వాణలకు అడ్వాన్స్‌లు చెల్లించిన ఈ నిర్మాణ సంస్థ, ఈ క్రేజీ కాంబినేషన్‌ను సెట్స్‌పైకి తీసుకెళ్లి షూటింగ్‌ను శరవేగంగా జరుపుతోంది. ఈ ఏడాదిలోనే విడుదల కానున్న 'ఇరుముడి' చిత్రంలో రవితేజను దర్శకుడు సరికొత్త షేడ్‌లో ప్రెజెంట్ చేయబోతున్న తెలుస్తోంది. నాగ చైతన్య రిజెక్ట్ చేసిన ఈ కథ రవితేజకు ఎలాంటి విజయాన్ని అందిస్తుందనేది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. ఒకవేళ ఈ సినిమా బ్లాక్ బస్టర్ అయితే చైతన్య ఒక మంచి అవకాశాన్ని వదులుకున్నట్లేనని విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ సినిమా ఫలితం తేలే వరకు అక్కినేని అభిమానులు మరియు మాస్ రాజా ఫ్యాన్స్ ఉత్కంఠగా వేచి చూడాల్సిందే.

# రేజర్.. షాకింగ్ అనౌన్స్‌మెంట్




రవిబాబు స్వీయ దర్శకత్వంలో నటిస్తోన్న తాజా ప్రాజెక్ట్ –రేజర్. మేకర్స్ ఈ మూవీ అనౌన్స్‌మెంట్ వీడియోను షేర్ చేశారు. అనౌన్స్‌మెంట్ వీడియోలో రవిబాబు యాక్షన్ అవతార్‌లో కనిపిస్తున్న విజువల్స్ సినిమాపై క్యూరియాసిటీ పెంచుతున్నాయి. ఫ్లయింగ్ ఫ్రాగ్స్, సురేశ్ ప్రొడక్షన్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న మూవీ షూటింగ్ మొత్తం పూర్తయినట్టు ప్రకటించారు. అంతేకాదు ఈ చిత్రాన్ని 2026 మేలో విడుదల చేయనున్నట్టు ప్రకటించారు. ఈ చిత్రంలో రవిబాబు లీడ్‌రోల్‌లో నటిస్తున్నాడు. ఇతర నటీనటులు, సాంకేతిక నిపుణుల వివరాలపై త్వరలో క్లారిటీ రానుంది. రవిబాబు చివరగా ఆర్‌పీ పట్నాయక్ డైరెక్షన్‌లో వచ్చిన కాఫీ విత్ ఏ కిల్లర్ సినిమాలో వన్ ఆఫ్ ది కీ రోల్‌లో నటించాడు. డైరెక్టర్‌గా 2021లో క్రష్ సినిమా తెరకెక్కించాడు.

# శేఖర్ చేతిలో అఖిరా..?



టాలీవుడ్‌లో గత కొంతకాలంగా వినిపిస్తున్న ఇంట్రెస్టింగ్ వార్తల్లో పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ తనయుడు అఖిరా నందన్ వెండితెర అరంగేట్రం వార్త ఒకటి. ఆరడుగుల ఎత్తు, తండ్రికి తగ్గ వారసుడిగా ఇప్పటికే అభిమానుల గుండెల్లో చోటు సంపాదించుకున్న అఖిరా.. ఎప్పుడు హీరోగా మారుతాడా? అని మెగా ఫ్యాన్స్ కళ్ళల్లో ఒత్తులు వేసుకుని మరీ ఎదురుచూస్తున్నారు. అయితే ఈ లాంచ్ కోసం అందరూ ఒక మాస్ యాక్షన్ దర్శకుడిని ఊహిస్తుండగా, అనూహ్యంగా ఫీల్ గుడ్ చిత్రాల దర్శకుడు శేఖర్ కమ్ముల పేరు తెరపైకి రావడం ఇప్పుడు ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారింది. సాధారణంగా స్టార్ కిడ్స్ భారీ యాక్షన్ డ్రామాలు లేదా కమర్షియల్ ఎంటర్‌టైనర్లతో ఎంట్రీ ఇవ్వాలని కోరుకుంటారు. కానీ పవన్ కళ్యాణ్ మాత్రం తన కుమారుడికి ఒక బలమైన కథా నేపథ్యమున్న సినిమాతో పునాది వేయాలని భావిస్తున్నట్టు తెలుస్తుంది. అందుకే క్లాసిక్ సినిమాలకు కేరాఫ్ అడ్రస్ అయిన శేఖర్ కమ్ములకు ఆ బాధ్యత అప్పగించినట్టు చర్చ నడుస్తోంది. అఖిరా మార్షల్ ఆర్ట్స్ నేర్చుకుంటున్న వీడియోలు చూసి అతను పక్కా మాస్ హీరోగా కనిపిస్తాడని ఆశించిన అభిమానులకు, శేఖర్ కమ్ములలాంటి 'క్లాస్' డైరెక్టర్ ఎంపిక కాస్త ఆశ్చర్యాన్ని కలిగించే విషయమే. కమ్ముల మార్క్ ట్రీట్‌మెంట్ అఖిరాను కేవలం మాస్ ఆడియన్స్‌కే కాకుండా ఫ్యామిలీ ఆడియన్స్‌కూ దగ్గర చేస్తుందని,ఇది దీర్ఘకాలిక కెరీర్‌కు ఎంతో ఉపయుక్తమని సినీ విశ్లేషకుల అంచనా. అయితే, ప్రాజెక్ట్ గురించి అధికార ప్రకటన వచ్చేవరకు రూమర్‌గానే చూడాలంటున్నారు పవన్ ఫ్యాన్స్.

# జోర్డాన్‌లో ఎన్టీఆర్ యాక్షన్ బిజీ



ఎన్టీఆర్ – ప్రశాంత్ నీల్ కలయికలో తెరకెక్కుతున్న భారీ యాక్షన్ మూవీ 'డ్రాగన్'. సినిమాకు సంబంధించిన ప్రతి చిన్న అప్‌డేట్ కోసం ఫ్యాన్స్ ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ప్రస్తుతం జోర్డాన్‌లో ఎన్టీఆర్‌పై అత్యంత భారీ యాక్షన్ సీక్వెన్స్‌లను చిత్రీకరిస్తున్నట్టు సమాచారం. యాక్షన్ ఎపిసోడ్ పూర్తైన వెంటనే స్పెషల్ సాంగ్‌ను షూట్ చేయనున్నట్టు టాక్ వినిపిస్తోంది. పాటలో ఎన్టీఆర్ స్టెప్స్‌తోపాటు హీరోయిన్ రుక్మిణీ వసంత్ గ్లామర్ స్పెషల్ అట్రాక్షన్ కానుందన్న టాక్ చిత్రబృందం నుంచే వినిపిస్తోంది. నీల్ స్టయిల్‌కు తగ్గట్టుగా సాంగ్‌ను కూడా భారీగా తెరకెక్కించే ప్లాన్ చేస్తున్నట్లు సమాచారం. మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా రూపుదిద్దుకుంటున్న చిత్రంలో ఎన్టీఆర్ యాక్షన్ సన్నివేశాలు ప్రత్యేక ఆకర్షణ కానున్నాయట. ఎన్టీఆర్ కెరీర్‌లోనే ఇది అత్యుత్తమ సినిమాల్లో ఒకటిగా నిలుస్తుందని ప్రశాంత్ నీల్ గతంలోనే ప్రకటించాడు. అందుకే స్క్రిప్ట్ దశలోనే ఆయన చాలా సమయం కేటాయించాడట. కథ, స్క్రీన్‌ప్లే, యాక్షన్ బ్లాక్స్ అన్నింటినీ అత్యంత జాగ్రత్తగా ప్లాన్ చేసినట్లు తెలుస్తోంది. చిత్రాన్ని మైత్రీ మూవీ మేకర్స్, ఎన్టీఆర్ ఆర్ట్స్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. రవి బస్రూర్ సంగీతం సమకూరుస్తున్నాడు. సినిమాలో బాలీవుడ్ సీనియర్ నటుడు అనిల్‌కపూర్ కీలక పాత్రలో కనిపించనుండటం మరో ప్రత్యేకత.

# రణ్వీర్‌కు బెదిరింపులు..

బాలీవుడ్ ప్రముఖ నటుడు రణ్వీర్ సింగ్‌కు బెదిరింపులు వచ్చాయి. వాట్సప్ వాయిస్ నోట్ ద్వారా ఓ దుండగుడు ఆయనను బెదిరించాడు. నటుడినుంచి భారీమొత్తాన్ని డిమాండ్ చేశాడు. ఈ విషయాన్ని ముంబయి క్రైమ్ బ్రాంచ్ పోలీసుల దృష్టికి రణ్వీర్ తీసుకెళ్లడంతో విచారణ మొదలు పెట్టినట్టు సమాచారం. బెదిరింపుల నేపథ్యంలో రణ్వీర్ నివాసం వద్ద భద్రతను కట్టుదిట్టం చేశారు. జుహు (ముంబయి) లోని బాలీవుడ్ డైరెక్టర్ రోహిత్‌శెట్టి నివాసం వద్ద ఇటీవల కాల్పులు జరిగాయి. ఈ ఘటన చోటుచేసుకున్న పది రోజుల్లోనే రణ్వీరు బెదిరింపులు రావడంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. రణ్వీర్ లేటెస్ట్ మూవీ 'ధురంధర్' రూ.1300 కోట్ల కలెక్షన్లతో రికార్డు సృష్టించిన సంగతి తెలిసిందే.



# సోషియో ఫాంటసీతో సుమంత్



సుమంత్ హీరోగా సంతోష్ జాగర్లపూడి దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రం 'మహేంద్రగిరి వారాహి'. రాజశ్యామల బ్యానర్స్‌పై మధు కాలిపు నిర్మిస్తున్నారు. ప్రస్తుతం చిత్రీకరణ దశలో ఉన్న మూవీకి సంబంధించి చిత్ర బృందం వీడియోను విడుదల చేసింది. సుమంత్ పుట్టినరోజు సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు చెబుతూ స్పెషల్ గ్లింప్స్‌ను పంచుకుంది. సోషియో ఫాంటసీ నేపథ్యంలో సూపర్ నేచురల్ కథతో వస్తోన్న 'మహేంద్రగిరి వారాహి' కోసం విభిన్నమైన, సరికొత్త పాత్రను హీరో సుమంత్‌కు దర్శకుడు సంతోష్ జాగర్లపూడి డిజైన్ చేశారని చిత్ర బృందం చెబుతోంది. మహేంద్రగిరిలో కొలువుదీరిన వారాహి అమ్మవారి ఆలయం చుట్టూ తిరిగే కథాంశంతో దీన్ని తీర్చిదిద్దుతున్నారు.